**విజయవాడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** జమిలి ఎన్నికల బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడం నిరంతర అభివృద్ధిని ఆకాంక్షించే భారత్ తరపున వచ్చిన ప్రధాన ప్రకటనగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. ఇదొక చారిత్రక బిల్లు అని, చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల కోసం మరో ముందడుగు వేస్తూ, ఖఒక దేశంఒకే ఎన్నికలుఖ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. మన దేశం విదేశీ పరిపాలన నుంచి స్వాతంత్రం పొందిన వందేళ్ల సందర్భాన్ని ఘనంగా జరుపుకునేందుకు నిర్ణయించిన తరుణంలో వచ్చిన ఇలాంటి ప్రకటన భారత అభివృద్ధి ఆకాంక్షను ఘనంగా చాటుతుందన్నారు. బిల్లు రూపకల్పనకు స్ఫూర్తిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీని సత్యకుమార్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తారు. ఈ చారిత్రాత్మక బిల్లు అభివృద్ధికి నిలువెత్తు రూపంగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు గుర్తు అని వివరించారు. భారతదేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే భారీ సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని మోదీ ధైర్యం ఈ బిల్లులో స్పష్టంగా కనబడుతోందని సత్యకుమార్ మెచ్చుకున్నారు.

లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా ఎన్నికలు జరుగుతుండడం వల్ల భారీ వ్యయం కావడంతో పాటు, అభివృద్ధి ప్రయత్నాలపైనా ప్రతికూల ప్రభావం పడు తోందని వివరించారు. ఖఒక దేశంఒకే ఎన్నికలఖ సంకల్పం మన దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడానికి 145 కోట్ల మంది భారతీ యులను ఐక్యంగా ఉంచుతుందని మంత్రి చెప్పారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా చక్రతీర్థముక్కోటి



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** శేషాచలం కొండ ల్లోని చక్రతీర్థంలో కార్తీకమాసం లో చక్రతీర్థముక్కోటి వేడుకలు గురువారం ఉదయం శాస్త్రోక్తంగా జరిపించారు. గురువారం ఉదయం శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు మంగళవాయి ద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థం చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామికి, ఆంజనేయస్వామికి అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతులిచ్చారు. ప్రసాద నివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. తిరుమలలోని శేషగిరుల్లో ఉన్న 66కోట్ల తీర్థాలలో చక్రతీర్థం అత్యంత ముఖ్యమైనది. ఈ పూజల్లో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## దేవుని నైవేద్య సమర్పణకు వరుణుడి భయం

### - జటోపానం నడుమ అర్చకులు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్త ప్రతినిధి:** శేషాచలంలో వరాహక్షేత్రం తిరుమలలో తొలిపూజ, తొలినైవేద్యం సమర్పణ ఆదివరాహ స్వామికే. ఇదే ఆనవాయితీని, సాంప్రదాయాన్ని పాటిస్తూ తిరుమల ఆలయ అర్చకులు ప్రతిరోజూ ఉదయం నైవేద్యం వరాహస్వామికి సమర్పించేందుకు వెళతారు. గురువారం ఉదయం కొండపై కుండపోత వాన కురుస్తుండటంతో ఆలయం నుండి అర్చకులు ప్రసాదాలను గంగాళాలతో తీసుకుని వర్షంలో తడవకుండా జటోపానం మధ్య ఊరేగింపుగా వెళ్ళాల్సి వచ్చింది. వాహనమోతదారులు వర్షంతో గొడుగుక్రింద మరోవైపు జటోపానం భూజాన మోస్తూ ప్రసాదాలను తీసుకెళ్ళడం భక్తిభావాన్ని చాటింది. భారీ వర్షాలతో మలయప్పస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు కూడా ఇలా జటోపానం నడుమ సాగడం విశేషం.

## అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందడుగు

### - ప్రజలకు సుపరిపాలన దిశగా సిఎం పాలన



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోఅభివృద్ధిలో ముందంజలో ఉందని, ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని ఎంఎల్ఎ ఘంటా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడానికి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు వేడుకున్నట్లు ఆయన చెప్పారు. దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించారు. గురువారం ఉదయం అనుచరులతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## దంచికొడుతున్న వానలతో తిరుమల ఘాట్‌లో కూలిన బండరాళ్లు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** మళ్ళీ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న జోరు వర్షాలకు తిరుపతి జిల్లాలో ప్రజా జీవనం అతలాకుతలమైంది. ముఖ్యంగా తిరుమలకొండకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డుపై హరిణి కుటీరం సమీపంలో కొండచరియలు జారిపడి, చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పెద్దబండ రాళ్ళు జారిపడుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఈదురుగాలులు కూడా విపరీతంగా ఉండటంతో చలి ఎక్కువగా ఉంది. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రెండోఘాట్‌లో తిరుపతి నుండి తిరుమలకు చేరుకునే భక్తులు జాగ్రత్తగా ప్రయాణించాలని, ఎక్కువ వేగంతో వెళ్ళరాదని విజిలెన్స్ అధికారులు అలిపిరి తనిఖీ కేంద్రంలో హెచ్చరిస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఘాట్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఆర్టీసి బస్సు, కొన్ని యాత్రికుల వాహనాలు ఘాట్‌లో ప్రయాణించే సమయంలో బండరాయి పడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే జారిపడిన బండరాయిని తప్పించి వాహనాలను క్రమబద్ధీకరించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి, ఆర్డీఓ స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శుభం బన్సల్ రెవెన్యూ ,పోలీసు అధికారులను సమన్వయం చేసుకుని పర్యవేక్షణ చేస్తున్నారు.

# విజయవాడలో 17న పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు : మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ,డిసెంబరు12, ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడలోడిశెంబర్ 17న పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శాసనసభ్యులు, పెట్టుబడిదారుల కోరిక మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండవ రోజు జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి కోసం విజయవాడలోని హోటల్ వివంతలో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో నూతన పర్యాటక పాలసీ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలను కూలంకషంగా వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల ఆసక్తులను తెలుసుకుని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి సాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. తమ ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఏ ప్రాంతాల్లో పెట్టు బడి పెట్టాలని భావి స్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో నిర్వహించే కాన్ క్లేవ్ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని మంత్రి అన్నారు. కాన్ క్లేవ్ కు జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ల సలహాలు, సూచనలు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడతాయని తాము భావిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో కేంద్ర ప్రభుత్వ సహకారం, పీపీపీ విధానం, అవసరమైతే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ (పీ4 విధానం) అంశాలను క్రోడీకరించి రూట్ మ్యాప్,నివేదిక తయారు చేసుకోవాలన్నారు.

# తిరుమలలో మళ్లీ జోరువానలు

## - జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు - తిరుమలఘాట్‌లో జారిన కొండరాళ్లు
## - గోగర్భం, పాపవినాశనం డ్యామ్‌గేట్లు ఎత్తివేత

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లాలో మళ్ళీ జోరువానలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి నుండి ఎడతెరపిలేకుండా భారీగా కురుస్తున్న వర్షాలకు తిరుమల,తిరుపతిజిల్లావ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. తిరుమల రెండోఘాట్‌లో 41వ మలుపు హరిణి కుటీరం సమీపంలో గురువారం మధ్యాహ్నం కొండల్లోంచి పెద్దబండరాయి జారిరోడ్డుపై పడింది. దీనికి తోడు భారీ వృక్షాలు ,మట్టి కొట్టుకురావడంతో ఘాట్‌లో తిరుమలకు వచ్చే రోడ్డుపై వాహనాలు స్తంభించిపోయాయి. తిరుమలలో గోగర్భమ్ డ్యామ్, పాపవినాశనం జలాశయాలకు భారీ వరదనీరు చేరడంతో పూర్తిగా నిండిపోయి నీరు వెలుపలకు రావడంతో గేట్లను తెరచి నీటిని విడుదల చేశారు. తిరుమలలో కుండపోత వాన కురుస్తుండటంతో ముందుజాగ్రత్తగా పాపవినాశనం,శ్రీవారి పాదాల మార్గాలను తాత్కాలికంగా మూసి వేశారు. తిరుపతి జిల్లాలో తిరుపతి నగరంలోని అనేక కాలనీలు జలమయమయ్యాయి. నగరంలోని ప్రధానమార్గమైన ఏఐఆర్‌బైపాస్ మార్గం, లక్ష్మీపురంకూడలి, తిరుచానూరు మార్గం,రేణిగుంట, కరకంబాడి, మంగళం, శ్రీనివాసపురం, వడమాలపేట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు ప్రాంతాల్లో అనేక మార్గాల్లో వరదనీరు చేరడంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. తిరుపతిలో కపిలతీర్థం జలపాతం, మాల్వాడిగుండం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తిరుపతి జిల్లాలో గురూవారం ఉదయం నుండి సాయంత్రం వరకు దాదాపు 78.3మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తిరుపతిలో 63మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా రూరల్‌లో 69,రేణిగుంట 88.6,బిఎన్‌కండ్రిగలో 162.6,శ్రీకాళహస్తిలో 91,సత్యవేడులో 88.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



తిరుపతిలోని ఏఐఆర్ బైపాస్‌లో రోడ్డుపై వరదనీటితో మునిగిన ఆటోలు

13-12pg5exHMNWJQET.qxdo/p:13-12pg5exHMNWJQET.qxd 1/1/02 6:18 AM Page 1



# ఢిల్లీలో ప్రతి మహిళకు రూ.1000



## ఎన్నికల తర్వాత నెలకు రూ. 2100 నేరుగా జమ

## అసెంబ్లీ ఎన్నికలకోసం ఆప్ ప్రభుత్వం నజరానాలు

**న్యూఢిల్లీ,డిసెంబరు 12:** కేంద్రపాలితప్రాంతం ఢిల్లీలో మహిళలకు ప్రతినెల వెయ్యిరూపాయలు నేరుగా లబ్ధిచేకూర్చనున్నట్లు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. వచ్చే ఏడాది తొలినాళ్లలో జరగనున్న ఎన్నికలకోసం ఇప్పటినుంచే కసరత్తులు మొదలుపెట్టిన కేజ్రీవాల్ ఎన్నికల్లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమ్ ఆద్మీప్రభుత్వంలో నెలనెలా మహిళలకు 2100 రూపాయలు ప్రయోజనం కల్పిస్తామని వెల్లడించారు. అయితే ఇందుకు సంబంధించి ఎన్నికలు పూర్తయినవెంటనే నెలకు వెయ్యిరూపాయలు ముందుగా వారి ఖాతాల్లో జమచేస్తామని పోలింగ్ తేదీలు మరో పది పదిహేను రోజుల్లో ప్రకటిస్తారని అందుల్ల నగదు బదిలీ వీలుపడదని చెప్పారు. ఆప్ అధినేత ముఖ్యమంత్రి అతిశి మొర్లేనాతో కలిసి మీడియాతో మాట్లాడారు. విపక్షంలోని భారతీయ జనతాపార్టీపై ఆరోపణలు గుప్పించారు. ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించిన వెంటనే తనపై కుట్రచేసి జైలుకు పంపించారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఢిల్లీ మహిళలకు గౌరవ భృతి లభించకుండాపోయిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీప్రజల కోసం రెండు పెద్ద హామీలు ఇవ్వబోతున్నామని, రెండూ కూడా మహిళలకోసమేనని చెప్పిన కేజ్రీవాల్ తాను గతంలో ప్రతి మహిళకు వెయ్యిరూపాయలు ఇస్తామని చెప్పానని, ఈప్రతిపాదన కేబినెట్ ఆమోదించిందని, ముఖ్యమంత్రి అతిశీజీ ఆధ్వర్యంలో సమావేశం ఆమోదించినట్లు తెలిపారు. ఈపథకాన్ని ఢిల్లీలో అమలుచేస్తామన్నారు. ఎన్నికలు మరో పదిపదిహేనురోజుల్లోనే ప్రకటిస్తారని, అందువల్ల ఖాతాలకు నేరుగా బదిలీ చేయడం వీలుకాదని అన్నారు.

కొందరు మహిళలు వెయ్యిరూపాయలు చాలదని ద్రవ్యోల్బణం పెరుగుదల, నిత్యావసరాల పెరుగుదల వల్ల వెయ్యిచాలదని చెప్పారని,అందువల్లనే రిజిస్ట్రేషన్లు నెలసరి 2100 రూపాయలకు ప్రారంభిస్తామన్నారు. ఈపథకం మహిళల సాధికారత, వారి ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. బిజెపి ఈ పథకంపై ఎన్నికల్లో ఉచితాలుగా ఆరోపించింది. దీనిపై ఆప్ స్పందిస్తూ ఈసొమ్ము ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నిస్తున్నారని, అయితే తాను ఉచిత విద్యుత్ హామీని 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఇచ్చానని అదేవిధంగా ఇపుడు ఈ హామీని కూడా చేస్తామని అన్నారు. బిజెపినేతలు తనను తక్కువ చేస్తున్నారని, తాను ఒక మాంత్రికుడినని, లెక్కల మాంత్రికుడినని ఏదైనాచేయగలనని చిరునవ్వుతో చెప్పారు. సీనియర్ ఆప్ నాయకుడు మనీష్ సిసోడియా మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలు ఇలాంటి వాటిపై అసలు ఆలోచించరని, అందువల్లనే ప్రజలను క్షమించాలని కోరుతున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఈపథకం ఎన్నికల తర్వాత నుంచి 2100గా అమలుచేసి చూపిస్తారన్నారు. దీనిపై ఢిల్లీ బిజెపినేత ప్రత్యారోపణలుచేస్తూ 2022 ఎన్నికల్లో ప్రతి ఒక్క మహిళ ఖాతాలో నెలకు 1000 జమచేస్తామని చెప్పిందని, ఇప్పటికీ అమలుకాలేదన్నారు.

ఈ సొమ్మును తర్వాత 1110గా పెంచారని పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఇప్పటికీ ఈ పథకం అమలుచేయలేదని ఇపుడు కొత్తగా మరో పథకం వల్లెవేస్తున్నారని ఆరోపించారు. మహిళా సమ్మాన్‌యోజన పేరిట రెండువేల కోట్లు కేటాయింపులతో పథకం అమలుచేస్తామని, 2024/25 బడ్జెట్‌లోనే ఈపథకాన్ని చేర్చినట్లు మంత్రి వివరించారు.

# అసద్ సర్కారు జైళ్లను మూసేస్తాం

## సిరియా తిరుగుబాటు నేత జులానీ



**డమాస్కస్, డిసెంబరు 12:** సిరియాలో తమ వ్యతిరేకులను బంధించి హింసించేందుకు గతంలో బషర్ అల్ అసద్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని జైళ్లను మూసేస్తామని ఆ దేశ తిరుగుబాటు నాయకుడు అబు మహమ్మద్ అల్ జులానీ తెలిపారు. అంతేకాదు.. గతంలో ఉన్న సిరియా సైనిక దళాలను కూడా రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. అసద్ ప్రభుత్వం నిర్వహించిన జైళ్లలో కనీసం 60 వేల మందిని చిత్రవధ చేసి ఉంటారని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది.ఓ వైపు ఇజ్రాయెల్ మెరుపుదాడులు చేస్తుండటంతో.. ఎంత వేగంగా అసద్ దళాలను రద్దుచేస్తారనే విషయంపై స్పష్టతరాలేదు. ఇక దేశంలో రసాయన ఆయుధాలున్న ప్రదేశాలుగా అనుమానిస్తున్న ప్రదేశాలను అంతర్జాతీయ సంస్థలతో కలిసి సురక్షితంగా ఉంచుతామని జులానీ పేర్కొన్నారు.రాజధాని డమాస్కస్ శివార్లలోని 'సైద్నాయ' జైలును 'సిరియా వధశాల'గా అభివర్ణించేవారు. అక్కడే ఖైదీలను చిత్రహింసలకు గురిచేసేవారు. కరెంట్ షాక్‌లు, అత్యాచారాలు, హత్యలు వంటివి ఆ జైలులో జరిగినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకొంటుంటారు. ఇటీవల తిరుగుబాటుదారులు దేశాన్ని ఆక్రమించడంతో అసద్‌ల పాలన అంతమైంది. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే పలు కారాగారాల్లోని బందీలను విడుదల చేశారు.

ఈ పరిణామాలపై పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనాసింగ్ మాట్లాడుతూ జులానీ నిర్ణయాన్ని అమెరికా స్వాగతిస్తుందన్నారు. కాకపోతే వారు చెప్పినదానిని ఆచరణలో చూపించాలని సూచించారు. ఆరసాయన ఆయుధాలను తప్పుడు బృందాల చేతిలో పడకుండా చేయడమే తమ లక్ష్యమని అమెరికా పేర్కొంది. జులానీ నేతృత్వంలోని హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) సంస్థ మిగిలిన రెబల్ గ్రూపులతో కలిసి సిరియాను ఆక్రమించుకొన్న తర్వాత ఇజ్రాయెల్ మెరుపుదాడులు మొదలు పెట్టింది. ఈ క్రమంలో కెమికల్ వెపన్స్ పరిశోధనశాలగా భావిస్తున్న భవనాన్ని ధ్వంసం చేసింది.

ఇతర ఉగ్రవాదవర్గాల చేతిలోకి ఆయుధాలు వెళ్లకుండా చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ చెబుతోంది. మరోవైపు బషర్ అల్ అసద్ తండ్రి హాఫీజ్ అల్ అసద్ సమాధిని రెబల్స్ ధ్వంసం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన మ్యూజియంను దహనం చేశారు. దీనికి సంబంధించిన విడియోలు వైరల్‌గా మారాయి.



## కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** కేంద్రమంత్రి కిరణ్ రిజిజుపై ప్రతిపక్ష ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేసారు. సభకు తాము అనర్హులమన్న ఆయన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు వ్యతిరేకంగా ప్రివిలేజ్‌మోషన్ నోటీసు ఇచ్చారు. ప్రతిపక్షాలకు చెందిన సుమారు 60 మందికిపైగా ఎంపిలు సభా హక్కుల తీర్మానానికి మద్దతు ప్రకటించారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరణ్ రిజిజు ముందురోజు సభలో ప్రతిపక్ష సభ్యులను విమర్శించారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై ప్రతిపక్షాల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ క్రమంలోనే మీరు కుర్చీని గౌరవించలేకపోతే ఈ సభలో సభ్యులుగా ఉండే హక్కు మీకులేదు అని ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి అన్నారు. కాగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సాగరికా ఘోష్ దీనిపై స్పందించారు. ప్రతిపక్ష ఎంపిలు రాజ్యసభలో ఉండేందుకు అనర్హులన్న కేంద్ర మంత్రి కిరణ్ టిజిజుపై గురువారం సభాహక్కుల ఉల్లంఘన కింద నోటీసు ఇచ్చారు. ఈ తీర్మానంపై 60 మంది ప్రతిపక్ష ఎంపిలు సంతకాలుచేసినట్లు ఆమె తెలిపారు. మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభను సజావుగా నడపడానికి కృషిచేయడం లేదని ఎంపి సాగరికాఘోష్ విమర్శించారు. ఇందుకు బదులుగా ప్రతిపక్షాలను పదేపదే అవమానించడాన్ని ఆయన ఎంచుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులను రిజిజు అవమానించారు. పార్లమెంటు లోపల బయట వ్యక్తిగత పదాలు ఉపయోగించారు. ఆయన ఉన్నతపదవికి ఈ వ్యాఖ్యలు తగవని తన పదవిని ఆయన పూర్తిగా దుర్వినియోగం చేయడమేనని ఆమె అన్నారు.

# బ్రిటన్‌కు నూతన రాజు-రాణిగా విలియం-కేట్!



## బాధ్యతలకు సిద్ధమవుతున్న రాజ దంపతులు

**లండన్, డిసెంబరు 12:** బ్రిటన్ సామ్రాజ్యానికి కొత్త రాజు-రాణి రాబోతున్నారా? ప్రస్తుత రాజు కింగ్ ఛార్లెస్-3 తనయుడు, వేల్స్ యువరాజు విలియంకు త్వరలోనే పట్టాభిషేకం జరగనుందా? తాజా మీడియా కథనాలతో ఇలాంటి ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రిన్స్ విలియం, ఆయనసతీమణి కేట్ మిడిల్టన్ రాజు-రాణిగా బాధ్యతలు నిర్వర్తించేందుకు ముందుగానే సిద్ధమవుతున్నట్లు యుకె మీడియాలో వార్తలు వస్తున్నాయి. కేన్సర్ కారణంగా కింగ్ ఛార్లెస్-3 ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ ప్రచారం ఊపందుకుంది. రాజ కిరీటాన్ని ధరించేందుకు విలియం సిద్ధమవుతున్నారని రాయల్ బయోగ్రాఫర్ బెడెల్ స్మిత్ చెప్పినట్లుగా పీపుల్స్ మ్యాగజీన్‌లో ఓ కథనం వెలువడింది. 'ప్రస్తుతం రాజు తన విధులను పూర్తి సంకల్పంతోనే నిర్వహిస్తున్నప్పటికీ.. కేన్సర్ చికిత్స కారణంగా కొన్ని పరిమితులను అంగీకరించాల్సి వస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే ఊహించిన దానికంటే ముందుగానే విలియం-కేట్ బ్రిటన్ రాజు-రాణిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి వారు కూడా ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు' అని స్మిత్ తెలిపారు.

రాణి ఎలిజబెత్ మరణం తర్వాత ఆమె కుమారుడు ఛార్లెస్-3 రాజుగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది మే నెలలో ఆయన పట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. అయితే, 76 యేళ్ల ఛార్లెస్-3 ఈ మధ్య తరచూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరోవైపు కేన్సర్‌కు చికిత్స తీసుకుంటుండడంతో ఆయన ఆరోగ్యంపై రాజకుటుంబంలో ఆందోళనలు నెలకొన్నాయి. ఇటీవల పలు అధికారిక కార్యక్రమాలకు రాజుకు బదులుగా యువరాజు విలియం హాజరవ్వాల్సి వచ్చింది.

వాస్తవానికి 2023 మేనెలలో ఛార్లెస్-3 పట్టాభిషేకం జరిగిన తర్వాత నుంచే వారసత్వ ప్రణాళికలను కూడా అధికారికంగా మొదలుపెట్టారు. అయితే, ఈయేడాది ఆరంభం నుంచి రాజు అనారోగ్య కారణాల వల్ల వారసత్వ ప్రణాళికలను మరింత వేగవంతం చేసినట్లు రాజ కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.కాగా.. ప్రిన్స్ విలియం దంపతులు ఇటీవల కొంత కఠిన సమయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. సతీమణి కేట్ మిడిల్టన్ కేన్సర్ బారినపడ్డారు. దీంతోయువరాజు ఎక్కువ సమయం కుటుంబానికే కేటాయించాల్సి వచ్చింది. ప్రస్తుతం కేట్ కేన్సర్ నుంచి కోలుకొని ఇప్పుడిప్పుడే మళ్లీప్రజాజీవితంలోకి వస్తున్నారు.

# శిక్ష తగ్గింపులో అమెరికా అధ్యక్షుడి దూకుడు

## ఒకేరోజు 1500 మంది ఖైదీలకు వర్తింపు, 39 మందికి క్షమాభిక్ష!

**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్షుడిగా పదవీ కాలం ముగుస్తోన్న వేళ జో బైడెన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్షమాభిక్షలు, శిక్ష తగ్గింపుల్లో దూకుడు కనబరుస్తున్న ఆయన గురువారం ఒక్క రోజే దాదాపు 1500 మంది ఖైదీలకు శిక్ష తగ్గించడంతో పాటు 39 మందికి క్షమాభిక్ష ప్రసాదించారు. అమెరికా ఆధునిక చరిత్రలో ఒకేరోజు ఈ స్థాయిలో క్షమాభిక్షలు కల్పించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. కరోనా వైరస్ విజృంభణ సమయంలో అనేక మంది ఖైదీలను అమెరికా ప్రభుత్వం విడుదల చేసింది. జైళ్లలో వైరస్ వ్యాప్తి చెందకుండా ఈ చర్యలు చేపట్టింది. అప్పటికే ప్రతి అయిదుగురు ఖైదీల్లో ఒకరికి కొవిడ్ ఉన్నట్లు అంచనా వేసింది. ఇలా జైలు నుంచి విడుదలైన తర్వాత కనీసం ఏడాదిపాటు గృహ నిర్బంధంలో ఉన్న వారికి జో బైడెన్ శిక్ష తగ్గించాలని నిర్ణయించారు. ఇందులోభాగంగా గురువారం అనేక మందికి శిక్ష తగ్గించారు. రాబోయే రోజుల్లో మరింత మందికి శిక్షలు తగ్గించడంతో పాటు క్షమాభిక్ష పిటిషన్లను పరిశీలిస్తానని జో బైడెన్ పేర్కొన్నారు. అమెరికాలో ఒకేరోజుఈ స్థాయిలో శిక్షలు తగ్గించడం ఇదే తొలిసారి. గతంలో బరాక్ ఒబామా పదవీకాలం ముగిసే సమయంలో ఒకే రోజు 330మంది ఖైదీలకు శిక్ష తగ్గించగా ఇప్పటి వరకు అదే అత్యధికం. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ ఇప్పటివరకు 122 మందికి శిక్ష తగ్గించగా, మరో 21 మందికి క్షమాభిక్ష పెట్టారు. వీరిలో డ్రగ్స్ కేసులో శిక్ష అనుభవిస్తున్న వారితో పాటు స్వలింగ సంపర్కం నిబంధనలు ఉల్లంఘించిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

అక్రమ ఆయుధ కొనుగోళ్ల కేసులో దోషిగా తేలిని తన కుమారుడు హంటర్ బైడెన్‌కు జో బైడెన్ క్షమాభిక్ష ప్రసాదిస్తూ సంచలన నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశం. అనంతరం మరణశిక్ష ఎదుర్కొంటున్న వారితోపాటు అనేక మంది ఖైదీలకు శిక్ష తగ్గింపు లేదా క్షమాభిక్షలపై బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో 2020 అధ్యక్ష ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో పాల్గొన్న వారికి శిక్ష తగ్గించాలి వద్దా? అన్న విషయంపై బైడెన్ ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.

# ప్రమాణస్వీకారానికి జిన్‌పింగ్‌కు ట్రంప్ ఆహ్వానం

**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోమరికొన్ని రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపించారని తెలిసింది. జనవరి 20వ తేదీ ట్రంప్ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈకార్యక్రమానికి రావాలని జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపించారట. ఈ ఆహ్వానంపై వాషింగ్టన్‌లోనిచైనా రాయబార కార్యాలయం స్పందించలేదు. చైనా అధ్యక్షుడితో తనకు మంచి సంబంధాలున్నాయని, ఈమధ్యనే మేం మాట్లాడుకున్నామని ట్రంప్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. తాను అధికార బాధ్యతలు చేపట్టాక చైనా దిగుమతులపై 10శాతం సుంకం విధిస్తానని ట్రంప్ అన్నారు.

దీనిపై చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ ధీటుగా స్పందించి చైనా అమెరికా మధ్య టారిఫ్, టెక్ యుద్ధాల్లో విజేతలుండరని అన్నారు. తమ దేశప్రయోజనాలను పరిరక్షించుకుంటామన్నారు. అమెరికాకుకాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌నేటా టైమ్స్ మ్యాగజైన్ ఇచ్చే పర్సన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుకు ఎంపికచేసింది. 2016లో ఒక పర్యాయం ట్రంప్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచారు. 2019అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినజోబైడెన్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌లు నిలిచారు. గత ఏడాది ఈ టైటిల్‌ను పాప్‌స్టార్ టేలర్‌స్విఫ్ట్ అందుకున్నారు.

# భారత్ ఆర్థికవృద్ధి 6.5% మాత్రమే

## ఆసియా అభివృద్ధి బ్యాంకు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** భారత్ స్థూలదేశీయోత్పత్తి (జిడిపి) 2024-25 సంవత్సరంలో 6.5శాతానికి పరిమితం కావచ్చని ఆసియా అభివృద్ధి బ్యాంకు అంచనావేసింది. గతంలో ఆర్థిక వృద్ధి ఏడుశాతంగా ఉంటుందని ఎడిబి ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజా అంచనాల్లో 0.5శాతం కోతవిధించింది. ప్రైవేటు పెట్టుబడులు, ఇళ్లగిరాకీ అంచనాకంటే తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా 7.2శాతం నుంచి ఏడుశాతానికి సంస్థ సవరించింది. అమెరికా వాణిజ్యం, ఇమ్మిగ్రేషన్ విధానాల్లో మార్పులవల్ల ఆసియా, పసిఫిక్ దేశాల వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడవచ్చని ద్రవ్యోల్బణం కూడా పెరగవచ్చని ఆసియా అభివృద్ధి బ్యాంకు వెల్లడించింది. తన తాజా నివేదిక ఆసియా డెవలప్‌మెంట్ ఔట్‌లుక్‌లో ఈవివరాలను ప్రకటించింది.

2024లో ఆసియా, పసి ఫిక్ దేశాలవృద్ధి 4.9శాతంగా ఉండవచ్చని ఎడిబి అంచనా వేసింది. సెప్టెంబరు అంచనాలోఇది ఐదు శాతంగా ఉంది. ఈఏడాది ఖరీఫ్‌నుంచి వ్యవసాయ దిగుబడులు అధికంగా రావచ్చని దీనివల్ల భారత ఆర్థిక వ్యవస్థ దూకుడుగా వెళ్లవచ్చని ఎడిబి పేర్కొంది. ఆహార దిగుబడులుకూడా తగ్గు తాయని వెల్లడిచేసింది. 2024, 2025 సంవత్సరాల్లో ముడిచమురు ధరలు అంచనాల కంటే తక్కువగా ఉంటాయని పేర్కొంది.



# నేడు, రేపు సభకు తప్పక రండి..

## తమ ఎంపీలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** పార్లమెంటు సమావేశాల సందర్భంగా భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీలు మూడు లైన్ల విప్ నోటీసును తమతమ సభ్యులందరికీ జారీచేసారు. శుక్ర, శని వారాల్లో విధిగా పార్లమెంటుకు హాజరుకావాలని, ఈరెండురోజుల్లోను రాజ్యాంగంపై చర్చలు జరుగు తున్నందున సభ్యులు విధిగా హాజరుకావాలని విప్‌జారీచేసింది. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లోక్‌సభలో 13వ తేదీ చర్చను కొనసాగిస్తామని, 13వ తేదీ శనివారం లోక్‌సభలోను, 14వ తేదీ డిసెంబరు రాజ్యసభలోను చర్చ ఉంటుందన్నారు. బిజెపి లోక్‌సభ సభ్యులు అందరూ సమిష్టిగా హాజరుకావాలని రెండురోజులు ఎలాంటి కారణాలు చెప్పకుండా హాజరుకావాలని కోరారు. ప్రభుత్వ వైఖరిని బిజెపి ఎన్డీయే సభ్యులంతా సమర్థించాలని బిజెపి జారీచేసిన నోట్‌లో పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ చర్చపై 14వ తేదీ స్పందిస్తారన్నారు.

హోంమంత్రి అమిత్‌షా ఈ ఈఅంశంపై చర్చను ప్రారంభిస్తారని రాజ్య సభలో డిసెంబరు 16వ తేదీ జరుగుతుంద న్నారు. పార్లమెంటు శీతాకాలసమావేశాలు గతనెల 25వ తేదీ ప్రారంభం అయ్యాయి. అప్పటినుంచి ఇప్పటి వరకూ తరచూ జరుగు తున్న అంతరాయాలతో నిరంతరం వాయిదాలు పడుతూనే వచ్చాయి. శీతాకాలసమావేశాలు ఈనెల 20వరకూ కొనసాగుతాయి.



# ఇక 20 టన్నులతో జిఎస్‌ఎల్‌వి మార్క్ 3 క్రయోదశ

## ఇస్రో పరీక్ష విజయవంతం

## భవిష్యత్ ప్రయోగాలకు ఇది ఒక ముఖ్యమైన మైలురాయి

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మన బాహుబలి రాకెట్‌లో మార్పులు తీసుకురానుంది. ఇప్పటిదాకా క్రయో ఇంజన్ దశ 25 టన్నులతో రూపొందిస్తుండగా దాన్ని 20 టన్నులకు కుదించి నిర్మించడానికి మార్గం చూస్తున్నారు. ఇందుకు సంబంధించి సి-20 క్రయో ఇంజన్‌ను మహేంద్రగిరిలోని ఐపిఆర్‌సిలో విజయవంతంగా పరీక్ష చేశారు. బాహుబలిగా పిలిచే జిఎస్‌ఎల్‌వి మార్క్3 రాకెట్‌తో నాలుగు టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి చేరుస్తున్నారు. చంద్రయాన్3 ప్రయోగం ఈ రాకెట్ ద్వారానే నిర్వహించారు.

ఇటువంటి కీలకమైన రాకెట్ నిర్మాణానికి కొన్ని మార్పులు చేసి మరింత సౌకర్యంగా ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తూ ఈ తొలి అడుగు వేశారు. ఈ పరీక్ష విజయవంతం కావడంతో భవిష్యత్‌లో ఇస్రో ఆధ్వర్యాన జరిగే మరిన్ని ప్రయోగాలకు మరింత బలాన్ని ఇస్తుందని నమ్ముతున్నారు. ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# ఆరు డివిజన్లు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కైవసం

## రైల్వే ఎన్నికల ఫలితాల్లో షరా మామూలే

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 12,ప్రభాతవార్త:** రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో మొదటి నుంచి అందరూ అనుకున్నట్లుగానే జరిగింది. రైల్వేలో ప్రతిష్టాత్మకంగా జరిగిన రహస్య బ్యాలెట్ ఎన్నికలు లక్షలు కుమ్మరించిన, మద్యం,బిరియానీ పొట్లాలు విచ్చలవిడిగా పంచినప్పటికీ ఓటరు మహాశయులు మాత్రం తాము ఎవరికి ఓటు వేయాలో ముందుగా తీసుకున్న నిర్ణయం మేరకే తమ ఓటు వేసి పట్టం కట్టారు. దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంతో పాటు 6డివిజన్లు,మరో మూడు రైల్వే వర్క్‌షాపులు, వెరసి మొత్తం 10డివిజన్‌లలో ఆరింటిని 42.91శాతంతో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కైవసం చేసుకోగా, మరో నాలుగింటిని 4.55 శాతం ఆధిక్యంతో రైల్వే మజ్దూర్ యూనియన్ దక్కించుకుంది. తిరుపతి వర్క్‌షాప్‌లో మూడు ఓట్ల మెజార్టీతో ఎంప్లాయిస్ సంఘ్ గట్టెక్కగా, గుంటూరు డివిజన్‌లో 376ఓట్ల ఆధిక్యంతోను, లాలాగూడ వర్క్‌షాప్‌లో 234ఓట్ల మెజార్టీతోను, నాందేడ్ డివిజన్‌లో 331ఓట్ల మెజార్టీతో, గుంతకల్లు డివిజన్‌లో 187ఓట్ల మెజార్టీతో ఎంప్లాయిస్ సంఘ్ జయకేతనం ఎగురవేసింది. అలాగే జోనల్ ప్రధాన కేంద్రంలో 64ఓట్ల మెజార్టీతోను, గుంటుపల్లి వర్క్‌షాప్‌లో 52ఓట్ల మెజార్టీతో,విజయవాడ డివిజన్‌లో 1,682ఓట్ల మెజార్టీతో,సికింద్రాబాద్ డివిజన్‌లో 2,663ఓట్ల ఆధిక్యంతో మజ్దూర్‌యూనియన్ విజయం సాధించింది.

ఈ ఎన్నికలలో మజ్దూర్ యూనియన్‌కు అత్యధికంగా 47.46శాతం ఓట్లు పోల్ కాగా, ఎంప్లాయిస్ సంఘ్‌కు 42.91శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఎన్నికల నియమావళి మేరకు 30 శాతం పైచిలుకు ఓట్లుపోలైన కార్మిక సంఘాలకు రైల్వే యాజమాన్యం గుర్తిస్తోంది.

# శ్వేతసౌధంలోకి రాగానే 25 కార్యనిర్వాహక ఉత్తర్వులు

## అధికారులకు సూచనలిచ్చిన కొత్త అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్‌ట్రంప్ తాను ప్రమాణ స్వీకారంచేసే జనవరి 20వ తేదీనే ఏకాఎకీ 25 కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేయాలని నిర్ణయించారు. గతం కంటే మరింత దూకుడుగా ఉండాలని ట్రంప్ భావిస్తున్నారు. తన కేబినెట్ ఎంపికపై ఇప్పటికే దృష్టిసారించి అనేక మంది పేర్లనుప్రకటించారు. జనవరి 20వ తేదీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిరోజే 25 ఉత్తర్వులు జారీచేస్తారు. ఇమ్మిగ్రేషన్‌నుంచి ఇంధనంవరకూ కీలక అంశాలపై ఆదేశాలు జారీ చేస్తారని అంచనా. మొదటిసారి అధ్యక్ష బాధ్యతలుచేపట్టిన ట్రంప్‌కు అడుగడుగునా సవాళ్లే ఎదురయ్యాయి. ఈసారి తన టీమ్‌ను పక్కాగా ఏర్పాటుచేసుకుని బాధ్య తలు స్వీకరిస్తున్నారు. సరిహద్దు విధానాలకు సంబంధించి బైడెన్ తీసుకున్న నిర్ణయాలను ట్రంప్ వెనక్కితీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా మెక్సికో సరిహద్దుకు అదనపు బలగాలను తరలించడం సరిహద్దు గోడను పునర్నిర్మించడం వంటి వాటిపై రిపబ్లికన్ నేత దృష్టిసారించ నున్నట్లు సమాచారం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం.6&7/2024-25, తేది: 09.12.2024
విజయనగరం జిల్లాలో బాడంగి మండలంలోని గడబవలస & తెర్లాం మండలంలోని ఉ.గడబవలస ఆవాసాలకు ఎఫ్‌హెచ్‌టిసీలు బ్యాలెన్స్ వర్క్ చేయుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ : రూ.40.00 లక్షలు. టెండరు డాక్యుమెంట్ లభించు తేది: 17.12.2024 ఉ.11.00గం. నుండి. ఇతర వివరాలను www.tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9100120712.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగం, విజయనగరం.
DIPR.NO. 14863/CL/ADVT/1/1/2022-23 తేది: 12.12.2024

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో మార్గశిరమాస పూజలు.

### ముత్యాల వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు.

విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

విశాఖపట్నం వన్ టౌన్ ప్రాంతంలో కురుపాం మార్కెట్ వద్ద కన్యకాపరమేశ్వరి ఆలయంలో మార్గశిరమాసం ఉత్సవాల్లో భాగంగా రెండవ గురువారం సందర్భంగా ఆలయంలో అమ్మవారి మూలవిరాట్ కు ప్రాతఃకాల ప్రత్యేక పూజలు అనంతరం అనంతరం అమ్మవారికి 108 సువర్ణ పుష్పార్చన నిర్వహించిన అనంతరం అమ్మవారికి వవధరకాల పుష్పాలతో అలంకరణ మరియు ముత్యాల వస్త్రాలంకరణ చేసి భక్తులకు దర్శనం కలిగించారు. దేవాలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు అరిసెట్టి దినకర్, పెనుగొండ కామరాజు లు మాట్లాడుతూ మార్గశిర మాసం లో వచ్చే నాలుగు లక్ష్మి వారములు అమ్మవారి కి ప్రత్యేక అలంకరణ చేయుచున్నట్లు మరియు ప్రతి లక్ష్మివారం నాడు సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం దేవాలయ ఆస్థాన మండపంలో ప్రధాన అర్చకులు శ్రీ ఆర్ బి బి కుమార్ శర్మ గారి నేతృత్వంలో సుమారు 250 మంది మహిళలు సామూహిక కుంకుమ పూజలు, అమ్మవారికి ప్రీతిపాత్రమైన లక్ష్మీ గవ్వలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు మరియు పూజలకు సంబంధించిన యావత్తు సామగ్రి దేవస్థానం వారే ఉచితంగా సమకూర్చినట్లు మార్గశిరమాస ఉత్సవ కమిటీ సభ్యులు బాదం నాగవెంకట కమలశ్రీ, కట్టమూరి ప్రసన్న, కడిమిశెట్టి దంతేశ్వరి, గ్రంధి దేవి, పాలూరి స్వర్ణలత,కొల్లూరు విశాల, గ్రంధి ఉష, కందుల గీతా ఆదిలక్ష్మి, పసుమర్తి హైమవతి చెప్పారు.అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షములు, తీర్థ ప్రసాదములు పొందారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ చెందిన పెన్షనర్ల అసోసియేషన్

విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న అధిక పెన్షన్ ఆర్డర్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌ను అభ్యర్థించిన వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు చెందిన పెన్షనర్ల బృందం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు చెందిన 25 నుండి 30 మంది పెన్షనర్ల బృందం ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ శ్రీ పవన్ కుమార్ జాస్తి గారిని ఈ రోజు కలిసి గత 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న అధిక పెన్షన్ ఆర్డర్‌లను వెంటనే విడుదల చేయాలని అభ్యర్థించారు. ఈపీఎస్ పెన్షనర్‌లు తమ సర్వీస్‌కు అర్హత ఉన్న కాలానికి సంబంధించిన బకాయిలను చెల్లించడం ద్వారా పదవీ విరమణ సమయంలో వారు తీసుకునే వాస్తవ జీతంపై పెన్షన్‌కు అర్హులని సుప్రీంకోర్టు వారికి అనుకూలంగా తీర్పునిచ్చిన విషయం విదితమే. స్థానిక పిఎఫ్ కార్యాలయం సెప్టెంబర్ 2023లో దాదాపు 2500 మంది వైజాగ్ స్టీల్‌కు అర్హులైన అభ్యర్థులకు అధిక పెన్షన్‌లను మంజూరు చేయడానికి అటువంటి బకాయి మొత్తాలను చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీ చేసింది. ఈ ఖాతాలో, సుమారు 14 నెలల క్రితం స్థానిక పిఎఫ్ కార్యాలయానికి ?410 కోట్లకు పైగా చెల్లింపులు జరిగాయి. ఈ కంట్రిబ్యూషన్ అందిన రెండు, మూడు నెలల్లో పింఛన్ మంజూరు చేయాల్సి ఉన్నా నేటికీ ఎలాంటి పురోగతి లేదు. పెన్షనర్స్ యొక్క లేఖలకు సమాధానమిస్తూ, ఈ విషయం కాంపిటెంట్ అథారిటీ పరిశీలనలో ఉందని కమిషనర్ అప్పటినుండి చెపుతూనే ఉన్నారు. ఇదిలా ఉండగా, 2024 నవంబర్ 30న జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సమావేశంలో, కేంద్ర కార్మిక మంత్రి, ముఖ్యంగా కాంట్రిబ్యూషన్స్ చెల్లించిన వారి విషయంలో వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అయినా ఇప్పటికీ అతీ గతీ లేదు. పిఎఫ్ అధికారుల జాప్యం మరియు నిర్ణయ రాహిత్యాన్ని దేశవ్యాప్తంగా పెన్షనర్స్ తీవ్రంగా గర్హిస్తున్నారు. నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ రిటైరీస్ డిసెంబరు 18న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తోంది. పూర్తి వేతనం మీద పెన్షన్ ఇవ్వటానికి గౌరవ సుప్రీం కోర్టు వారు 2022 నవంబర్ లో ఇచ్చిన ఉత్తర్వుల మేరకు విశాఖ పట్నం రీజనల్ పిఎఫ్ కమిషనర్ కార్యాలయం వారు విశాఖ ఉక్కు లో అర్హులైన 2984 ఉద్యోగులకు, పదవీ విరమణ చేసిన వందలాదిమంది విశాఖ ఉక్కు కర్మాగార ఉద్యోగులకు డిమాండ్ నోటీసులు 2023 సెప్టెంబర్ నెల నుంచి జారీ చేసారు. అందులో సుమారు 1800 మంది పీఎఫ్ కార్యాలయం వారు సూచించిన విధంగా వడ్డీ తో సహా సుమారు 410 కోట్లు జమ చేశారు. ఇది జరిగి 14 నెలలు అయినప్పటికీ కేవలం పది మందికి 2024 మార్చ్ నెలలో పెన్షన్ ఆర్డర్స్ ఇచ్చి కూడా వారికి పెన్షన్ ఇవ్వలేదు. ఇటీవల, వైజాగ్ స్టీల్(విశాఖ ఉక్కు ) పెన్షనర్ల సమావేశం జరిగింది, ఈ సమస్యను పెద్ద ఎత్తున మెమోరాండాలు సమర్పించి, నిరసనలు నిర్వహించి, ఎటువంటి చర్య తీసుకోని పక్షంలో చట్టపరమైన చర్యలకు ఉపక్రమించడానికి తీర్మానం చేశారు. ఈ నేపథ్యంలో, ఈ రోజు ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తో వైజాగ్ స్టీల్ పెన్షనర్ల పై సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## గీతంలో ఉత్సాహంగా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలు



విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్%-%2024 గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం తేది: 12%-12-%2024న ఉత్సాహంగా జరుగుతున్నాయి. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) లో 7వ సంచికను 2024 డిసెంబర్ 11 న ఏకకాలంలో దేశమంతటా 51 నోడల్ కేంద్రాలలో ప్రధాన మంత్రి ప్రారంభించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ భాగంగా సాఫ్ట్‌వేర్ ఎడిషన్‌ను 36 గంటల పాటు ఎలాంటి విరామాన్ని ఇవ్వకుండానే నిర్వహిస్తూ, హార్డ్‌వేర్ ఎడిషన్ మాత్రం 2024ను డిసెంబర్ 11 మొదలు 15 వరకు కొనసాగించనున్నారు. దేశం నలుమూలల నుంచి హాజరైన విద్యార్థి బృందాలు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలో వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, పరిశ్రమలు, ఇచ్చిన సమస్యల పై కసరత్తు చేస్తున్నాయి. జాతీయ ప్రాముఖ్యమున్న రంగాలకు సంబంధించిన 17 ఇతి వృత్తాల్లో ఏ ఒక్క ఇతివృత్తంపైన అయినా తమ ఆలోచనలను ఈ నెల 15వ స్టూడెంట్ ఇనోవేషన్ కేటగిరి కింద సమర్పిస్తాయి. జాతీయ ప్రాముఖ్యమున్న గంగాల్లో ఆరోగ్య సంరక్షణ, వస్తు సరఫరా యాజమాన్యం ఆధునిక వస్తు రవాణా వ్యవస్థ, స్మార్ట్ టెక్నాలజీలు, సంస్కృతి సంప్రదాయాలు, సుస్థిరత, విద్యా %-%నైపుణ్యాభివృద్ధి, నీరు, వ్యవసాయం%-%ఆహారం, కొత్తగా వృద్ధిలోకి వస్తున్న టెక్నాలజీలు, విపత్తు నిర్వహణ ఉన్నాయి. ఈ సంవత్సరం పరిష్కరించడానికి ఇచ్చిన సమస్యలలో ఆసక్తిదాయకమైన అంశాలు కొన్ని ఉన్నాయి. వాటిలో ఇస్రో ఇచ్చిన "చంద్ర గ్రహంలో చీకటి నిండి ఉన్న ప్రాంతాల చిత్రాల్లో స్పష్టతను పెంచడం, జలశక్తి మంత్రిత్వశాఖ ఇచ్చిన గంగానదిలో నీటి నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థకు కృత్రిమ మేధ (ఎఐ) ఎలా ఉపయోగించ వచ్చు, ఉపగ్రహం అందించే సమాచారం, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి)తో పాటు డైనమిక్ మోడల్స్‌ను ఉపయోగించుకొంటూ వాస్తవ కాల ప్రాతిపధికన పనిచేసే ఒక వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పాటు అయుష్ శాఖ ఇచ్చిన "కృత్రిమ మేధ సాయంతో పనిచేసే ఒక స్మార్ట్ యోగ మ్యాట్‌ను అభివృద్ధిపరచడం వంటివి పోటీ అంశాలుగా విద్యార్థుల ముందు ఉంచారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ దేశంలోని 14 రాష్ట్రాల నుంచి 290 మంది యువతి, యువకులు గీతంలో జరుగుతున్నా ఈ పోటీలకు హాజరయ్యారు. తమిళనాడు నుంచి అత్యధికంగా 11 జట్లు హాజరుకాగా ఆంధ్రప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల నుంచి రెండు జట్లు చొప్పున ఈ హ్యాక్‌థాన్‌కు హాజరయ్యాయని గీతం పర్యవేక్షకుడు రాజ్‌కుమార్ తెలిపారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాలలో వికసిత్ భారత్

మధురవాడ, డిసెంబర్, 12, ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర గురుకులం శ్రీకృష్ణాపురం నందు విశాఖ ,అనకాపల్లి జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయకర్త ఎస్ రూపవతి అధ్యక్షతన కళాశాల ప్రిన్సిపల్ రత్నవల్లి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 2047 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా లైఫ్ టీచర్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ ఆచార్య అజిత్ కుమార్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ముందుగా ఎస్ రూపవతి మాట్లాడుతూయువ సాదికారత మహిళా సాదికారత దేశానికి ఎంతో అవసరమని యువత ద్వారా దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లగలమని అటువంటి యువతను ఉత్తేజపరచడానికి దేశ ప్రధానమంత్రి ప్రోత్సహించిన విశిష్ట వ్యక్తి ఆచార్య అజిత్‌కుమార్ ని కొనియాడారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య అజిత్ కుమార్ మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తి అగుచున్న సందర్భంగా నరేంద్రమోడీ ఆశయాలతో ఒక బలమైన శక్తిగా ఎదగాలంటే అన్ని రంగాలలో యువతను మహిళలను ప్రోత్సహిస్తూ వారికి అవకాశాలు కల్పించాలని మహిళా సాదికారత దేశానికి అత్యంత ఆవశ్యకమని తెలిపారు. విద్యార్థులు సోమరులుగా జీవించరాదని విద్యార్థికి ఉండవలసిన ఐదు లక్షణాలను సవివరంగా తెలిపారు. వికసితద్భారత్ 2047 అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వాటిలో ఉత్తమమైన పది వ్యాసాలను ఎంపిక చేసి సదరు విద్యార్థులకు ప్రధానమంత్రి ఫోటోతో పాటు ప్రశంసాపత్రాలను బహుకరించారు. తొమ్మిదవ తరగతికి చెందిన బాలు అనే విద్యార్థి ఆచార్య అజిత్ కుమార్ చిత్రపటాన్ని చిత్రించి డిసిఓ ఎస్ రూపవతి చేతుల మీదుగా అందజేశారు.

## 13న చేనేత మేళా రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన

మధురవాడ, డిసెంబర్, 12, ప్రభాతవార్త

చేనేత మేళా రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన శిల్పారామం మధురవాడ ఈనెల 13న ప్రారంభం కానున్నది. చేనేత వస్త్ర కళాకారులకు ఉత్పత్తులను మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా అమ్ముకొనుటకు ఏపి శిల్పారామం సొసైటీ చేనేత మేళా రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన విశాఖలో 14రోజులు పాటు జరుగునని ఈనెల 13 నుంచి 26వరకు 60మంది కళాకారులు అనేక రాష్ట్రాల నుంచి వచ్చి తమ ఉత్పత్తులను అమ్మకానికి ప్రదర్శించనున్నది. భారత ప్రభుత్వ అభివృద్ధి కమిషనర్ చేనేత న్యూఢిల్లీ సౌజన్యంతో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు. భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంబం కానున్నది. విశాఖ ఎంపి శ్రీభరత్ ఎంపి విజయసాయిరెడ్డి, ఎంపీ గొల్లబాబురావు ఏపి శిల్పారామం చైర్‌పర్సన్ విశాఖ చెరెడ్డి మంజుల రెడ్డి ఏపి ప్రభుత్వ పర్యాటన సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖ ప్రభుత్వ కార్యదర్శి వాడరేవువినయ్‌చంద్, విశాఖ కలెక్టర్ హరేంధీర ప్రసాద్, జిల్లా మెజిస్ట్రేట్ పి సంపత్‌కుమార్, జివిఎంసీ కమిషనర్ అనిల్‌సాహు తదితరులు పాల్గొనున్నారని తెలపారు. ఈకార్యక్రమాలు వివరాలను ఏపీ శిల్పారామం ముఖ్యకార్యనిర్వహణాధికారి వి స్వామినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## కనకమహాలక్ష్మి సన్నిధిలో..

# పోలీస్ పెత్తనం

ఇబ్బందులు అంటూ తాము తెచ్చిన ద్విచక్ర వాహనాలను ఆలయానికి చాలా దూరంలోనే ఆపేస్తూ ఉండడంతో భక్తులు అక్కడనుండి నడుచుకుంటూ వచ్చి క్యూలైన్లోకి రావాల్సిన పరిస్థితి వచ్చింది. క్యూలైన్లో భక్తులు ఎక్కువగా ఉండటంతో కొంతమంది తొందరగా దర్శనం కావాలని 500 రూపాయలు టికెట్లు తీసుకొని ఆ క్యూ లైన్ లోకి వెళ్లిన ఫలితం లేకపోయింది. మొదటి గురువారం కంటే రెండో గురువారం మరింత భక్తులు కూడా తాకిడి ఎక్కువగానే ఉంది. మార్గమసరా మాసంలో సాధారణ రోజుల్లో సుమారు 200 మంది, గురువారం 600 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తుంటారు. అయితే ఆలయ పరిసర ప్రాంతాల్లో వీరు బందోబస్తు నిర్వహించి ఎక్కడ ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాల్సిన డ్యూటీ వారిది. అయితే కొంతమంది పోలీసులు తమ కుటుంబ సభ్యులను బంధుమిత్రులను వీఐపీ మార్గం గుండా పంపించడంతో భక్తులకు దర్శనాలు బాగా ఆలస్యం అయిపోయింది. గేట్లు తాళాలు ఒకటి ఆలయ సిబ్బంది రెండో తాళం పోలీసులు వద్ద ఉండాల్సిన పరిస్థితుల్లో కూడా రెండు తాళాలు కూడా పోలీసుల వద్దనే ఉంచుకున్నారు. ఎండోమెంట్ సిబ్బంది కూడా ఏమీ చేయలేని పరిస్థితులు అక్కడ ఏర్పడింది. దీంతో భక్తులు తీవ్ర ఆగ్రహానికి గురై ఆలయ సిబ్బందిపై పోలీసులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అమ్మవారి సన్నిధిలో సైతం పోలీసులు విధులు నిర్వహించి భక్తులను అదుపు చేసే క్రమంలో భక్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఏ ఆలయంలోనైనా పోలీసులు ఆలయ బయటే ఉండి విధులు నిర్వహిస్తారు. అమ్మవారి దగ్గరే ఉండి వారే అభిషేకం చేయిస్తూ పసుపు కుంకుమ చీరలు భక్తులు వద్ద నుండి లాక్కొని మరి అమ్మవారికి మొక్కలు సమర్పించేస్తున్నారు. ఈ ఏడాది మార్గశిర ఉత్సవాల్లో పోలీసులు పెత్తరమేంటని భక్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

**కలెక్టర్ సూచనలు కూడా బేఖాతర్ ...**

జిల్లా కలెక్టర్ హరే ధీర ప్రసాద్ అధ్యక్షతన ఉత్సవాలపై ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఏ శాఖలు ఏమి చేయాలో అన్న విషయాలపై చర్చలు కూడా జరిపారు. ఆలయంలోకి భక్తులు రావటానికి ఒక మార్గం వెళ్లడానికి మరో మార్గం ఉండాలని కూడా సూచించారు. ప్రధాన రహదారి ఆర్చ్ నుండి భక్తులు ఆలయంలోకి ప్రవేశించి దర్శన అనంతరం ఘోష ఆసుపత్రి వైపు వెళ్లాలని తీర్మానించారు. కానీ వీటిని కూడా పోలీసులు అమలు చేయడం లేదు దీంతో ఆలయ ప్రవేశ ద్వారం వద్ద తీవ్ర రద్దీ ఏర్పడి ఎవరు ఎటు వెళ్తున్నది ఎవరికి అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

## వైసీపీకి.. భారీ షాక్...

సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో కుటుంబానికి కూడా దూరంగానే ఉన్నాను అని వ్యక్తిగత కారణాల దృష్ట్యా కారణాల రాజీనామా చేస్తున్నాను అని చెప్పారు. కొంతకాలం రాజ కీయాలకు దూరంగా ఉంటానని ఎవరి మీద విమర్శలు చేయాల్సిన అవసరం లేదు అని వివరించారు. రాజకీయాల్లోకి ప్రజాసేవ చేద్దా మని వచ్చానని సేవ చేశాను సంపాదించాలని ఆలోచన ఏనాడు తనకు లేదని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో భీమిలి నియోజక వర్గంలో ప్రజలకు సేవ చేసిన ప్రతి ఇంటిని వెళ్లానని నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశానని కానీ తాను వాటవి పాలు అయ్యానని అన్నారు. ప్రజా తీర్పు ను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందని ఎవరు మీద నెపం నెట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాజ ధాని చెప్పిన ప్రజలకు అనేక పథకాలు ఇచ్చిన అభివృద్ధి చేసిన ఎందుకు ఇలా జరిగిందనేది విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. స్థానికంగా ఉన్న వారిని కాకుండా పైన ఉన్న వారిని చూసి నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నారని ఆయన హయాంలో హయంలో ఎలాంటి అవినీతి చెయ్యలేదు అవి నీతిని ప్రోత్సహించలేదు అని చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం పాటు సమయం ఇవ్వాలి వారి ఆరు నెలల నుంచి ఆందోళన నిరసనలు అంటే కార్యకర్తలు నేతలు ఇబ్బంది తారని నేను అభిప్రాయపడ్డారు. వైసిపి హయాంలో కార్యకర్తలు నేతలు ఇబ్బందులు పడ్డారు అంతా వాలంటీర్నే నడిపించారని కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వ కుండా ఇప్పుడు నేతలు అందరిని ఒకసారి రోడ్డు ఎక్కండి అంటే ఎంతవరకు సమంజసం అని నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ఇంప్లిమెంట్ చేసే విధంగా అక్కడ నిర్ణయాలు తీసుకుని ఇక్కడ ధర్నాలు చేయండి అనడం సులువేనని కానీ చేసేవారికి ఆ కష్టం తెలుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మాట నిజం రాష్ట్రం విడిపోయిన తర్వాత, తెలంగాణలో స్థిరమైన ప్రభుత్వం ఉంది కాబట్టి అభివృద్ధి చెందింది మన రాష్ట్రం అభివృద్ధి చెందలేక పోయింది ఎమ్మెల్యేలు కావచ్చు సీఎంలు కావచ్చు ఎన్నికల ముందు ఒక ఆకాంక్షిప్తం ఆ సీట్లోకి వచ్చిన తర్వాత ఆకాంక్షలు నెర వేర్చకపోతే ఇబ్బందులు వస్తాయని ఆయన తెలిపారు.

## 'టిడిఆర్'లపై.. ముందుకెళ్ళేది ఎలా?

అంగీకరించారు. ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, అధికారులతో కలిపి దీనిపై విచారణ జరిపించాలని నిర్ణయించారు. అయితే ఇందులో వాస్తవాలు బయటపడే అవకాశాలు ఎంత అన్నది ప్రశ్నార్థకంగా మారింది ఇదిలా ఉండగా టిడిఆర్ ల అంశంలో అధికారులు కొత్త ఆలోచన చేస్తున్నారు. టీడీఆర్లు జారీ చేసే సమయంలో అధికారులు రాజకీయ ఒత్తిడిలకు తలగ్గాల్సివస్తుంది. ఇదే సమయంలో కొంతమంది బాధితులకు న్యాయం జరగటం లేదు. దీంతో వారు కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ కేసులు రోజు రోజుకు పెరగడంతో సీనియర్ ఐఏఎస్ అధికారులు సైతం కోర్టుల మెట్లు ఎక్కాల్సి వస్తోంది. ఈ పరిస్థితి నుంచి తప్పించుకోవాలంటే టిడిఆర్ లకు బదులు బాధితు కుటుంబాలకు నగదు చెల్లించాలన్న ప్రతిపాదనను అధికారులు పాలకమండలి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా, అధికారులు తీసుకువచ్చిన ప్రతిపాదనను చాలామంది వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర, జీవీఎంసీ ఖజానాలపై అధిక భారం అన్న వాదన ఎక్కువగా వినిపిస్తోంది. వీటన్నిటినీ పరిశీలిస్తే, గతంలో జారీ చేసిన టిడిఆర్ లలో అక్రమాలు బహిర్గతం కాకుండా ఉండేందుకే ఈ నగదు అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

# చలికాలం.. జర భద్రం..!!

రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

**దగ్గు, ఆయాసం**

వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

**అస్తమా ఉంటే అవస్థే**

అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**నీరు వేడిచేసి తాగాలి**

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

**గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి**

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు.

## రజాల సర్పంచ్ తో సహా పలువురు జనసేనలో చేరిక..

ఎలమంచిలి, డిసెంబర్, 12, ప్రభాతవార్త



నియోజకవర్గ రాంబిల్లి మండలం రజాల గ్రామానికి చెందిన సర్పంచ్ కే వరలక్ష్మి, ఉప సర్పంచ్ సత్తిబాబు, వార్డు మెంబర్లు పలువురు నాయకులు గురువారం జనసేన పార్టీలోకి చేరారు. వైసిపి పార్టీకి చెందిన వీరందరూ అచ్చుతాపురం లోని ఎమ్మెల్యే నివాసం ఎస్ టి బి ఎల్ లో సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో వీరు చేరారు. వీరికి ఎమ్మెల్యే జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో వైసిపి పార్టీకి అడ్రస్ ఉండదని ఆ పార్టీ పూర్తిగా ఖాళీ అయిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు నూకన్న దొర, వడ్డీకాసులు సన్యాసిరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 12వ వార్డు లో సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు

ఆరిలోవ, డిసెంబర్, 12, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డులో సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేసేందుకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్కరమాని రోహిణి రామన్ హాజరయ్యారు. అనంతరం ఆమె చేతుల మీదుగా పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. సుమారు 20 లక్షల జి వి ఎం సి నిధులతో సోలార్ వీధి లైట్లు వార్డు లో ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు. కొండవాల ప్రాంతం ఎక్కువగా వుండటం వలన కొండ పైన నివాసం ఉంటున్న ప్రజలు ఇబ్బంది పడకుండా సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో %రాజు% పవన్, స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు సంతోష్, మోహన్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయల కల్పనకు కృషి

### గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక, డిసెంబర్, 12, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రతీ వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామనిగాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అన్నారు . గురువారం ఉడా కాలనీ వినాయక నగర్ లో రూ 20 లక్షల రూపాయల నిధులతో హెచ్ డి పి ఈ పైప్ లైన్ కు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు శంకుస్థాపన చేసారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మంచి నీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు . మంచి నీటి సరఫరా మెరుగు పరచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. 72 వ కార్పొరేటర్ ఏ.జె స్టాలిన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వార్డులో మౌలిక సౌకర్యాల కల్పన కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ శ్రీనివాసరావు , ఏ.ఈ కేదారీ, టిడిపి నాయకులు ఏ.లక్ష్మణ్ రావు , సా లా పు రామారావు , ప్రసాదుల శ్రీనివాస్ , స్థానిక పెద్దలు గుడివాడ అమ్మన్న , మర డా న రామారావు , సిపిఐ నాయకులు అప్పా రీ విష్ణు మూర్తి పాల్గొన్నారు

## గొడౌన్స్ వల్ల డ్రైనేజ్ సిస్టమ్ పాడవకుండా ఉండే విదంగా చర్యలు చేపట్టాలని వినతి

గాజువాక, డిసెంబర్, 12, ప్రభాతవార్త



అక్కిరెడ్డిపాలెం డ్రైనేజ్ మీదుగా పంచవటిని ఆనుకొని పోర్ట్ అథారిటీ వారు నిర్మించబోతున్న గొడౌన్స్ వల్ల డ్రైనేజ్ సిస్టమ్ పాడవకుండా చర్యలు చేపట్టాలని, అక్కడ ముందుగా పక్కా డ్రెయిన్స్ నిర్మించవల్సిందిగా కోరుతూ విశాఖ పోర్ట్ అధికారులకు 69వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూషలతీష్ గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ మాట్లాడుతూ నిర్మాణం వలన వార్డ్ ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతాయని ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,అలాగే మిందిని ఆనుకొని ఉన్న సన్వారి గ్రూప్ గొడౌన్స్ లో ఉంచుతున్న గ్రీన్ పెట్రోలియం కోక్ పొల్యూషన్ పై విశాఖ పోర్టు ట్రస్ట్ అడ్వైజర్ టు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఎ. వేణుప్రసాద్ , ఎస్ ఇ , సి ఇ లతో చర్చించి వినతి పత్రాన్ని అందజేసినట్లు గుడివాడ అనూష లతీష్ తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ తెలిపారు.

## స్విచ్ మొబిలిటీ ఫ్లోర్ విద్యుత్ సిటీ బస్సులు విడుదల

ఆరిలోవ, డిసెంబర్, 12, ప్రభాతవార్త

భారీ వాణిజ్య వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ అనుబంధ సంస్థ స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ రెండు ఫ్లోర్ విద్యుత్ సిటీ బస్సులు ఈఐవీ12, ఈ1 లను విడుదల చేసింది. ఛాసిస్ మౌంటెడ్ బ్యాటరీతో వీటిని రూపొందించింది. స్విచ్ ఈఐవీ12 ప్లాట్ ఫారం ను దేశీయంగా డిజైన్ చేసి అభివృద్ధి తయారీ చేశారు. పనితీరు, భద్రత, నమ్మకం అంశాల ఆధారంగా, నగర ప్రయాణీకుల కోసం , అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దినట్లు కంపెనీ తెలిపింది. 400 కిలోవాట్ అవర్ బ్యాటరీ సామర్థ్యం తో దేశంలోనే తొలి లో ఫ్లోర్ సిటీ బస్ గా స్విచ్ ఈఐవీ12 నిలిచింది. స్విచ్ ఈఐవీ12, స్విచ్ ఈ1 ( స్పెయిన్ కోసం) విడుదల చేయటం హిందుజా గ్రూప్, అశోక్ లేలాండ్ కు గర్వకారణంగా వుందని, వీటికి అదనంగా మరికొన్ని ఉత్పతులను విడుదల చేస్తున్నామని కంపెనీ ప్రతినిధి ధీరజ్ హిందుజా తెలిపారు. ఫ్లోర్ విద్యుత్ బస్సులకు ఇప్పటికే 1800 ఆర్డర్ లు లభించాయని స్విచ్ మొబిలిటీ డైరెక్టర్ మహేష్ బాబు వెల్లడించారు. 2030 నాటికి దేశీయ విద్యుత్ బస్సుల విపణి 21 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పీఎంఏవై యూ కింద గృహ సదుపాయం కల్పించనున్న ఆధార్ హౌసింగ్

ఆరిలోవ, డిసెంబర్, 12, ప్రభాతవార్త

ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన %-% అర్బన్ 2.0 ద్వారా హైదరాబాద్‌లో ఇంటి యాజమాన్యాన్ని మరింత సరసమైనదిగా చేయడానికి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ కట్టుబడి ఉందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు . ఈ మేరకు నగరంలోని ఆ సంస్థ కార్యాలయంలో గురువారం స్పాట్ శాంక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ డైరెక్టర్ రిషి ఆనంద్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ కార్యక్రమం గురించి అవగాహనను పెంపొందించడం , తదనంతరం గృహ రుణాలకు సౌకర్యవంతమైన అవకాశాన్ని అందించే లక్ష్యంతో, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ డిసెంబర్ 12 నుండి 15, 2024 మధ్య తమ శాఖ కార్యాలయంలో స్పాట్ సాంక్షన్ క్యాంప్‌ను నిర్వహిస్తోందన్నారు. ఈ స్పాట్ సాంక్షన్ క్యాంప్ వైజాగ్ లో నివసిస్తున్న కస్టమర్‌లకు మాత్రమే ప్రయోజనం చేకూర్చడం కాకుండా సామర్లకోట, నిజామాబాద్, అన్నవరం, దరింగ్‌బడి, కాకినాడ, జెపోర్ వంటి చిన్న నగరాల్లో నివసించే జనాభాకు సైతం ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ముఖ్యంగా సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాల వారికి పీఎంఏవై అర్బన్ 2.0 పథకం యొక్క ప్రాథమిక రుణ భాగస్వామిగా, మేము వ్యక్తులు, కుటుంబాలకు వారి స్వంత ఇంటి కల చేరుకోవడానికి అవసరమైన వనరులను అందించడం ద్వారా ప్రోత్సహించడానికి అంకితభావంతో ఉన్నామని తెలిపారు .





# కన్యకా పరమేశ్వరి ఆలయంలో మార్గశిరమాస పూజలు

ముత్యాల వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు.

వివరాలు 6లో..





# వైసీపీకి.. భారీ షాక్...

- వైసీపీకి, పార్టీ సభ్యత్వానికి, భీమిలి నియోజక వర్గం సమన్వయకర్త పదవికి రాజీనామా చేసిన అవంతి శ్రీనివాస్
- వ్యక్తిగత కారణాల దృష్ట్యా కారణాల రాజీనామా
- మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్

విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

వైసీపీకి, పార్టీ సభ్యత్వానికి,భీమిలి నియోజక వర్గం సమన్వయకర్త పదవికి రాజీనామా చేసినట్లు మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు. గురువారం సీతమ్మధారలో గల ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల

వివరాలు 6లో..



## కనకమహాలక్ష్మి సన్నిధిలో..

# పోలీస్ పెత్తనం

- వివిఐపి మార్గంలో అడ్డగోలు దర్శనాలు
- 500 రూపాయలు టికెట్ కు దర్శనాలు ఆలస్యం
- అంటూ భక్తులు ఆగ్రహం
- ఎన్నడూ లేని విధంగా తోపులాటలు





విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

నగరంలో బూజూరు పేటలో వేంచేసి ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనాలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. దర్శనానికనే వచ్చిన భక్తులకు అడుగడుగునా పోలీసులు ఏదో ఒక సాకుతో ఆపేస్తున్నారు. ట్రాఫిక్కు

వివరాలు 6లో..

## అల్లూరి జిల్లాలో టూరిజం పాలసీ

# కౌన్సిల్ ఏర్పాటుకు చర్యలు

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు:



పాడేరు, డిసెంబర్, 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో టూరిజం పాలసీ కౌన్సిల్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇండస్ట్రియల్ పాలసీ మాదిరిగానే టూరిజం పాలసీ ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో ప్రతీ నెలా సమీక్షించాలని సూచించారు. అమరావతిలో నిర్వహిస్తున్న రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతా రామ రాజు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి గురువారం తీసుకుని వెళ్లారు గిరిజన ప్రాంతంలో ఎల్ ఆర్ చట్టం వలన ప్రైవేటు వ్యక్తులు రావడానికి అవకాశం లేదన్నారు. జిల్లాలో ఎపిటిడి సి మాత్రమే పర్యాటక కార్య కలాపాలను, ఆతిధ్య రంగంలో పర్యాటకులకు సేవలందిస్తున్నారని అయన చెప్పారు. టూరిజం కౌన్సిల్ ఏర్పాటు చేస్తే గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడతాయన్నారు. పోలీసు యంత్రాంగం, జిల్లా స్థాయి అధికారులతో మారుమూల అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలనా చర్యలు చేపట్టామన్నారు. మండల స్థాయిలోను గ్రామ స్థాయిలో, జిల్లా స్థాయిలోను గంజాయి వలన ఏర్పడే నష్టాల పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలను మరింత చైతన్యవంతం చేసి గంజాయి రహితంగా జిల్లా ను తీర్చిదిద్దుతామనీ కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరిఆధార్ కార్డులు అందించడానికి మొబైల్ ఆధార్ సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. మరిన్ని ఆధార్ కిట్లు అవసరం ఉందని చెప్పారు. జిల్లా కలెక్టర్ చేసిన ప్రతి పాదనలు పై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.



## 'టిడిఆర్'లపై..

# ముందుకెళ్ళేది ఎలా?

- గత టిడిఆర్ అక్రమాలపై నిగ్గు తేలేనా?
- టి.డి.ఆర్ స్థానంలో నగదు చెల్లింపులు సాధ్యమా?
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధానం ఇక్కడెందుకు?

విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

**రోడ్ల విస్తరణ సమయంలో ఆస్తులు, స్థలాలు కోల్పోయిన వారికి టిడిఆర్ లు ( ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్) ఇవ్వడం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ప్రక్రియకు జీవీఎంసీ అధికారులు మంగళం పాడేందుకు సిద్ధపడుతున్నారు. రాష్ట్రంలో మరి మరెక్కడలేని విధంగా బాధ్యత కుటుంబాలకు టిడిఆర్లకు బదులు నగదు చెల్లించాలన్న ప్రతిపాదనను అధికారులు తెరమీదకు తీసుకువచ్చారు. అయితే ఇది ఎంతవరకు సాధ్యం అనేది ప్రశ్నార్థకంగా ఉంది. టిడిఆర్ల విషయంలో అధికారులు ఒకరకంగా ఆలోచిస్తే, పాలకవర్గం మరొక విధంగా ఆలోచిస్తోంది. జీవీఎంసీ కి ఆర్థిక భారం కలిగించే అధికారుల ఆలోచనలను పాలకమండలి తప్పుపడుతోంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.**



బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కొంతమంది సభ్యులు గతంలో జారీ చేసిన టిడిఆర్ లలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కార్పొరేషన్ లో కూటమి బలం పెరిగిన తర్వాత టిడిఆర్ ల జారీ వెనుక ఉన్న అక్రమాలను వెలికి తీయాలన్న ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయాన్ని కూటమి సభ్యులు చాలాకాలంగా అధికార పక్షంపై ఒత్తిడి తెస్తున్నా, అధికారపక్షం స్పందించడం లేదు. బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని మళ్లీ చర్చికి తీసుకువచ్చారు. కూటమి సభ్యులు టిడిఆర్ అక్రమాల విషయంలో గట్టిగా పట్టుపట్టడంతో, దీనిపై విచారణకు మేయర్

వివరాలు 6లో..





# వైజాగ్ స్టీల్ ప్లాంట్ చెందిన పెన్షనర్ల అసోసియేషన్

వివరాలు 6లో..



# రజాల సర్పంచ్‌తో సహా పలువురు జనసేనలో చేరిక..

వివరాలు 6లో..

# సార్ట్ బ్రాంచ్‌ను సందర్శించిన కె.జి.రావు



విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

సిరిపురంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సార్ఫ్ బ్రాంచి ను హైదరాబాద్ సామ్రెఆ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డిజిఎం) కె జి రావు గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్షిక సంవత్సరం రికవరీలో ఈ బ్రాంచ్ అద్భుత ప్రతిభ కనబరిచిందనీ భవిష్యత్తులో కూడా అత్యధిక రికవరీలు సాధించాలని బ్రాంచ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా బ్రాంచ్ హెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎమ్ విజయలక్ష్మీ ని , సిబ్బందిని అభినందించారు. తదుపరి బ్రాంచి ప్రాంగణంలో మెఉక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు మెఉక్కలను నాటాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో డిజిఎం తో పాటు సార్ఫ్ విశాఖపట్నం ఎ జి ఎం ఎమ్ విజయలక్ష్మీ చీఫ్ మేనేజర్లు బి వరప్రసాద్ వై శ్రీకాంత్ , వై కిరణ్ చంద్ ఇతర బ్యాంక్ సిబ్బందిపాల్గొన్నారు.



# చలి కాలం.. జర భద్రం..!!

- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి
- పెరుగుతున్న న్యుమోనియా, అస్తమా కేసులు

విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త

చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ



విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి.

**తేమ శాతం**

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం

వివరాలు 6లో..

## నేడు సుజాతనగర్ సబ్‌స్టేషన్ లో విద్యుత్ అంతరాయం

**మధురవాడ, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 33/11కెవి సుజాత నగర్ సబ్‌స్టేషన్ పరిధికి సంబంధించిన 11కెవి వుడా ఫీడర్ నిర్వహణ , చెట్ల కొమ్మల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిరది. క్రాంతి నగర్ రైలు విహార్ కాలనీ వుడా కాలనీ వీరా నగర్ జోగిలమ్మ బస్ స్టాప్ ఏరియాలు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు కావున ప్రజలకు కలుగు అసౌకర్యానికి సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్ 3 విశాఖ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## చెంగలరావుపేట, దండుబజార్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను, సచివాలయం సందర్శన

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జగదీశ్వరరావు



**మధురవాడ, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావుచెంగలరావు పేట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో దండుబజార్ సచివాలయం ను సందర్శించారు. ఎన్‌సిడి 3.0 సర్వేను సమీక్షించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈహెచ్‌ఆర్ అభ ఐడి మ్యాపింగ్ శతశాతం సాధించాలని వైద్యాధికారులను ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు. ఆ ప్రాంత ప్రజలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై అవగాహన కలుగచేస్తూ ఎన్‌సిడి 3.0 సర్వేను పర్యవేక్షిసైత్తు తగు సూచనలు చేసారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులకు ఆరోగ్య సిబ్బందికి అందరికి మీ పరిసర ప్రాంతాలలో గ ల్ లే విధమైన వ్యాధులు సంభవించినచో తక్షణమే సంబంధిత వైద్యాధికారి వారికి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి ముందుగా తెలియజేస్తూ తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా డా. బి ఉమావతి డిపిఎంఒ, శశిభూషణ్ డిపిఓ ఎన్‌హెచ్‌ఎం పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తయారీ సౌకర్యాన్ని ప్రారంభించిన నిబావ్ హోమ్ లిఫ్ట్స్

**విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

ఆసియాలోనే అతిపెద్ద హోమ్ ఎలివేటర్ బ్రాండ్ నిబావ్ హోమ్ లిఫ్ట్స్ చెన్నైలో ఐదవ , అతిపెద్ద తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ వ్యూహాత్మక జోడింపుతో కంపెనీ తన మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,500 యూనిట్లు నుంచి 15,000 యూనిట్లకు తన అన్ని తయారీ సౌకర్యాల నుంచి పెంచుకుంటుంది. ఇరుగాటు కొట్టలో ఉన్న ఈ అత్యాధునిక యూనిట్ 1,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది కంపెనీ తాజా హోమ్ ఎలివేటర్ శ్రేణి నిబావ్ సిరీస్ 4ని అంకిత భావంతో తయారు చేస్తుంది. ఈ చర్యతో కంపెనీ ఈ ప్రాంతంలోని కార్యకలాపాలతో 450ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తుంది. కొత్త సదుపాయం అధిక ఉత్పాదకతను నిర్ధారించడానికి , వనరుల వృధాను తగ్గించడానికి అత్యంత సమర్థవంతమైన తయారీ లైన్లు ప్యాకేజింగ్ ను కలిగి ఉంది, ఫ్యాక్టరీ సరికొత్త లేజర్ కట్ మిషన్లు సిఎన్‌సి మెషీన్లు, పౌడర్ కోటింగ్ యూనిట్, రోబోటిక్ మెషినరీస్ , బెల్ట్ టవర్ వంటి అధునాతన ఫీచర్లను కలిగి ఉంది అవిష్కరణ నాణ్యతపై స్పష్టమైన దృష్టితో ఈ కొత్త సదుపాయంలో నిబావ్ హోమ్ లిఫ్టు ప్రత్యేక ఆర్ అండ్ డి ల్యాబ్‌ను కూడా హోమ్ లిఫ్ట్స్ డైరెక్టర్ విమల్‌బాబు తెలిపారు.

## శ్యామ్‌సంగ్ గెలాక్సీ ఎస్& 24 అల్ట్రా స్మార్ట్‌ఫోన్ విడుదల

**విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ దాని ఫ్లాగ్‌షిప్ మొబైల్ పరికరాల ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్, గ్యాలక్సీ ఎస్ 24 అల్ట్రా , గ్యాలక్సీ ప్యాక్ చేయబడిరది. వ్యాపారం కోసం డిజైన్ చేయబడిన ఈ పరికరాలు డిఫెన్స్ గ్రేడ్ భద్రత పొడిగించిన ఉత్పత్తి జీవితకాలం మెరుగైన దీర్ఘకాలిక మద్దతుకు ప్రాధాన్యతనిస్తాయి. కలిసిమైన ఎంటర్‌ప్రైజ్ ఎక్స్‌క్లూజివ్ శామ్‌సంగ్ ఎక్స్‌కవర్ 7స్మార్ట్‌ఫోన్ విజయవంతంగా ప్రారంభించిన తరువాత ఫ్లాగ్‌షిప్ ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్ స్మార్ట్‌ఫోన్‌లు టూల అరంగ్రేటం చేశాయి. శామ్‌సంగ్ ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్ గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా గెలాక్సీ ఎస్ 24 వేగంగా డిజిటలైజ్ అవుతున్న అంశాలకు ఉపయుక్తమవుతుందని ఆసంస్థ ప్రతినిధి చెప్పారు.

## వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వ్యక్తులను అభినందించిన ఇల్లపు వరలక్ష్మీ



**అగనంపూడి, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

అగనంపూడి సిద్దయ్య సి లో అగనంపూడి అభివృద్ధి కమిటీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన కొమెజ్జి అశోక్ నీ గీతా జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో బోధవరంలో నిర్వహించిన జిల్లాస్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన ఆర్టీసీ ఎంప్లాయ్ జాజుల అప్పారావు కి ముఖ్య అతిథి ఇల్లపు వరలక్ష్మీ ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఇల్లపు వరలక్ష్మీ మాట్లాడుతూ 85వ వార్డుకు సంబంధించిన వ్యక్తులు వివిధ రంగాల్లో ప్రతిభ సాధించడం మన వార్డు ప్రజలకు కు గర్వంగా ఉందని కొమ్మెజ్జి అశోక్ ఆంధ్రయూనివర్సిటీ లో ఇటీవల జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి ఇండియన్ ఎవెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025 కి ఎంపిక అయినందుకు మన ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు. ఇటువంటి వారికి జివిఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ లో ప్రాధాన్యత కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. జాజుల అప్పారావు మనభారతీయ సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకి తీసుకెళ్లే విధంగా సనాతధర్మం కాపాడడానికి ఆధ్యాత్మికంగా కార్యక్రమంలో పాల్గొని ఇటువంటి పోటీల్లో పాల్గొని విజేతలు అయినందుకు అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు విందుల వరహాలు ఎల్లి రమణ, టిడిపి నాయకులు మెట్టు కోటీశ్వరావు, బందారు చందు రమేష్, గొంతెట్టి పద్మ జనసేన పార్టీ నాయకులు మెటూరు వెంకటరమణ వైఎస్ఆర్పీ నాయకులు కొలిపాక అప్పారావు, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి చిన్న పూర్ణ ఏడిని డైరెక్టర్లు తోకద రామ కొమ్మజి భాష్యూరావు నిర్వాసితుల యూత్ నాయకులు దానబాల త్రిమూర్తులు స్థానిక గ్రామ పెద్దలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## సమానత్వ మనసత్వాన్ని పెంపొందించేందుకు క్లీన్ ఈక్వల్ మిషన్‌ను పరిచయం చేసిన ఐటీసీ నిమైల్




**విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

భారతదేశంలో విశ్వసనీయ గృహ పరిశుభ్రత బ్రాండ్ వేపతో తయారైన ఐటీసీ నిమైల్ తన క్లీన్ ఈక్వల్ మిషన్ ద్వారా మరింత బాధ్యతయుతమైన భవిష్యత్తు వైపు ఒక స్పృహతో ముందడుగు వేలిసింది పలు నివాసాలలో ఇంటి పనులను ముఖ్యంగా శుభ్రపరిచే ప్రాథమిక బాధ్యతను మహిళలు తీసుకుంటారు. ఆ పని వారే చేయాలని ఎక్కవ మంది భావిస్తూ ఉంటారు. తదుపరి తరంలో అవగాహన పెంచడం దీన్ని ప్రేరేపించడం ద్వారా శుభ్రపరచడంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు అనువుగ సంస్థ రూపొందించింది క్లీన్ ఈక్వల్ మిషన్ అనేది భాగస్వామ్య భాధ్యతగా శుభ్రపరచడాన్ని ప్రోత్సహించేందుకు పిల్లల కోసం వినూత్నమైన విద్యా మాడ్యూల్ ను కలిగి ఉంది. ఈపనులు చేయడం ద్వారా వారు ఆత్మవిశ్వాసానిన జట్టుగా పని చేసే న్కెపుణ్యాలను పెంపోందించుకుంటూ విలువలతో కూడిన దృఢమైన భావాన్ని అభివృద్ధి చేసుకోవడంలో సహాయపడుతుంది. మరీ ముఖ్యంగా ఇది వారి భవష్యత్తుకు కీలకమైన స్వాతంత్రాన్ని అందిస్తుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిలల డబుల్స్ లో మాజీ ప్రపంచ నంబర్ 1, సానియా మీర్జా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సానియా మీర్జాతో పాటు ఐటిసి లిమిటెడ్ మార్కెటింగ్, పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ శ్రీనివాస్, గీతాంజలి దేవ్‌శాల ప్రిన్సిపల్ గీతాంజలి గ్రూపు విద్యా సంస్థల డైర్టెర్ మాధవి చంద్ర , గ్లెన్ డొమన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన నిష్ణాతుల్కెన విద్యావేత్త పేరెంటింగ్ మెఆంటార్ కిరణ్మయి చౌదరితో కలిసి క్రియాశీలకమైన చర్చాగొష్టిని నిర్వహించారు

## విజయవంతంగా ముగిసిన జాతీయ యువజన గిరిజన సమ్మేళనం

**విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

జాతీయ యువజన గిరిజన సమ్మేళనం విజయవంతంగా ముగిసింది. గీతం విశ్వ విద్యాలయం వేదికగా వారం రోజులు పాటు జరిగిన 16వ జాతీయ గిరిజన యువజన సమ్మేళనం గురువారంతో తెరపడింది. చతిస్గడ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ఐదు జిల్లాలకు నుండి 200 మంది ఆదివాసి యువతీ యువకులు ఈ సమ్మేళనంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఎన్వైకే విశాఖ ఉమ్మడి జిల్లాల అధికారి గొర్లె మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముగింపు ఉత్సవంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అన్సుమన్ దాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హోమ్ మంత్రిత్వ శాఖ సెక్షన్ ఆఫీసర్ దినేష్ కుమార్ మీనా, ఇన్స్పెక్టర్ వీరేంద్ర సింగ్, గీతం విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్వీజీ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీస డాక్టర్ సంసుద్దీన్, కడప ఎన్ వై కే యు అధికారి కే. మణికంఠ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ క్రమబద్ధీకరణ విభాగం సలహాదారు కాండ్రేగుల వెంకటరమణ, న్యాయవాది బి. రామకృష్ణ, ఎన్.యు.జె.ఐ జర్నలిజం స్కూల్ వైస్ చైర్మన్ ఎన్ నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. సాంస్కృతిక ప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఒడిశాలోని కలహండి జిల్లా విద్యార్థులకు ప్రథమ బహుమతి లభించింది. అదే రాష్ట్రం నుండి కాందమల్ జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. చతిస్గడ్ నుండి మొహల్లా – మాన్పూర్ మూడవ స్థానంలో నిలవగా బస్తర్, కాంకర్ జిల్లాలు కన్సులేషన్ బహుమతి గెలుచుకున్నాయి. వక్తృత్వ పోటీలలో ఒడిస్సా రాష్ట్రం కలహండి జిల్లాకు చెందిన జర్నపాత్ర విజేతగా నిలిచారు. మొహల్లా నుండి నీలేష్ కుమార్, కాందమల్ జిల్లా నుండి పనుగల్ దిగల్ వరుసగా ద్వితీయ తృతీయ స్థానాలను దక్కించుకున్నారు. కలహండి నుంచి ప్రమోద్ హారిజన్, మొహల్లా నుండి ఉమ భారతి కాన్సు లేషన్ బహుమతులు సాధించారు. విజేతలకు అతిథులు జ్ఞాపికలను అందజేశారు. 16వ యువ సమ్మేళనంలో పాల్గొన్న యువతీ యువకులకు ప్రశంస పత్రాలను అందజేశారు.

## బయోమెడికల్ రంగంలో ఎన్‌ఎమ్‌ఆర్ కీలకం

### గీతం ఎఫ్‌డిపిలో నిపుణుల వెల్లడి



**విశాఖపట్నం, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

వైద్య రంగంలో ముఖ్యంగా బయోమెడికల్ రంగంలో ఎన్‌ఎమ్‌ఆర్ (న్యూక్లియర్ మాగ్నెటిక్ రిసోనెన్స్) సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని లక్నో కు చెందిన సెంటర్ ఆఫ్ బయోమెడికల్ రీసెర్చి నిపుణులు వెల్లడిరచారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యలో గురువారం తేది:12%-12-%2024న ఫ్యాకల్టీ డవలప్ మెంట్ కార్యక్రమంలో ఫార్మసూటికల్ మరియు బయోమెడికల్ రంగాలలో ఎన్‌ఎమ్‌ఆర్ ప్రయోజనాలపై నిపుణులు ప్రసంగించారు. సెంటర్ ఆఫ్ బయోమెడికల్ రీసెర్చి నిపుణుడు ప్రొఫెసర్ నీరజ్ సిన్హా మాట్లాడుతూ ఎన్‌ఎమ్‌ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో ఎముకల సూక్ష్మ పరిశీలన, గాల్‌బ్లాడర్‌లో కేన్సర్ ప్రగతి, శరీరం లోని ద్రవాలలో మార్పులను ఖచ్చితంగా గుర్తించడం, బయోమార్కర్ల పరిశీలన సాద్యపడుతుందన్నారు. ఎన్‌ఎమ్‌ఆర్ స్పెక్ట్రోస్కోపి, 2డి ఎన్‌ఎమ్‌ఆర్ పరిజ్ఞానం వంటివి ఔషధ మరియు బయెమెడికల్ పరిశోధనలకు ఉపయోగపడతాయని తెలిపారు. మరో నిపుణుడు ప్రొఫెసర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్‌ఎమ్‌ఆర్ సహాయంతో ప్రోటీన్‌ల అధ్యయనం వాటి క్రియాశీలతను లోతుగా పరిశోధించడం సాధ్యపడుతుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్‌దాష్ గీతంలో పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గీతం విశిష్ట ప్రొఫెసర్ మరియు మూర్తి ప్రయోగ శాలల అధిపతి ప్రొఫెసర్ బివిఆర్ టాటా మాట్లాడుతూ దాదాపు 60 కోట్లతో ఎన్‌ఎమ్‌ఆర్ వంటి అధునాతన పరికరాలతో గీతం మూర్తి ప్రయోగశాలలను అభివృద్ది చేసినట్లు తెలిపారు. అధ్యాపకులు వీటిని ఉపయోగించుకుని దేశం గర్వించ తగ్గ పరిశోధనలు చేపట్టాలని కోరారు. గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ ప్రొఫెసర్ జివిఆర్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రొఫెసర్ జగదీష్ భరతం తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు 97వ వార్డు పర్యటన

**పెందుర్తి, డిసెంబర్, 12, ప్రభాతవార్త**



97వ వార్డు పరిధిలోగల శాంతినగర్ ఎస్ సి, బీసీ కాలనీ ద్రోణం రాజు నగర్ ఎం ఈ ఎస్ లేఅవుట్ డాక్ యార్డ్ కాలనీ ప్రసాద్ నగర్ శక్తి నగర్ కాలనీలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత పర్యటించినారు, పర్యటనలో భాగంగా కాలనీలో రోడ్లు మరియు కాలువలు నిర్మాణానికి అంచనా విలువ వేయవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు, ముఖ్యంగా శ్రమ శక్తి నగర్ లో రెండు కోట్లతో థీమ్ పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో అవగడ్డ అప్పలనాయుడు సోమశేఖర్ నాయుడు శ్రమ శక్తి నగర్ కాలనీ అధ్యక్షులు రమణమూర్తి ఇతరులు పాల్గొన్నారు

## 13న చేనేత మేళా రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన

**మధురవాడ, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

చేనేత మేళా రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన శిల్పారామం మధురవాడ ఈనెల 13న ప్రారంభం కానున్నది. చేనేత వస్త్ర కళాకారులకు ఉత్పత్తులను మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా అమ్ముకొనుటకు ఏపి శిల్పారామం సొసైటీ చేనేత మేళా రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన విశాఖలో 14రోజలు పాటు జరుగునని ఈనెల 13 నుంచి 26వరకు 60మంది కళాకారులు అనేక రాష్ట్రాల నుంచి వచ్చి తమ ఉత్పత్తులను అమ్మకానికి ప్రదర్శించనున్నది. భారత ప్రభుత్వ అభివృద్ధి కమిషనర్ చేనేత న్యూఢల్లీ సౌజన్యంతో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు. భీమిలి నియెఆజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంబం కానున్నది. విశాఖ ఎంపి శ్రీభరత్ ఎంపి విజయసాయిరెడ్డి, ఎంపీ గొల్లబాబురావు ఏపి శిల్పారామం చైర్‌పర్సన్ విశాఖ చెరెడ్డి మంజుల రెడ్డి ఏపి ప్రభుత్వ పర్యాటన సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖ ప్రభుత్వ కార్యదర్శి వాడరేవువినయ్‌చంద్, విశాఖ కలెక్టర్ హరేంధీర ప్రసాద్, జిల్లా మెజిస్ట్రేట్ పి సంపత్‌కుమార్, జివిఎంసీ కమిషనర్ అనిల్‌సాహు తదితరులు పాల్గొనున్నారని తెలపారు. ఈకార్యక్రమాలు వివరాలను ఏపీ శిల్పారామం ముఖ్యకార్యనిర్వహణాధికారి వి స్వామినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉత్తమ నైపుణ్యాలతోనే అంతర్జాతీయ వ్యాపారభివృద్ధి సాధ్యం !

### - ప్రముఖ ఐ ఐ ఎ ఎం వ్యవస్థాపక ప్రొఫెసర్స్.

**జగదాంబ, డిసెంబర్, 12, ప్రభాతవార్త**



అత్యుత్తమ నైపుణ్యాలతో మాత్రమే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకొని తద్వారా వ్యాపారభి వృద్ధిని సాధించగలమని దిగ్గజ ఐ ఐ టి ప్రొఫెసర్స్ పేర్కొన్నారు. ఇంటిగ్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ మేనేజ్మెంట్ (IIAM) వైజాగ్ డీన్, డైరెక్టర్ డా. ఎస్ పి రవీంద్ర అధ్యక్షతన హోటల్ గ్రాండ్ బే, లార్డ్స్ హాల్లో ఐఐఏఎం నెట్వర్కింగ్ – గవర్నింగ్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. డైరెక్టర్ దీపికా దాస్, ప్రొఫెసర్ ఎం. ఆర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పూర్వపు డీన్ ఐఎస్ బి ఛైర్మన్, ఐఐఎఎం బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ డా.అమరాల్ కరోల్, మాజీ డైరెక్టర్–ఐఐఎం కోళికోడ్, డా.కెఆర్‌ఎస్ మూర్తి, మాజీ డైరెక్టర్–ఐఐఎం బెంగళూరు, ప్రొఫెసర్ వీరేంద్ర శుక్లా, అనుబంధ ఫ్యాకల్టీ,టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డా.దేబాశిష్ దాస్, బిజినెస్ హెడ్,ఇకిగ్రో కన్స్యూమర్స్ ఎల్‌ఎల్ పి డా. సతీష్ ఐలవాడి, మాజీ డైరెక్టర్, కెజి సోమయ, ముంబై తదితరులు పాల్గొని హోటల్ పరిశ్రమ, విద్య, ఆసుపత్రులు, టెక్స్టైల్స్, గోల్డ్ ట్రేడర్స్, ఫార్మా కంపెనీలు తదితర రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అలాగే విశాఖపట్నంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొని ఆంధ్రప్రదేశ్, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో వ్యాపార అవకాశాల గురించి ఒక చక్కని నివేదికనుసమర్పించారు.మాజీ హెచ్ ఆర్ డి, భీమిలి ఎం ఎల్.ఎ గంటా శ్రీనివాసరావు పాల్గొని తన నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన వివిధ ఇన్ పుట్స్ ని పొందగలిగారు. వరుణ్,నోవోటెల్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ మాట్లాడుతూ వ్యాపారంవృద్ధి చెందడంలో వ్యాపారులకు ఎదుర్కొటుంన్న అనేక సమస్యలను, అడ్డంకులను వివరించారు వస్త్ర పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించిన వస్త్ర వ్యాపారుల అధ్యక్షుడు శ్రీ కంకటాల మల్లిక్ వస్త్ర పరిశ్రమలో వ్యాపారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారాలతో ముందుకు రావాలని ప్రొఫెసర్లను కోరారు. ఐఐఏఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సూర్య తేజ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్స్ డా. ఎస్.పి.రాజేంద్ర, డా. విజయా రవీంద్ర, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల గానోత్సవాలను జయప్రదం చేయాలి

### - ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**జగదాంబ, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

అమర గాయకుడు ఘంటసాల 102 వ జయంతి సందర్భంగా 14, 15 తేదీలలో నిర్వహించునున్న గంటసాల గానోత్సవాలను విజయవంతం చేయాలని దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ కోరారు. కార్యక్రమ పోస్టర్ ను గురువారం శివాజీ పాలెం సవేరా ఫంక్షన్ హాల్లో ఆవిష్కరించి మాట్లాడారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థపాక కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈ నెల 14, 15 తేదీల్లో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ఘంటసాల సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 14 న ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, సినీ నిర్మాత, ఉపకార్ ట్రస్ట్ కంచర్ల అచ్యుత రావు, సినీ హీరో ఉపేంద్ర బాబు, 15 వ తేదీన పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్, హైకోర్టు న్యాయవాది ఎస్ కె మహంతి హాజరవుతారని వివరించారు. కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు జి. త్యాగరాజన్, వీరేంద్ర యాదవ్, పిన్నింటి ఆదిమూర్తి పాల్గొన్నారు.

## అలరించిన దేవీ సుస్వరాలు

**జగదాంబ, డిసెంబర్, 12, ప్రభాతవార్త**



దేవి సుస్వరాలు నీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఏ శ్రీదేవి నిర్వహణలో జరిగిన ఈ సంగీత విభావరిలో అలనాటి ఆణిముత్యాలను నగరానికి చెందిన గాయని గాయకులు వినిపించారు. హుషారైన యుగళగీతాలతో కళాకారులు తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ విభావరిలో గాయని గాయకులు అమ్మాజీ రావు, ఎన్ వి ఆర్ మూర్తి, సింగ్, సూర్య ప్రకాష్, జగన్మోహన్, అరుణకుమార్, పద్మనాభం, భాగ్యలక్ష్మి, మాధురి, మను, పావని, సుజాత ,రంజిత, రమణి, యాంకర్ లక్ష్మి స్వరూప, ఆక్వా కన్సల్టెంట్ జి త్యాగరాజు, లెఫ్టినెంట్ లోకేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## 15 సంవత్సరాలైనా పూర్తి కాని పెంటగ్రామ పంచాయతీ భవనం.



**పద్మనాభం, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

మండలంలో పెంటగ్రామంలో నిర్మించిన పంచాయతీ భవనం 15 సంవత్సరాలైనా ప్రభుత్వాలు, అధికారులు నిర్లక్ష్యం వల్ల పూర్తి కాలేదు. దీంతో పంచాయతీ కార్యాలయంను పూర్వం ఉన్న పాత భవనంలో నిర్వహించాల్సి వస్తంది. అయితే సుమారు 15 సంవత్సరాల క్రితం సుమారు 15 లక్షల రూపాయలతో ఈ భవన నిర్మాణంను తలపెట్టారు.ఆనాడు 80 శాతం పనులు పూర్తియ్యాయి.మిగిలిన పనులను పూర్తి చేయడానికి దశాబ్ద కాలం పట్టింది. ప్రభుత్వాలు,అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం ఈ భవనంకి శాపంగా మారిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ భవనం పశువుల దొడ్డుగా మారింది.ఈ భవనంను ఎందుకు పూర్తి చేయలేకపోయారని గ్రామ ప్రజలు అందరులో ప్రశ్నగా మిగిలిపోయింది. ఇప్పటికైనా ప్రస్తుత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ అసంపూర్తి పంచాయతీ భవనంను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నేడు శ్రీ మందిర్ కార్తీక మహా దీపం ప్రత్యక్ష ప్రసారం

**ఆరిలోవ, డిసెంబర్, 12, ప్రభాతవార్త**

చీకటిపై కాంతి యొక్క శాశ్వతమైన విజయాన్ని పురస్కరించుకుని, పవిత్రమైన కార్తీక మహా దీపం పండుగ సందర్భంగా శ్రీ మందిర్, శుక్రవారం, డిసెంబర్ 13, 2024న కార్తీక మహా దీపం లైవ్ దర్శన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆ మందిర్ ప్రతినిధి ప్రశాంత్ సచన్ తెలిపారు. స్పెషల్‌లో పాల్గొనేందుకు భక్తుల కోసం ఒక ప్రత్యేక కార్యక్రమంను తీసుకువచ్చిందన్నారు. పవిత్రమైన కార్తీక మహా దీపం తిథితో జరిగే ఈ పవిత్ర కార్యక్రమం అరుణాచల తీర్థ శివ పార్వతీ కళ్యాణం, మహా రుద్ర హోమంలను భక్తులు వర్చ్యువల్ గా దర్శించుకునేందుకు అనుమతిస్తుందన్నారు. తమిళనాడులోని తిరువణ్ణామలై పవిత్ర పట్టణం నుండి అరుణాచలేశ్వర దీపం ప్రత్యక్ష దర్శనం సైతం వర్చ్యువల్ గా చేసే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం అరుణాచలేశ్వర ఆలయంలో ముగుస్తుందని, ఇక్కడ పవిత్రమైన అరుణాచలం కొండపై మహా దీపం యొక్క గొప్ప కాంతి ప్రతి సంవత్సరం మిలియన్ల మంది భక్తులను ఆకర్షిస్తుందన్నారు. శివుని ప్రతిరూపమైన జ్యోతిర్లింగంగా (అగ్ని స్తంభం) గుర్తింపు పొందిన పవిత్ర క్షేత్రంలో జరిగే ఈ పండుగ, చీకటిపై కాంతి యొక్క విజయాన్ని ప్రతిబింబిస్తుందని, అంతర్గత ప్రకాశానికి , కర్మ చక్రం నుండి విముక్తికి మార్గాన్ని అందిస్తుందని చెప్పారు. శ్రీ మందిర్ యొక్క కార్యక్రమం, సంప్రదాయం మరియు సాంకేతికత నడుమ వారధిగా నిలుస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో చేరడానికి వీలు కల్పిస్తుంది. ప్రత్యక్ష దర్శనం స్పెషల్‌లో ప్రతికూలతను పోగొట్టి, శ్రేయస్సును ఆకర్షిస్తుందని విశ్వసించే మహా రుద్ర హోమం మరియు శాంతి , జ్ఞానం కోసం దైవిక ఆశీర్వాదాలను కోరే పవిత్రమైన ఆచారమైన అరుణాచల తీర్థ శివ పార్వతీ కళ్యాణం ఉన్నాయన్నారు.

## 3 వేలకు చేరుకున్న టీడీపీ సభ్యత్వాలు



అనకాపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

84వ డివిజన్‌లో తెలుగుదేశం సభ్యత్వం మూడు వేలకు చేరుతుందని 84వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీల బాబు తెలిపారు. కొండ కొప్పాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి మహిళలు ముందుకు వస్తున్నారని అన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి రెండు సంవత్సరా ల కాలంలో ప్రమాదంలో చనిపోయిన వారికి ఐదు లక్షల బీమా, సహజ మరణానికి పదివేల రూపా యలు విద్యా వైద్య రంగంలో సహకారం ఈ వివరాలు సభ్యులకు తెలియజేయడంతో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వచ్చి కుటుంబ సమేతంగా తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన మురళి, మాదంశెట్టి గణేష్, మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక సిహెచ్సిని సందర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్..

ఎలమంచిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మునగపాక గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ల్యాబ్ నిర్మించుటకు స్థల పరిశీలన చేశారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని రోగులను వైద్యం ఏ విధంగా అందుతుందో అడిగి తెలుసుకున్నారు. వైద్యులను ఆస్పత్రిలో గల సమస్యలను అడిగారు. ఆసుపత్రిలోని టాయిలెట్స్ ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, జనసేన టిడిపి మండల అధ్యక్షులు, టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు, సూరిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు అండగా ఉంటాం..





నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పాస్టర్ల సంక్షేమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో కృషి చేస్తామని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. నక్కపల్లి ఆత్మీయ ప్రార్ధన గోపురం వద్ద గురువారం జరిగిన మండల పాస్టర్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో కులాలకు మతాలకు అతీతంగా అన్నదమ్ముల వలె అందరం కలిసి మెలిసి ముందడుగు వేసే సంప్రదాయం ఉందని ఆ విధంగా ఎప్పుడు సహకారులుగా ఉంటామని చెప్పారు నక్కపల్లి మండలంలో పాస్టర్లకు ఏ సమస్యలు వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఏ సమస్య ఉన్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అనిత దృష్టికి తీసుకురావచ్చని ఆయన చెప్పారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన జీవితంలో తగ్గించుకొని బ్రతికే వారికి దేవుడు ఆశీర్వదించి ఇస్తాడని పది మందికి సేవ చేసుకునే అవకాశం దక్కిందని వెంకటేష్ అన్నారు. అనంతరం నాసా సంస్థల అధినేత నాసా సోనీవుడ్ మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో సేవలందిస్తున్న దైవ సేవకులకు అండగా ఉంటానని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసినప్పుడే నిజమైన క్రిస్మస్ అని వారికి అండగా నిలవాలని అన్నారు. మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్ష ప్రధాన ,కార్యదర్శులు మాసరాజు, ఐజాక్, కోశాధికారి రాజు, గౌరవ అధ్యక్షులు జాన్ డేవిడ్, ఉపాధ్యక్షులు యోహోషువ, ఆధ్వర్యంలో నక్కపల్లి ఉపసర్పంచ్ వీసం రాజు, హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ జాన్ తదితరులు చేతుల మీదుగా క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట మండలం సీనియర్ దైవజనులు చార్లెస్ పిన్ని, ఆత్మీయ ప్రార్థన గోపురం నిర్వాహకులు కోరాడ చంద్ర రావు, మండలం నలుమూలల నుంచి వచ్చిన దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడుగా బొడ్డు గోవిందరావు

మాకవరపాలెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గం వైయస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులుగా బొడ్డు గోవిందరావు నియామకం అయ్యారు. ఈ మేరకు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గోవిందరావు నియమించినట్లు ప్రకటించారు. మాకవరపాలెం మండలం చామంతిపురం పంచాయతీ సర్పంచ్‌గా మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు అత్యంత సన్నిహితుడుగా గోవింద రావుకు మంచి గుర్తింపు ఉంది. గతంలో నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా పనిచేసిన గోవిందరావు వైఎస్ఆర్సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ మంచి గుర్తింపు సంపా దించారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ ముఖ్య అనుచరుడుగా నమ్మకమైన వ్యక్తిగా ఉంటూ పార్టీలు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులుగా పార్టీలో మంచి గుర్తింపు సంపాదించిన గోవిందరావుకు పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షునిగా నియమించడం పట్ల గోవిందరావు సంతోషం వ్యక్తపరుస్తు న్నారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ తన పట్ల ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి శక్తి వచ్చిన లేకుండా పని చేస్తానని గోవిందరావు తెలిపారు.

## మండల పరిషత్ సమావేశం వాయిదా..



గొలుగొండ డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో మేరీ రోజ్ వెల్లడించారు. సమావేశం నిర్వ హించేందుకు ఎంపీటీసీలు ఎనిమిది మంది హాజరు కావలసి ఉండగా కేవలం ఐదుగురు మాత్రమే రావడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశానికి హాజరు కావలసిన ఎంపీటీసీలు కు బదులుగా సూపర్ ఎంపీటీసీలు హాజరవడంతో ఈ సమస్య తలెత్తుతుంది. ఇప్పటివరకు సూపర్ ఎంపీటీసీలు, సూపర్ సర్పంచులు హాజరు తోటే సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సమావేశానికి కేవలం ప్రజా ప్రతినిధులు మాత్రమే సమావేశంలో ఉండాలని సమావేశానికి ముందు తెలియజేయడంతో సూపర్‌లు సమావేశ మందిరం నుండి బయటకు వచ్చారు. రెండు గంటలకు మొదలవ్వాల్సిన సమావేశం మూడు దాటిన నలుగురు ఎంపీటీసీలే హాజరు కావడంతో సభ్యుల కోరిక మేరకు వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు. ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, డిప్యూటీ తాహశీల్దార్ చైన్లు, ఏవో వెంకట సత్యనారాయణ మూర్తితో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు మండల స్థాయి అధికారులు, వివిధ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మపేటలో వైద్య శిబిరం

గొలుగొండ, డిసెంబర్ 12, ప్రభాతవార్త



అమ్మపేట గ్రామంలో కొత్త మల్లంపేట విలేజ్ హెల్త్ క్లినిక్ ఆధ్వ ర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి తగు సూచనలతో పాటు మందులను కూడా అంద జేశారు. గ్రామంలో మొత్తం తిరిగి పరిశీలించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సిహెచ్ఓ బిజెవి ప్రసాద్ తెలిపారు. వీటిలో సాధారణ కేసులు 21 కాగా, ఎన్సీడీ కేసులు 51గా నమోదయ్యేయని ఆయన అన్నారు. జ్వరాలు నమోదు కాలేదన్నారు. ఎమ్ ఎల్ హెచ్ పి ఫకీరు నాయుడు, సిహెచ్ ఓ సత్యవతి, ఆశ వర్కర్లు, కుమారి, కృపావతి, కుమారి రోగులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి..



గొలుగొండ డిసెంబర్ 12, ప్రభాతవార్త

పట్టాదారులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని తాహశీల్దార్ శ్రీనివాస రావు అన్నారు. చోద్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సర్పంచ్ ఆదుపురెడ్డి గోపాల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలపై హక్కుదారులు తగిన ఆధారాలతో ఫిర్యాదులు చేస్తే పరిశీలిస్తామని అన్నారు. రికార్డుల్లో నమోదైన వివరాలు తేడాలు ఉంటే పరిశీలించి తగిన పరిష్కారం చూపుతామని వెల్లడించారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని రెవెన్యూ గ్రామాల్లోనూ సదస్సులు నిర్వహిస్తామని జనవరి 8 వరకు సదస్సులు కొనసాగు తాయి అన్నారు. రైతుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదపరెడ్డి ప్రభాకర్ రావు, డిప్యూటీ తహశీల్దార్ చైన్లు, మండల సర్వే సత్యనారాయణ, ఆర్ఐలు, విఆర్ఓ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అడిగేల స్వామి నాయుడు, దేవా శేషు, లగుడు వెంకటరమణ, మాకిరెడ్డి చెన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్య పశువుల పాకలు తొలగించాలి..

గొలుగొండ డిసెంబర్ 12, ప్రభాతవార్త



పప్పుశెట్టిపాలెం గ్రామంలో ఇళ్ల మధ్యలో ఉన్న పశువుల పాకలను తొలగించాలని సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి అధికారులను కోరారు. పశువుల పాకలతో పలు ఇబ్బందులు ఎదురవు తున్నాయని ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆమె అన్నారు. దోమల వ్యాప్తి అధికంగా ఉందని అపారశుధ్యంతో దుర్గంధం అధికమవుతుందన్నారు. పాకలను గ్రామం వెలుగుల ఏర్పాటు చేసుకొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కార్యదర్శి శ్యామ్ కుమార్‌ని వివరణ కోరగా ఇప్పటికే చెప్పడం జరిగిందని మాకు ప్రత్యామ్మాయం లేదని రైతులు చెబుతున్నారని ఆమె అన్నారు. పరిశీలించి మార్పు చేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతానన్నారు.



## స్త్రీ సాధికారతపై అవగాహన

నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నేషనల్ జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి డిగ్రీ కళాశాలలో స్త్రీ సాధికార శాఖ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. రిసోర్స్పర్సన్ కె.శైలజ మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగడం గల కారణాలు, వాటి ప్రభావాలు, చట్టాలు హెల్ప్ లైన్ గురించి వివరించారు. గృహహింస పని ప్రదేశంలో ఆడవాళ్లు ఎదుర్కొంటున్న లైంగికలు దాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం శివయ్య, వైస్ ప్రిన్సిపల్ డా.కె.శ్రీమన్నారాయణ, కన్వీనర్ డి.త్రివేణి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడమే సిఎస్ఆర్ లక్ష్యం

నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త




నక్కపల్లి మండలంలోని హేట్టిరో పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో సిఎస్ఆర్ నిధుల్లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా సంస్థ చైర్మన్, రాజ్యసభ సభ్యులు, డా.బండి పార్థసారధి రెడ్డి లక్ష్యమని హెట్టిరో వివిధ విభాగాలకు చెందిన జిఎంలు ఎస్.కుల్లయ్య రెడ్డి, ఎం. సుబ్బా రెడ్డిలతో పాటు ఎన్. రాజారెడ్డి, ఎంఎన్ వీర వెంకట సత్యనారాయణ రెడ్డిలు అన్నారు. సిఎస్ఆర్ నిధుల్లో భాగంగా 15 లక్షలు ఖర్చుతో మండలంలోని సిహెచ్ఎల్ పురం గ్రామంలో ఉన్న రామాలయం నుంచి ఎస్సీ కాలనీ వరకు డ్రైనేజీని నిర్మించేందుకు సంబంధించిన పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అనేకమైన గ్రామీణ ప్రాంతాలకు సిఎస్ఆర్ నిధులు ద్వారా రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంస్థ యాజమాన్యం ముందుకు వస్తుందని ప్రధానంగా విద్య వైద్యం రంగాలతో పాటు రహదారి నిర్మాణాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని దానికి ప్రధాన కారణం చైర్మన్, డా.బండి పార్థసారథి రెడ్డి అని అన్నారు. ఈ విధంగా చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి ముందు ఆలోచనతోనే అనేకమైన కార్యక్రమాలను చేపడుతూ వస్తున్నారని అన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ రావడమే కాకుండా ప్రత్యేక దృష్టితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. దీనితోపాటు త్రాగునీటికి పెద్దపీట వేయడం జరిగిందని, ఇప్పటికే అనేకమైన గ్రామాల్లో ఆరో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెప్పారు. ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంత ఉపయోగపడిందని అన్నారు. భవిష్యత్తులో మరికొన్ని ఆరో ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు పి.సత్యనారాయణ, గ్రామ పెద్దలు కర్రీ అప్పారావు, కే.బుజ్జి మాట్లాడుతూ సిహెచ్ఎల్ పురంలో ఇటువంటి గొప్ప కార్యక్రమానికి ముందుకొచ్చినందుకు వారి రుణం తీర్చుకోలేమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన వారిని గ్రామస్తులు ఎప్పుడు మర్చిపోరని అన్నారు. సిఎస్ఆర్ ప్రతినిధి సిహెచ్ శ్రీనివాస్ ఉన్నారు.

## చౌక డిపోల కేటాయింపుపై తీవ్ర వ్యతిరేకత

అనకాపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

చౌక డిపోల కేటాయింపు పై అధికారుల తీరుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. జిల్లాకి చెందిన చౌక ధరల దుకాణాలకు సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈనెల 26వ తేదీన వ్రాత పరీక్షలు ద్వారా దుకాణాలు ఎంపిక జరుగుచున్నది. ఇందులో భాగంగా అధికారులు వారికి నచ్చిన విధంగా ఇష్టారాజ్యంగా కులాల వారీగా దుకాణాల కేటాయించడం వివాదానికి ఆజ్యం పోసింది. అనకాపల్లి గవరపాలెం కి చెందిన రెండు దుకాణాలు 29 , 32. గత 70 సంవత్సరాలుగా గవర కులానికి చెందిన వారు నిర్వహిస్తున్నారు. ఎపుడూ ఎటువంటి వివాదాలు చోటుచేసుకోలేదు. ఇపుడు దుకాణాల విషయంలో అధికారులు ప్రభుత్వ నిబంధనలు అంటూ ప్రజా ప్రతినిధులను కానీ స్థానిక నాయకులను కానీ సంప్రదించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వారికి నచ్చినట్లుగా కులాలు మార్చి ఏక పక్షంగా కేటాయింపులు జరిపారని ఆరోపిస్తున్నారు. విడ్డూరం ఏమిటంటే ఇందులో ఒకదుకాణం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీమంత్రి దాడి వీరభద్రరావు, మరొక దుకాణం పరిధిలో ప్రస్తుత గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ఉండడం విశేషం. అధికారులు ఏ నాయకుని ప్రమేయం తీసుకోకుండా వాళ్లకు ఇష్టం వచ్చినట్లుగా కేటాయింపులు చేయడం వలన తీవ్ర వ్యతిరేకత వస్తుందని, జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రేపు అన్నదాతకు అండగా వైసీపీ కార్యక్రమం..

నర్సీపట్నం, నవంబర్ 12,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. ఈ నెల 13న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు నిర్వహించే అన్నదాతకు అండగా వైసీపీ కార్యక్రమ పోస్టర్లను గురువారం క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.20వేలు ఇస్తామని చంద్రబాబు చెప్పారని, కానీ ఇప్పటికీ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. దీనికి నిరసనగా రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలెక్టర్కు వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.నర్సీపట్నం నుంచి వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని చెప్పారు.



## ఏపీ ఎంఎస్ఐడిసి చైర్మన్‌ని కలిసిన బోడపాటి

నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ని విజయవాడ మంగళగిరిలో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా గురువారం రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు ఆయన సత్కరించారు.



మండల పాస్టర్ల ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలకు హాజరైన నాసా సంస్థల అధినేత సోనీ వుడ్, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశులకు స్వాగతం పలుకుతున్న ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాసారాజు, ఐజాక్, సిహెచ్ఎల్ పురం రాజు లు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)




## భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ముందస్తు పరిశీలన ఉండాలి..

నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త




భూములు రిజిస్ట్రేషన్ కొచ్చేటప్పుడు అన్ని వివరాలు అందుకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది పరిశీలన చేసుకొని ఇరువర్గాలు రిజిస్ట్రేషన్లకు సిద్ధపడాలని నక్కపల్లి సబ్ రిజిస్టర్ చెన్న నరసింహమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా సిహెచ్ఎల్ పురం రెవెన్యూ పరిధిలో గురువారం తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లు చేసుకునేటప్పుడు అందుకు సంబంధించిన రికార్డులు పరిశీలనతోపాటు 22( ఏ) రిజిస్టర్ కూడా పరిశీలన చేయాలని సూచించారు. ముందుగా ఆ సర్వే నెంబర్‌కు సంబంధించిన భూమి హద్దులు సక్రమ ఉన్నాయా లేదా ఏమైనా వివాదాలు ఉన్నాయా ఆన్లైన్లో ఉందా లేదా పాస్ బుక్ పొందారా లేదా అనేది చూసుకుంటే మంచిదని అన్నారు. ఇవన్నీ పరిశీలన చేసుకుని వచ్చినప్పుడు అనుకున్న సమయంలో అనుకున్న రీతిలో రిజిస్ట్రేషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇప్పటికే నక్కపల్లి మండలంలో గ్రామాల వారీగా ఉన్న ప్రభుత్వ ధర అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇదే కాకుండా మిగతా రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఒక రోజు ముందు సబ రిజిస్టర్ కార్యాలయంలో సంప్రదించి అందుకు సంబంధించిన వివరాలు తెలుసుకొని రెండో రోజు వాటిని పరిశీలన చేసుకొని రిజిస్ట్రేషన్ సిద్ధమైతే ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆయన చెప్పారు. ఈ సదస్సులో సర్వే సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు, ఆ జానకయ్యపేట సర్పంచ్ కురుందాసు సింహాచలం, సర్పంచ్ కర్రి రాజబాబు, ఎంపిటిసి భర్త సత్యనారాయణ, వీఆర్వో తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో రైతు సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు కీలకం..

పాయకరావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు చాలా కీలకం కాగలవని స్థానిక తహసిల్దార్ గంది సత్య నారాయణ అన్నారు. మండలంలోని మా సాహెబ్ పేట సచివాలయంలో సర్పంచ్ గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నందున గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి అందిన ప్రతి ఒక్క ఆర్జీ పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. మాసాహెబ్ పేటలో నిర్వహించిన సదస్సులో రెవెన్యూ విభాగానికి సంబం ధించి గ్రామస్తుల నుంచి 9 వరకు ఆర్జీలు అందినట్లు తెలిపారు. ఇందులో అధికంగా రేషన్ కార్డులు, పెన్షన్లు,భూముల రీసర్వే,సరిహద్దుల నిర్ధారణ,పట్టాదారి పాస్ పుస్తకాల మంజూరు తదితర సమస్యలపై గ్రామస్తుల నుంచి ఆర్జీలు అందినట్లు తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి కే నరేష్, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఎల్ రాజేంద్ర ప్రసాద రావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రినాధరావు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు,వీఆర్వో ఆర్ వరహాల రావు సహా రెవెన్యూ, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర రైతు సహకార సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ..

నర్సీపట్నం, నవంబర్ 12,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం సమగ్ర రైతు సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి పద్మావతి హాజరయ్యారు. స్పీకర్ రిబ్బన్ కట్ చేసి ఇఫ్కో సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమగ్ర రైతు సహకార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల కోసం రూ.లక్ష విరాళాన్ని స్పీకర్కి అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, ఏ కార్యక్రమమైనా పూర్తిగా పారదర్శకతతో నిర్వహించాలనే సూచనలు చేశారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర, అనకాపల్లి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. వెంకట్, కౌన్సిలర్ రాజుల నాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజన్న వీర సూర్యచంద్ర, మండల ఎగ్జిక్యూటివ్ బొడ్డు సభ్యులు శివ, రెడ్డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో కాకపోతే వచ్చిన వినతలు సకాలంలో పరిష్కరిస్తాం..





నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ గ్రామాల వారిగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో వచ్చిన వివిధ ఫిర్యాదులను 15 రోజుల్లోగా పరిష్కరించేందుకు యంత్రాంగం అంతా సిద్ధంగా ఉందని ఆర్డీవో వివి రమణ చెప్పారు. రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తీరు రైతుల్లో వస్తున్న తదితర అంశాలపై పరిశీలించేందుకు గురువారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఇప్పటివరకు రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులు వివరాలను తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎటువంటి ఫిర్యాదులు అందుతున్నాయి వాటిని ఎంత మేరకు పరిశీలించగలం అనేది తాసిల్దార్ తో పాటు ఉప తాసిల్దార్‌లు అన్నాజీరావు, నారాయణరావులతోపాటు పలువురు రెవెన్యూ సిబ్బందితో మాట్లాడారు వారికి పలు సూచనలు చేశారు. అన్ని ఆన్లైన్ చేయమని ఆదేశించారు. ఈ మేరకు గురువారం మండలంలోని సిహెచ్ఎల్ పురంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ నరసింహుమూర్తి రెవిన్యూ సదస్సుల తాలూకా వివరాలను గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో ఉన్న రెవిన్యూ పరమైన సమస్యలపై సర్పంచులు కురందాసు సింహాచలం, కర్రి రాజబాబు, ఎంపీటీసీ సత్యనారాయణ తదితరులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో సర్వే సత్తిబాబు, వీఆర్వో, ఆర్ఐ కన్నబాబు తదితరులు ఉన్నారు.

## అనంతలక్ష్మికి ఘన నివాళులు..

నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



ప్రముఖ వ్యాపారవేత్త కక్కిరాల అప్పారావు సతీమణి కక్కిరాల అనంతలక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి అప్పారావుతోపాటు కుమారుడు సురేష్, కుటుంబ సభ్యులు కట్టమూరు గోపాల్, కిషోర్, కక్కిరాల సతీష్‌లు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో ఆమె పేదలకు చేసిన అనేకమైన సేవ కార్యక్రమాల విషయమై గుర్తు చేసుకున్నారు. ఆ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కొనసాగించాలని కుటుంబ సభ్యులు కక్కిరాల సురేష్ నివాళులర్పించిన సందర్భంగా తెలిపారు. ఆమెకు నివాళులర్పించిన వారిలో కొత్త సందీప్, కొత్త శ్రీను, నున్న కాశీ విశ్వనాథ్ ,పచ్చిపులుసు రమేష్, నున్న వాసు, మామిడి తాతాజీ, కొత్త భగవాన్ లతోపాటు కక్కిరాల నానాజీ, సీనియర్ పాత్రికేయులు దేవరపు వెంకటరమణ తదితరులు ఉన్నారు.



## కరాటే మాస్టర్ జగన్ మృతి

చింతపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలానికి సుపరిచితుడైన ప్రసిద్ధ కరాటే మాస్టర్ జగన్ గురువారం మరణించారు. చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు, పాడేరు, పెదబయలు, అరకు వేలి తదితర మండలాల్లో ఉన్నటువంటి పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆయన స్వీయ రక్షణలో తర్ఫీదును ఇచ్చేవారు. 2009 నుంచి సుమారుగా 600 నుంచి 700 మంది విద్యార్థిని విద్యార్థులకు ఆయన స్వీయ రక్షణలో(కరాటే)లో శిక్షణను అందించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం తుది శ్వాసను విడిచారు. మృదుస్వభావి, అందరినీ కలుపుకొని పోయే జగన్ మృతి చెందడంపై స్థానికులు విస్మయం చెందారు. ఈయన మృతి పట్ల స్థానిక పత్రికా విలేకరులు, మరియు స్థానికులు, విద్యార్థిని విద్యార్థులు జగన్ కుటుంబానికి ఓదార్పుని తెలియజేశారు. జగన్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించారు.

## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన..



పాడేరు,డిసెంబర్12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రజా దర్బార్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు విశేషా స్పందన వచ్చింది ఈ సందర్భంగా వివిధ గ్రామాలనుంచి గిరిజనులు వారి వారి సమస్యలపై రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. పెదబయలు మండలం గోమంగి పంచాయతీ కుమ్మరివీధి గ్రామంలో సీసీ రోడ్డు, గోమంగి గ్రామంలో మెయిన్ రోడ్డుకు అనుకుని 1కిలోమీటర్ బీటి రోడ్డు, గోమంగి హాస్పిటల్‌పై నుండి కరుగొండ వరకు మూడు కిలోమీటర్లు బీటి రోడ్డు మంజూరు చేయాలనీ అలాగే డుంబ్రిగుడ మండలం కించుమండ పంచాయతీ కుసుమవలస, చింతపల్లి మండలం తమ్మెంగుల పంచాయతీ కె.ఎస్ దుర్గం గ్రామంలో విద్యార్థులు చదువుకుంటున్నారని స్కూల్ భవనం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని స్కూల్ భవనం మంజూరు చేయాలనీ కోరారు. రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనకు వచ్చిన సమస్యల వినతులను సంబందిత అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించాడనికి కృషి చేస్తానని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జీసీసీ చైర్మన్ శెట్టిలక్ష్మణుడు, డైరెక్టర్ బొర్రా నాగరాజు, ప్రసాద్, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, శోభకోట సర్పంచ్ పలాసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తమర్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు సమిరెడ్డి నాగబ్బాయి, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, అడ్డుమండ ఎంపీటీసీ శెట్టి మహేష్, గూడ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్ మాజీ సర్పంచులు జంప్రంగి దేముడు, పెల్లమల రామలింగం, కొర్ర వాసుదేవరావు, మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెగెల సుందర్ క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, కిముడు మహేశ్వరీ, హుకుంపేట బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంజాయి గంగరాజు, టీడీపీ నాయకులు మేఘరాజు,వెంకట్ మురళి సాగర్,రవీంద్ర, రాజు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చట్రాపల్లి బాధితులకు దుప్పట్లు పంపిణీ




గూడెంకొత్తవీధి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

చట్రాపల్లి వరద బాధితులకు మోడల్ కాలనీ నిర్మాణం చేపట్టడం హామీలకే పరిమితమైందని నేటికీ మోడల్ కాలనీ నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోలేదని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్ ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు.గురువారం వరద ప్రభావిత ప్రాంతమైన చట్రాపల్లి గ్రామాన్ని గిరిజన సంఘం నాయకులు సందర్శించి శారద ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 40 మంది బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చట్రాపల్లిలో కొండచరియలు విరిగిపడి విపత్తు సంభవించి నెలలు గడుస్తున్న అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. మోడల్ కాలనీ నిర్మాణం చేపడతామని ఆగమేఘాల మీద హామీ ఇచ్చిన అధికారులు నేటికీ కాలనీ నిర్మాణాన్ని ప్రారంభించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతాలలో ప్రమాదం సంభవిస్తే తక్షణమే సాయం అందించి కుటుంబాన్ని ఆదుకునేందుకు సిద్ధమయ్యే ప్రభుత్వం ఆదివాసి గిరిజన ప్రాంతంలో ఇంత ఘోర విపత్తు సంభవించిన తూతూ మంత్రంగా వ్యవహరించి చేతులు దులుపుకోవడం న్యాయమేనా అంటూ ప్రశ్నించారు.ప్రజలందరికీ సమానంగా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గాని అధికారులు గాని స్పందించకపోతే మోడల్ కాలనీ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. గాలికొండ ఎంపిటీసి అపురూప బుజ్జిబాబు, గాలి కొండ మాజీ సర్పంచ్ గెమ్మెలి మల్లేశ్వరి,గడుతూరి సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మేడూరు గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభం

చింతపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని లోతుగడ్డ పంచాయతీ మేడూరు గ్రామంలో, లోతు గడ్డ పంచాయతీ సర్పంచ్ చింత ర్ల సునీల్ సిసి రోడ్ల నిర్మాణాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జిఎస్ నిధుల నుండి ఆరు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, మంచినీటి బోర్లు వంటివి వేయించడం వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు కార్యరూపం ఇస్తున్నామన్నారు. వైస్ సర్పంచ్ ప్రసాదు రావు, వార్డు మెంబర్లు నీలమ్మ, లూథె, జనసేన నాయకులు వంతల రాజన్న కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..

పాడేరు,డిసెంబర్12,ప్రభాతవార్త



గత ఐదవ ఏడు రోజుల నుండి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, లెక్చరర్లు తమను ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుండి కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చాలని చేయాలని చేస్తున్న రిలే దీక్షలకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసి సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. రిలే దీక్ష శిబిరాన్ని సందర్శించి వారి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, అసో సియేట్ అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఔట్ సోర్సింగ్ చేస్తున్న డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి, మెగా డీఎస్సీలో రిక్రూట్మెంట్ నుండి ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్న 1402 పోస్టులను మినహాయించాలని, గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు లెక్చరర్లను కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చాలని, జీ.ఓ.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసిన తరువాత ప్రాంతంలో స్పెషల్ డీఎస్సీ ప్రకటన ఇచ్చి ఆదివాసీ లకు పక్షపాతిగా ప్రభుత్వం నిలబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీ ను నిలబెట్టుకోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల ఏ.ఎస్.ఆర్ జిల్లా అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, సిపిఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు మాసాడ ఈశ్వరరావు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.



## 13 నుండి రెవెన్యూ సదస్సులు..

అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో ఈనెల 13వ తేదీ నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు జరగనున్నట్లు ఎమ్మార్వో ఎంవివి ప్రసాద్ తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అరకులోయ మండలంలో ఈనెల 13వ తేదీ నుండి వచ్చే నెల 19వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని అన్నారు. అధికారులు రెండు బృందాలుగా రెవెన్యూ గ్రామాల్లో పర్యటించి సదస్సులు నిర్వహిస్తారని, రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. ఈ రెవెన్యూ సదస్సులో మ్యూటేషాన్, కరెక్షన్స్, భూ స్వభావం మార్పు, "0" విస్తీర్ణం సవరణ కొరకు, ఎస్ ఎల్ ఆర్, వేర్లాండ్‌లో విస్తీర్ణం మధ్య తేడాలు సవరణ కొరకు, ఎల్ఐపి ఎన్ తొలిగించుట, ఎల్ పి ఎం యాడ్ చేయుట జాయింట్ ఎల్‌పి ఎం., ల్యాండ్ గ్రాబింగ్, భూ ఆక్రమణలు, 221 రిజిస్టర్ నుండి తొలిగింపులు, పట్టాలు పొంది 19 లు రాకపోవడము, రెవిన్యూ ఏతర సమస్యలు, ఖాతా లలో ఆధార్ నెం. మొబైల్ నెం సవరణ కొరకు తదితర సమస్యలు పరిష్కరించబడతాయని ఎమ్మార్వో తెలియజేశారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్12ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం నుంచి రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నామని ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్ తెలిపారు మండల వాప్తంగా రెవెన్యూ గ్రామాల పరిధితోపాటు పంచాయతీ కేంద్రాల్లో రెండు పూటల సదస్సులను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మ్యూటేషన్, చేర్పులు, మార్పులు, విస్తీరణ సవరణతోపాటు భూ ఆక్రమణలపై ఆర్జీలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. దీన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

## గిరిజనులకు అండగా... మనం సొసైటీ ఉండగా.,



చింతపల్లి /గూడెంకొత్తవీధి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం భీమవరం గ్రామంలో నివసిస్తున్న వృద్ధులకు మనం సేవా సొసైటీ సభ్యులు గురువారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనం సేవ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సొసైటీ ఆధ్వర్యంలో అనేకమంది నిరుపేదలైన గిరిజనులకు నిత్యవసర వస్తువులు, అన్నదానం, వస్త్ర దానం, అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారు తెలిపారు ఇటువంటి మంచి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సేవా దృక్పథం కలిగి నిరుపేదలకు సేవ చేసే గుణం ఉన్నవారు తమతో కలిసి ఈ కార్యక్రమంలో పాలు పంపు పొందవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం సేవా సొసైటీ సభ్యులు పెదిరెడ్ల గౌతం, నరేంద్ర మహర్షి, జస్వంత్, సతీష్, సభ్యులు పాల్గొన్నారు.

### పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీ నిధులు దుర్వినియోగంపై

## ప్రజాక్షేత్రంలో బహిరంగ విచారణ చేపట్టాలి

పాడేరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయితీ అభివృద్ధి నిమిత్తం 2023-2024 సంవత్సరంలో మంజూరైన 6, 63,129 రూపాయలు, 2024-,2025 సంవత్సరంలో మంజూరైన నిధులు 15 లక్షల 99 వేల 261 రూపాయలు మొత్తం సొమ్ము 22 లక్షల 6261 రూపాయలు దుర్వినియోగం జరిగిందని దీనిపై ,స్థానిక ఎంపీడీవో ఎల్. పూర్ణయ్య కి నిధులపై క్షేత్రస్థాయిలో ప్రజా క్షేత్రంలో బహిరంగ విచారణ జరిపి పంచాయతీ అభివృద్ధి నిధులు నీగ్గు తేల్చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బొండా సన్ని బాబు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బొండా సన్ని బాబు మాట్లాడుతూ లక్ష్మీపేట పంచాయతీలో పంచాయతీ అభివృద్ధి నిధులు 22 లక్షల 62,261 రూపాయలు అవినీతి జరిగిందని మేమూ భావిస్తున్నాం ఈ నిధులు దుర్వినియోగంపై లక్ష్మీపేట పంచాయితీ 14 గ్రామాల్లో సిపిఎం పార్టీ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పంచాయతీ అభివృద్ధికి సంబంధించినటువంటి పనులను పరిశీలించగా ఏ గ్రామంలో కూడా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు వీధిలైట్లు వేసిన దాఖలు లేదని అయినప్పటికీ మొత్తం పంచాయతీ నిధులతో వీధిలైట్లు వేసినట్టు నిధులు సర్పంచు ఎకౌంట్లోనే జమ చేసుకొని ఉన్నారని ఆయన ఆరోపించారు. అలాగే పారిశుద్ధ్యం సంబంధించి బ్లీచింగ్ కానీ శానిటేషన్ కానీ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు మెటీరియల్ కానీ ఏ ఒక్కటి కొనుగోలు చేయకుండా నిధులు పక్కదారి మళ్ళించి ఉన్నారని పంచాయితీలో ఏ పని చేయని లక్కే కృష్ణారావు (సర్పంచ్ తమ్ముడు) పేరుతో రెండు దఫాలుగా పారిశుధ్య కార్మికుడిగా పని చేసినట్టు మొత్తం సుమారుగా ఒక లక్షా ఎనిమిది వేలు రూపాయలు డబ్బుల్ని డ్రా చేసి ఉన్నారనీ సన్నిబాబు ఆరోపించారు. పంచాయతీలో క్లాత్ మిత్రగా పనిచేస్తున్న వంతల గోపాల్ రావు కి మాత్రం ఒక్క మూడు నెలల గౌరవ వేతనం 18 వేల రూపాయలు మాత్రమే ఇచ్చి ఉన్నారని ఏ గ్రామంలో కూడా మౌలిక సదుపాయాలు మంచినీరు సౌకర్యం కల్పించకుండానే మంచినీటి సౌకర్య కల్పించినట్టు నిధులు డ్రా చేసి ఉన్నారనీ కావున పంచాయతీ నిధులు పూర్తిస్థాయిగా అవినీతి జరిగిందని భావిస్తున్నామని సన్నిబాబు అన్నారు వీటిపై పంచాయితీ ప్రజాక్షేత్రంలో బహిరంగ విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ మున్నూరు, పంచాయతీ సర్పంచ్ లక్కే అశోక్ కుమార్ లపై క్రిమినల్ చర్యలు తీసుకుని చెక్కు పవర్ రద్దు చేసి అవినీతి జరిగిన సొమ్మును వెంటనే రికవరీ చేసి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు చేయాలని ప్రభుత్వానికి అధికారులకు సన్నిబాబు డిమాండ్ చేశారు.లేనియెడల లక్ష్మి పేట పంచాయతీ ప్రజలతో స్థానిక ఎం,పీ,డీ,వో, ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి అధికారులను హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన్ ధర్మానపడాల్ ,సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొండా గంగాధరం,జంపరంగి, సునీల్ కుమార్, పసుపుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ఆకలి కేకలు - జీతాలు లేక అవస్థలు



గూడెంకొత్తవీధి,డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలో సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల సిబ్బందికి ఆకలి కేకలు తప్పడం లేదు.గత రెండు నెలలుగా జీతభత్యాలు లేక కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండలంలో అన్ని సచివాలయాల సిబ్బంది ఆవేదన వ్యక్తం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం తమ రెండు నెలల జీతభత్యాలను తక్షణమే విడుదల చేయాలంటూ మండల పరిషత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అధికారుల లోపంతో వారి నిర్లక్ష్యంతో సక్రమంగా రోజువారి విధులు నిర్వహిస్తున్న తమకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేల అధికారులు వ్యవహరించడంపై వాపోయారు. తమ జీతభత్యాల విషయమై డిడిఓ సెక్రటరీలను సంప్రదిస్తే సాంకేతిక లోపమని సాకు చెబుతున్నారని ప్రభుత్వం నిర్దేశించిన పనులను, సర్వేలను,పెన్షన్ల పంపిణీలను సకాలంలో పూర్తి చేస్తున్నామని తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్న తమకు జీతభత్యాల ఆలస్యంతో కుటుంబ పోషణకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.అవసరాల నిమిత్తం బ్యాంకులలో రుణాలు తీసుకొని సమయానికి చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారుల నుండి ఒత్తిడికి గురికావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రోజువారి విధులకు హాజరవ్వడానికి కనీస ఇంధన ఖర్చులకు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇదే పరిస్థితి కొనసాగితే విధులకుహాజరయ్యేందుకు ఇబ్బందులు తప్పమన్నారు. పై విషయాలను పరిగణంలోకి తీసుకొని మా ఆర్థికపరమైన ఇబ్బందులపై తక్షణమే స్పందిస్తూ త్వరితగతిన జీతాలు చెల్లించాలని కోరారు.

## గంజాయి నిందితులను చూపిస్తున్న పోలీసులు

కొయ్యూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో గురువారం రెండు గంజాయి కేసులు నమోదయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి కేసులో 13 కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసుకున్నట్టు, అలాగే రెండో కేసులో 202 కిలోల గంజాయి, రెండు మోటార్‌సైకిళ్లు, అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్టు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. కాగా మొదటి కేసులో రొంపుల గ్రామం నుండి రౌతులపూడికి తరలిస్తున్న గంజాయి బంగారమ్మపేట వద్ద పట్టుబడినట్టు, రెండవ కేసులో పెదవలస నుండి ఏలేశ్వరం గంజాయిని తరలిస్తుండగా కాకరపాడు గ్రామంలో పట్టుబడినట్టు ఆయన వివరించారు.



## గిరిజన గ్రామాలకు వరాలు..

పాడేరు,డిసెంబరు12,ప్రభాతవార్త

రహదారుల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. గిరిజన గ్రామా లకు రోడ్లు, వంతెనలు నిర్మిస్తామని వరాలు ఇచ్చారు. మారుమూల గ్రామాల్లో గురువారం సుడిగాలి పర్యటన చేసారు. గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రూ.1400 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గిన్నెల కోట హైలెవెల్ వంతెనను పరిశీలించారు. వచ్చే సంక్రాంతి నాటికి వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు అదనపు నిధులు మంజూరు చేస్తామన్నారు. తమలం, కొరజంగి, కంచురాయి, మెట్లగూడ గ్రామస్తులు గత ఎన్నికలలో ఓటు వేయమని చెప్పడంతో రోడ్లు వేస్తామంటే ఓటు వేస్తామని చెప్పడంతో వారందరూ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఆయా గ్రామాకలు రోడ్లు వేస్తామని ఇచ్చన హామీ మేరకు రోడ్లు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చట్రకాయ పుట్టు నుండి గండలం గ్రామానికి రోడ్డు నిర్మిస్తామన్నారు. తమలం గ్రామం వద్ద 18 మీటర్ల కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనులు పంపించాలని చెప్పారు. తమలం ఎంపిపి పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. సరిపోకపోతే ఉపాధ్యాయుడు షేక్ హజారుద్దీన్‌ను పి.ఓ అభినందించారు. గ్రామస్తులు ఎపిపి పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డి.ఇ. ధృవ కుమార్, ఎఇఇ రాము, జామిగుడ సర్పంచ్ వెంకటరావు, గిన్నెల కోట ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికలలో భాగస్వాములౌదం

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో సాగునీరు పొదుపుతో పాటు వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెదేపా మండల అధ్యక్షుడు తడుము సుబ్బారావు పిలుపునిచ్చారు. మండలంలోని గుంటగన్నెల, కొర్రాయి పంచాయతీ కేంద్రాల్లో సాగునీటి సంఘాల ఎన్నికల బలోపేతానికి ప్రచారాన్ని నిర్వహించారు. సాగునీరు పొదుపుతోనే భవిష్యత్తు తరాల పంటలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలకు ఊతమిచ్చిందన్నారు. గ్రామస్థాయిలో చెరువులు, రిజర్వాయర్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సాగునీటి ఎన్నికల్లో సంఘాలన బలోపేతం చేసి తద్వారా వ్యవసాయ అభివృదిద్ధికి పూనుకోవాలని ఆయన ఆకాక్షించారు గుంటగన్నెల, కొర్రాయి సర్పంచులు మోతిలాస్, కొములు,చ కూటమి శ్రేణులు దన్నెరావు, చినగెన్ను, భాష్కరరావు, విశ్వనాథం, పరశురాం, దాసు, హరి పాల్గొన్నారు.






## నేటి నుండి రెవెన్యూ సదస్సులు

పాడేరు,డిసెంబరు12, ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీ నుండి జనవరి 10 వతేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నా మని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని 22 మండలాల్లో 2969 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామ సభలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. భూ సమస్యలు, మ్యుటేషన్లు, ఇతర రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. డివిజన్ స్థాయిలోను, జిల్లా స్థాయిలోను బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో స్వీకరించిన ఫిర్యాదులను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. తాహాశీల్దారులు, మండల సర్వేయర్లు, వి.ఆర్.ఓలు ఆర్.ఐ.లు ఇతర రెవెన్యూ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు రెవెన్యూ సదస్సులకు హాజరు కావాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు రెవెన్యూ సదస్సులలో పాల్గొంటారని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు మండల ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. డివిజన్ స్థాయిలో సబ్కలెక్టరు నియమించడం జరిగిందన్నారు. మొత్తం రెవెన్యూ సదస్సులను జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. మ్యుటేషన్లకు ఎటువంటి ఫీజులు, డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులకు హాజరై భూ సమస్యలను పరిష్కరించు కోవాలని కోరారు.

## నేటి నుండి మండలంలో రెవెన్యూ సదస్సులు



కొయ్యూరు, డిసెంబర్12, ప్రభాతవార్త

ఈనెల 13 నుండి జనవరి 11 వరకు మండలంలో పంచాయతీల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు కొయ్యూరు తహసిల్దార్ ఎస్ఎల్‌వి ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 13న రాజేంద్రపాలెం, 16న కొయ్యూరు, 17న మంప, 18న రేవళ్లు, 19న మర్రివాడ, 20న చీడిపాలెం, 23న ఎం. మాకవరం, 21న రావణా పల్లి, 24న అంతాడ, 25న బంగారం పేట -2, 26న బట్టపనుకుల, నడింపాలెం, 27న నడిం పాలెం, 27న పెద మాకవరం, నడింపాలెం, 30న శరభన్నపాలెం -1, 31న వెలగలపాలెం, జనవరి2న డౌనూరు, 3న మూలపేట, డౌనూరు, 4న చిట్టింపాడు, 5న కొమ్మిక, కంటారం, 6న బాలారం, బకులూరు, 7న ఆడాకుల, 8న కినపర్తి, కొండ గోకిరి, రత్నంపేట, 9న ఎం. భీమవరం, 10న యు. చీడిపాలెం, 11న బూదరాళ్ల సచివాలయాల పరిధిలోని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తాసిల్దార్ వివరించారు. గ్రామాలలో ఉన్న భూసమస్యలను పరిష్కరించుకునే దిశగా ఈ సదస్సులను సద్వినియోగపరుచుకోవాలని తహశీల్దార్ సూచించారు.

## శ్రీరామనామ లేఖన మహాయజ్ఞం

పాడేరు, డిసెంబర్12, ప్రభాతవార్త



శ్రీ మహవిష్ణువుకు ఏంతో ప్రీతికరమైన ఈ మార్గశిర మాసం పురస్కరించుకొని సకలశుభములనిచ్చు శ్రీ రామ నామ లేఖన మహ యజ్ఞం మన సుంద్రుపుట్టు రామాలయం దేవాలయంలో ప్రారంభించడం జరిగిందని నిర్వాహకులు కోడా కోటిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 శ్రీరామ నామములు కార్డులు దేవాలయంలో 40 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. దేవాలయంలో కుర్చుని భక్తి శ్రద్ధాలతో శ్రీరామ నామములను వ్రాసి స్వామి వారి కృపకు అందించడం జరిగిందని అన్నారు. 108 శ్రీరామ నామములు కార్డులు అయోధ్యలోని శ్రీ బాల రాముని మందిరంలో సమర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోవిద్యార్థులు భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కారు దగ్ధం కేసులో వీడిన మిస్టరీ..



చింతూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

చింతూరు మండలం సర్వేల గ్రామము వద్ద జాతీయ రహదారి 30 పై ఈ నెల 10న కారు దగ్ధమైన ఘటనలో కేసు యొక్క మిస్టరీని చింతూరు పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా గురువారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. కలప అక్రమ రవాణా నే కారు దగ్ధానికి దారి చేసిందని ఆయన స్పష్టం చేశారు. చింతూరు మండలంలోని వంక గూడెం గ్రామానికి చెందిన సోడే నాగయ్య వద్ద టేకు మొద్దులను కొని భద్రాచలానికి అక్రమంగా తరలిస్తున్నారని, ఈ నేపథ్యంలోనే సర్వేల వద్ద జాతీయ రహదారి పైకి వచ్చి, సర్వేల వద్ద కారును నిలుపుదల చేసి సిగరెట్ తాగే క్రమంలో , కారులో ఉన్న పెట్రోల్ బాటిల్లు లీకు కావడంతో మంటలు చెలరేగాయని, కారు మొత్తం కాలిపోవడంతో అక్కడ నుంచి నిందితులు పారిపోయినట్టు, ఆయన తెలిపారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఈ ఘటన మావోయిస్టులు చేసినట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగిందని, కారు దగ్ధమైన ఘటనలో మావోయిస్టులకు ఎటువంటి సంబంధం లేదని, కలప అక్రమ రావాణా విషయం బయట పడుతుందన్న భయంతో నిందితులు పారిపోయినట్టు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నెల్లిపాక గ్రామానికి చెందిన గుంటుపల్లి మనోజ్, చెక్కా గణేష్, సోడే నాగయ్య లను అరెస్టు చేసినట్టు ఏఎస్పీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో చింతూరు ఏఎస్పీ తో పాటు చింతూరు సిఐ దుర్గాప్రసాద్ ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

## వి.మాడుగుల బస్టాండ్ వినియోగంలోకి తీసుకురావాలి..

అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త



వడ్డాది మాడుగుల గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకు రావాలని ఆ గ్రామ జనసేన పార్టీ నాయకులు రొబ్బ మహేష్, బిజెపి సీనియర్ నాయకుడుతో కలిసి ఆర్టీసీ విజయనగరం రీజినల్ జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొర కు వినతి పత్రం అందించి కోరారు. గత 25 ఏళ్ల క్రితం వడ్డాది మాడుగులలో ఏడున్నర ఎకరాల స్థలంలో ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మించారని, అయితే అక్కడికి బస్సులు వెళ్లి వచ్చేందుకు మార్గం అనుకూలంగా లేకపోవడంతో బస్టాండ్‌ను వినియోగిం చడం మానేశారని నాయకులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్ను దొర ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కాగా చైర్మన్ చొరవతో త్వరలోనే వడ్డాది మాడుగుల ఆర్టీసీ బస్టాండ్ వినియోగంలోకి రానుంది.

## డిసెంబర్ 13 నుంచి జనవరి 7 వరకు రెవెన్యూ సదస్సులు

చింతూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఏ పరిధి లోని నాలుగు మండలాల్లో డిసెంబర్ 13 నుంచి జనవరి 7వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వభారత్ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు మండలాల పరిధిలో రెవెన్యూ సమస్యలు ఉన్న ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, తాసిల్దార్ విఆర్వో, సర్వేయర్ తదితర అధికారులు రెవిన్యూ కార్యాలయంలో అందుబాటులో ఉండి ఫిర్యాదులను స్వీకరించి వారికి రసీదు ఇవ్వాలని, తక్షణం ఫిర్యాదులను పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పష్టం చేశారు.

## విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని సీపీఎం నిరసన



అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కె.బెడ్డ గుడగ్రామంలో విద్యుత్ బిల్లుల ను దహనం చేసి తన నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కిండంగి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాకముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి, ప్రజలను మాసం చేసిందన్నారు. అధికారం చేపట్టిన తరువాత పేద ప్రజల పైన 17 వేల కోట్ల రూపాయలు భారం మోపిందని దీనిని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. ట్రూ అప్ చార్జీలు సర్దుబాటు ఇతర చార్జీల పేర్లతో అదానికి కొమ్ముకాస్తూ పేద ప్రజలపై భారం మోపి, అదానికి లాభం చేకూర్చే విధంగా అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి పేదలను మోసం చేస్తున్నదన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి అధిక చార్జీలు వసూలు చేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో కె అర్జున్, ఎస్ పండు, జి భీమన్న, ఎస్.రాజు, కే.పోతన్న, కే.బుచ్చన్న, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో జరిగే సౌత్ జోన్ వాలిబాల్ పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థి నాగరాజు ఎంపిక



అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కేరళ రాష్ట్రంలో ఈనెల 18వ తేదీ నుండి జరగ నున్న సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బిఏ చదువుతున్న విద్యార్థి కె.నాగరాజు ఎంపికైనట్లు కళా శాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి నుండి 22 వ తేదీ వరకు కేరళ రాష్ట్రం, కాలికట్ (త్రివేంద్రం) యూనివర్శిటీలో జరగనున్న సౌత్ జోన్ వాలీబాల్ పోటీలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు తమ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి నాగరాజును కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె పుష్ప రాజు, స్పోర్ట్స్ ఇంచార్జి పి నాగబాబు, ఎన్ ఎస్ఎస్‌పిఓ వైవిజయ లక్ష్మి, పిడిఎస్ అప్పారావు, అధ్యాపక బృందం సందర్భంగా అభినందించారు.

## 19 నుండి పీసా గ్రామసభలు ప్రారంభం



రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 19 తేదీ నుండి 24 తేదీ వరకూ మండలస్థాయి అధికారులు పర్యవేక్షణలో పీసా గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు.19 తేదీన అమినాబాద్, చికిలింత, లాగరాయి, శరభవరం పంచాయితీల్లో అన్ని గ్రామాలు, అప్పలరాజుపేట, బలిజిపాడు, కొత్తపల్లి గ్రామాల్లో సభలు జరుగుతాయని వెల్లడించారు. 20 తేదీన దూసరపాము, లోదొడ్డి, కొండపల్లి పంచాయితీల్లో అన్ని గ్రామాలు, చిన్నయ్యపాలెం, రేవటిపాలెం గ్రామాలు, 21 తేదీన మారెడుబాక, తంటికొండ, వాతంగి. పంచాయితీల్లో అన్ని గ్రామాలు, చీడిపాలెం, బూసిలిపాలెం, గడుఓకుర్తి, లబ్బర్తి, మొల్లిమెట్ల గ్రామాలు, 23 తేదీన లక్కవరప్పాడు, బోర్నగూడెం,దోనెలపాలెం, బోనంగిపాలెం, గొబ్బిలమడుగు, సీతారాంపురం, నెల్లిమెట్ల, బొరుగుపల్లి, ముర్లవానిపాలెం గ్రామాలు, 24 జడ్డంగి గ్రామం, చెరుకుంపాలెం పంచాయితీల్లో అన్ని గ్రామాల్లో పీసా గ్రామసభలు జరుగుతాయని వివరించారు.పీసా పంచాయతీల గ్రామసభలను పర్యవేక్షణ చేసే అధికారులు వివరాలు ఇలా ఉన్నాయి. అమినాబాద్, బడదనాం పల్లి, చెరుకుంపాలెం పంచాయతీలకు తహసీల్దారు, చికిలింత, దూసరపాము, గడుఓకుర్తి, జడ్డంగి పంచాయతీలకు మండల విద్యాధికారి.2 ప్రత్యేకాధికారి గా విధులను నిర్వహిస్తారు. కింద్ర పంచాయితీకి మండల విద్యాధికారి1, లబ్బర్తి, లాగరాయి, మారేడుబాక, రాజవొమ్మంగి పంచాయతీలకు మండల వ్యవసాయాధికారి, శరభవరం, కొండపల్లి, తంటికొండ పంచాయతీలకు సి.డి.పి.ఓ, వంచంగి, వాతంగి పంచాయతీలకు పశు వైద్యాధికారి ప్రత్యేకాధికారిగా గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ అన్నారు.

## ఇరుముడులతో శ్రీశైలం బయదేరిన శివస్వాములు



రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త

మండలదీక్షలను పూర్తి చేసుకున్న శివస్వాములు జడ్డంగి శివాలయంలో శాస్త్రోక్తంగా పూజలు అనంతరం విరుముడితో శ్రీశైలం యాత్రకు బయలుదేరారు. గురువారం తెల్లవారుజాము నుండే వేదపండితులు జలసూత్రం సాంబ శివరావు స్వాములతో పూజలను చేయించి విరుముడిని శిరస్సుపై ఉంచి ఆశీర్వదించారు. 30 మంది స్వాములు, కుటుంబ సభ్యులు జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం కిక్కిరిసిపోయింది. ఒక పండుగ వాతావరణం ఏర్పడింది. శివనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. శ్రీశైలం, అరుణాచలం యాత్రలకు బయలుదేరివెళ్లారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

కసింకోట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని ఎన్జీ పాలెంలో పేకాట ఆడుతున్న స్థావరంపై కసింకోట సిఐ కు అల్లు స్వామి నాయుడుకు అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు ఎస్ఐ కే.మనోజ్ కుమార్ తన సిబ్బం దితో దాడి చేసి ఐదుగురు ప్యాకెట్లు రాయులను గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 15 వేల ఒక వంద రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రాష్ డ్రైవింగ్‌కు భారీ జరిమానా విధించిన ఎస్ఐ ప్రసాదరావు



అనకాపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న భారీ వాహనానికి మునగపాక పోలీసులు భారీగానే జరిమానా విధించారు. అనకాపల్లి టూ అచ్యుతాపురం రోడ్‌లో శరవేగంతో వెడుతున్న లారీ ఎస్ఐ ప్రసాదరావు కంటపడింది. ఆ లారీని ఛేజ్ చేసి పట్టుకుని రూ.68 వేల జరిమానా విధించారు. అధిక వేగంతో వెళ్లడమే కాకుండా ఓవర్ లోడ్ కలిగి ఉండడం విశేషం. ఈరోడ్‌లో భారీ వాహనాలు వెళ్లడం నిషేధిస్తూ ఆర్అండ్ బీ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టారు. వాస్తవానికి ఈ రోడ్‌లో 30 కిలోమీటర్లకు మించి వేగంగా వెళ్లరాదు. కానీ వందల సంఖ్యలో భారీ వాహనాలు రాత్రి పగలు తిరుగుతూనే ఉన్నాయి. ఈ వాహనాల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో మునగపాక ఎస్ఐ మితిమీరిన వేగంతో వెడుతున్న లారీ కీ భారీ జరిమానా విధించడం పట్ల పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సుస్థిరాభివృద్ధే లక్ష్యం..




చింతపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని పంచాయతీల పరిధిలోని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు ప్రజా ప్రతినిధులు, మండల పరిధి అధికారులు కృషి చేయాలని స్థానిక ఎంపీడీవో యుఎస్వి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రజల సృష్టిత అభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు తొమ్మిది లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. ప్రజలందరికీ పూర్తిస్థాయిలో త్రాగునీరు విద్య వైద్యం సదుపాయాలు అందించాలన్నారు. ప్రజలు ఆర్థికంగా ఎదుగుదల సాధించేందుకు సహాయపడాలని కోరారు ఈ సదుపాయాలు ప్రజలందరికీ కల్పించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లు ఎం .పి .హెచ్ ఈవో. స్వామి, పంచాయితీ రాజ్ ఏ. ఈ .ఈ బాలకిషోర్, ఆర్ . డబ్ల్యూ. ఏ.ఈ.ఈ కళ్యాణ్ రామ్, సిడిపిఓ జీవీ రమణ వైద్యం తాగునీరు బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రామలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీ, సర్పంచులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిరోధకాలను అవగాహనతో అధిగమించాలి..




కొయ్యూరు డిసెంబర్12 ప్రభాతవార్త

పేదరికానికి కారణమైన, వ్యక్తిగత, సామాజిక అభివృద్ధికి నిరోధకాలను గుర్తించి వాటిని అధికమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు అభిప్రాయపడ్డారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా ఎంపీడీవో ఎస్‌కెవి ప్రసాద్ అధ్యక్షతన ఎల్ఎస్ డీజీపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన గురువారం శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ స్థానికంగా పేదరికాన్ని నిర్మూలించేందుకుగాను, అభివృద్ధిని సాధించేందుకుగాను ప్రజలు మూఢనమ్మకాలను, కుల వివక్షను, అంటరానితనాన్ని విడనాడాలన్నారు. దీనివలన ఆర్థిక అసమానతలు తగ్గి పేదరికం నిర్మూలించబడే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాలలో అక్షరాస్యత పెరిగితే యాధృచ్ఛింగానే నిరాక్షరాస్యత, మూఢ నమ్మకాలు, వివక్ష, అంటరానితనం తగ్గుముఖం పడతాయన్నారు. విద్యతోపాటు పిల్లల పట్ల, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఏది ఏమైనా ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉంటే, పేదరికం తగ్గుముఖం పడుతూ, అభివృద్ధిని సాధించే వీలుంటుందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులకు కూడా ప్రాధాన్యత నివ్వాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ విజయకుమారి, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, వెలుగు ఏపిఎం సాధన, ఏవో బాల మురళీకృష్ణ, పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వంజంగి మేఘాల కొండపై అద్భుత సూర్యకిరణాలు



పాడేరు,డిసెంబర్12,ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక ప్రదేశం వంజంగి మేఘాల కొండపై చూపరులను అబ్బుర పరిచే విధంగా గురువారం ఉదయం సూర్యకిరణాలు ఎంతో ఆకర్షణీయంగా కిరణాలు దర్శనం ఇచ్చాయి.దీంతో వంజంగి మేఘాల కొండ ప్రకృతి దృశ్యా లను తిలకించడానికి వెళ్లిన పర్యాటకు లకు వింత అనుభూతి పొందుతూ తన్మయం చేందుతూ పర్యాటకులు పెద్ద ఎత్తున కేకలు కేరింతలు కొడుతూ ఎన్నడూ లేని విధంగా పర్యాటకులు ఉదయించే సూర్య కిరణాలు అందాలను తిలకిస్తూ ఎంజాయ్ చేసారు. వంజంగి మేఘాల కొండపై తెల్లవారుజామున ఆకాశం అంతా పసుపు వర్ణంగా మారి అపసుపు ఆకారంలో దర్శనం ఇస్తున్న మధ్య నుంచి సూర్య కిరణాలు వస్తున్న దృశ్యాలు పర్యాటకులు వింత అనుభూతి పొందుతూ సెల్ కెమెరాలతో సెల్ఫీలు తీసుకుంటూ ఉదయించే సూర్య కిరణాలు..ఆకాశం క్రింద నుంచి ప్రవహిస్తూ వెళుతున్న మంచు మేఘాలు ఈ దృశ్యాలు వర్ణనా తీతం. వంజంగి మేఘాల కొండపై ఇటువంటి ఉదయించే సూర్యకిరణాలు ఇదే తొలిసారిగా దర్శనం ఇచ్చాయి. దీంతో పర్యాటక వంజంగి మేఘాల కొండ ప్రకృతి దృశ్యాలు దేశంలోనే ఎక్కడా కనిపించే అవకాశాలు లేవని ఇటువంటి పర్యాటక ప్రదేశం ఆంధ్ర రాష్ట్రంలో అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగి మేఘాల కొండ ప్రత్యేకంగా చెప్పవచ్చని పర్యాటకులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే పర్యాటకులకు కొండవరకు సులభంగా వచ్చేలా పర్యాటక శాఖ రోడ్డు సదుపాయాలు, పర్యాటక అభివృద్ధి పనులు చేపడితే మరింతగా పర్యాటకులు రద్దీ పెరిగి రాష్ట్రంలోనే నెంబర్ -1 పర్యాటక ప్రదేశంగా రూపు దిద్దుకునే అవకాశం ఉందని పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కొడుకు ఉద్యోగం పోయిందని తండ్రి మనస్థాపంతో మృతి

కసింకోట, డిసెంబర్ 12, ప్రభాతవార్త



కొడుకు ఉద్యోగం పోయిందని తండ్రి మాస్తాపం చెంది గుండెపోటుతో మరణించిన సంఘటన చోటు చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ అసిస్టెంట్లను తొలగించాలని జీవో జారీ చేయడంతో అందులో భాగంగా కసింకోట మండలం వెదురుపర్తి ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గొలుసు వెంకటేశ్వరరావుని ప్రభుత్వం ఆకస్మికంగా ఉద్యోగం నుండి తొలగించడంతో నర్సీపట్నం తెలుగుదేశం నాయకుడు చింతకాయల విజయని కలవడానికి తొలగించిన హెల్త్ అసిస్టెంట్లు అందరూ వెళ్లగా ఇంటి నుండి పోను రావడంతో వెంకటేశ్వరరావు తిరిగి ఇంటికి వచ్చేసరికి తన తండ్రి మనస్తాపం చెంది గుండెపోటుతో మరణించాడని కుటుంబ సభ్యులు చెప్పడంతో లబోదిబోమని కన్నీరు మున్నిరయ్యాడు. తన ఉద్యోగం పోవడం తన తండ్రి చావు కారణం అవుతుందని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఉదాంతం గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

## నేటి నుంచి గ్రామ రెవెన్యూ సదస్సులు



గూడెంకొత్తవీధి డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలో 13వ తారీకు నుండి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించ బడతాయని భూకబ్జాలు,రీసర్వే సమస్యలపై వినతులు స్వీకరించబడతాయని తహసిల్దారు టి.రామకృష్ణ తెలిపారు.రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్,డిప్యూటీ తాసిల్దార్,ఆర్ఐ,వీఆర్వో, వీఆర్ఏ, సర్వేయర్, గ్రామ సర్వేయర్, అటవీ శాఖ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, పోలీసులు ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు.దౌర్జన్యంగా భూములను ఆక్రమించుకోవడం,వెబ్ ల్యాండ్లో చిన్న చిన్న మార్పుల వల్ల సమస్యలు,వారసత్వ భూములను మ్యూటేషన్ ద్వారా మార్పు చేసుకోవడం, 2019 ముందున్న వివరాలు నేటి వివరాలు పరిశీలించి సరి చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు.భూ రికార్డుల మార్పులు చేర్పులకు గ్రామ రెవెన్యూ సదస్సులతో తోడ్పడతాయని భూ సంబంధ సమస్యలు పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగమే ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మూడు నెలల శిశువు మృతి



చింతపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త

చింతపల్లి మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్వాస అందక మూడు నెలల శిశువు మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు మండ లంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన వంజరి ఈశ్వరి, గణపతి దంపతుల మూడు నెలల పాపకి గతంలో రెండుసార్లు వ్యాక్సిన్లు వేశారు. బుధవారం స్థానిక అంగనవాడి కేంద్రంలో మరో వ్యాక్సిన్ వేశారు. మధ్యాహ్న సమయానికి చిన్నారికి తీవ్రమైన జ్వరం వచ్చింది. దీంతో పాప తండ్రి వెంటనే ఫోన్ చేసి సమస్యను వివరించారు. వ్యాక్సిన్ వేసిన తరువాత జ్వరం సహజంగా వస్తుం దని చెప్పడం జరిగింది. సాయంత్రం శిశువు శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బం ది పడుతుండడంతో తల్లిదండ్రులు గాలి పట్టిందని దిష్టి తీసి సాంప్రదాయ వైద్యం చేశారు. శిశువు ఆరో గ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో రాత్రి 8 గంటల సమయంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికి చిన్నారి శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బంది పడుతూ ఆయాస పడుతుంది స్థానిక వైద్యులు వెంటనే పరీక్షించి ప్రాథమిక చికిత్స అందించారు శిశు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు కేజీహెచ్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే అప్పటికే శిశువు ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు కన్నీరుగా విలపిస్తున్నారు.

## వైద్యాధికారికి సీమంతం చేసిన వైద్య సిబ్బంది



రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త

లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డా.కె. ఉషశ్రీకి గురువారం వైద్యసిబ్బంది సీ మంతంను చేసారు. నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, పళ్ళు, గాజులు ఇచ్చి ఆశీర్వదించారు. ఆసు పత్రి ఆవరణలో వన భోజన సమారాధన కార్యక్రమం జరిపు కోవడం జరిగింది. అనంతరం ఆశలు వైద్య సిబ్బందికి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. 18 సంవత్సరాల పై బడిన స్త్రీలు అందరికీ నోటి, రొమ్ము, గర్భశయ కాన్సర్ స్క్రీనింగ్ వేగవంతం చేయాలనీ ఆదేశించారు. ప్రతీ స్కూల్ లో పిల్లలు అందరికీ ఆర్బీ ఎస్ కె. స్క్రీనింగ్ లో భాగంగా హెల్త్ చెక్ అప్స్ పూర్తి చేయాలనీ ఆదేశించారు. గర్భిణీలు అందరికీ సకాలంలో వైద్య సేవలు అందించాలని, ప్రసావానికి ముందే బర్త్ వెయిటింగ్ హాల్ కు తరలించి, సుఖ ప్రసవం జరిగేలా చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, సి.హెచ్.ఓ దైవకృపాచార్యులు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, యం.టి.ఎస్ సోమరాజురెడ్డి, నాగవాసు, హెల్త్ అసిస్టెంట్ సోమినాయుడు, ఏ. ఎన్. యం.లు, ఎల్.టి.లు, యం.ఎల్. హెచ్.పి.లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## టేకు కలప సామాగ్రిపై విచారణ..



ఎటపాక, డిసెంబర్ 12, ప్రభాతవార్త

గత రాత్రి లారీలో కూనవరం నుండి ఏలూరుకు తరలిస్తున్న టేకు కలప సామాగ్రి పై కూనవరం రేంజ్ అధికారి గురువారం విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే కూన వరం నుండి ఏలూరుకు బదిలీ పై వెళ్లిన కూనవరం రేంజ్ అధికారి విజయలక్ష్మి బదిలీల్లో భాగంగా ఇంటి గృహపకారణాల తో పాటు టేకుతో కొత్తగా తయారు చేసిన గృహపకరణాలు లారీలో తరలిస్తుండగా ఎటపాక మండలం నందిగామ గ్రామంలో కూనవరం గ్రామస్తులు వాహనాన్ని నిలుపుదల చేసి చింతూరు డిఎఫ్ఓకు సమాచారం అందించారు.వారి ఆదేశాలు మేరకు ఎటపాక రేంజ్ అధికారిని సత్యనారాయణ మూర్తిని ఘటనా స్థలానికి వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలి అని సూచించారు. అనంతరం వాహనాన్ని ఎటపాక రేంజ్‌కు తరలించారు. గురువారం కూనవరం ఎఫ్ఆర్ఓ కరుణాకర్ పంచనామా నిర్వహించి కలప రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు పరిశీలించి విచారణ అనంతరం ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తాము అని విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

## రెండోవిడత చందన దీక్షలు ప్రారంభం

సింహాచలం డిసెంబర్ 12 ప్రబాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహాలక్ష్మి నృసింహస్వామివారి రెండోవిడత 32 రోజుల చందన దీక్షలు గురువారం సింహాగిరిపై ప్రారంభ మయ్యాయి. ఓరిస్సా, ఆంధ్రప్రదేశ్ పలు జిల్లాలు నుండి వందలాదిగా భక్తులు తరలివచ్చి చందన దీక్షలు తీసుకున్నారు. ముందుగా స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. ఈవో త్రినాధ్‌రావు ప్రాధన అర్చకులు శ్రీనివాసచార్యులు ,రామాచార్యులు డాక్టర్ పి.రాజుగోపాల్ ఆధ్వర్యంలో స్వామివారి సన్నిధిలో పూజించిన మాలలతో శోభాయాత్ర చేశారు. ఒకసారి నాదస్వర వాయిద్యాలు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ సింహగిరి పురవీధుల్లో తిరివీదుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు వచ్చారు. అక్కడ కోలువు తీర్చిన స్వామివారి నమూన విగ్రహం ,చిత్రపటం వద్ద సాంప్రదాయ పూజలు నిర్వహించి అర్చకులు తులసిమాల భక్తుల మేడలో వేసి దీక్షలకు శ్రీకారం చుట్టారు. దీక్ష కాలం లో భక్తులు అనుచరించవలసిననియమాలను తెలియజేశారు. దీక్షలో ఉన్న భక్తులు 300 రూపాయలు శ్రీఘ్రు దర్శనం క్యూలో దర్శనం ఉచితంగా కల్పించడం జరుగతుందని, సింహగిరి ఉచిత రవాణా సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు అధికారలు ప్రకటించారు. డిసెంబర్ 2వ తేదిన 40 రోజుల మండల దీక్ష ప్రారంభమైన విషయం తెలిసిందే .జనవరి 12న తేదిన దీక్షలు విరమణ ప్రక్రియ ఉంటుందని అధికారలు వెల్లడించారు.

# రైతులను నట్టేట ముంచేస్తున్నారు..!

## జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి

కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేస్తోందని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) విమర్శించారు. కూటమి ప్రభుత్వ ధోరణితో జిల్లాలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆక్షేపించారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్‌లో అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పండిన కొద్ది పాటి పంటలకు కూడా గిట్టుబాటు ధర అందకపోవడంతో రైతులు ఆర్థికంగా చితికిపోయి అల్లాడిపోతున్నారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఏం చెయ్యాలో తెలియని పరిస్థితుల్లో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని, ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వ్యాపారులు, దళారులు కుమ్మక్కయిపోయాయని చిన్న శ్రీను వ్యాఖ్యానించారు. ఉమ్మడి జిల్లాలో చెరకు మిల్లుల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉందని అంటూ గతంలో చెరకు ధరను తమ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు నిర్ణయించేవారన్నారు. కానీ ఇప్పుడు మంత్రులు ఏం చేస్తున్నారో, అధికారులు ఏం చేస్తున్నారో తెలియడం లేదని, ఈ పరిస్థితుల్లో ఆ యా చెరకు మిల్లుల యాజమాన్యాలే తమకు ఇష్టం వచ్చిన ధరను నిర్ణయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతన్నలకు అండగా ఉండాలని వైసీపీ నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడు జగన్, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సూచనల మేరకు ఈనెల 13వ తేదీన జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు కంటోన్మెంట్ మున్సిపల్ పార్కు నుంచి నెహ్రూ యువ కేంద్రం నుంచి ర్యాలీగా వెళ్ళి కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తామని చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వైసీపీ సమన్వయ కర్తలు ఈ కార్యక్రమంపై దృష్టి సారించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులను భాగస్వామ్యం చేసుకుని రావాలని చిన్న శ్రీను పిలుపునిచ్చారు. ఈ ర్యాలీకి కూటమి భాగస్వామ్య పార్టీలు కాకుండా ఇతర అన్ని పక్షాలు, మేథావులు, రైతు సంఘాలు తరలి రావాలని చిన్న శ్రీను విజ్ఞప్తి చేశారు.

# ముఖం చాటేసిన నేతలు మళ్ళీ వస్తున్నారు...! : కిమిడి నాగార్జున

విజయనగరం, డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికలు అయిన తర్వాత ఎప్పుడూ బయట కనిపించని వైసీపీ నాయకులు ఇప్పుడు తగుదునమ్మా అంటూ మళ్ళీ రోడ్ల మీదకి వస్తున్నారని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు ఆక్షేపించారు. గత ఐదేళ్ళలో స్వేచ్ఛ లేకుండా చేసిన సదరు వైసీపీ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ధాన్యం కొనడంలో గత వైసీపీ ప్రభుత్వం రైతులకు ఎన్నో ఆంక్షలు పెట్టిందని విమర్శించారు. దళారీ వ్యవస్థ ద్వారా రైతులను దోచుకున్నారని ఆరోపించారు. రైతులు పండించిన బియ్యాన్ని కొనడానికి కూడా అనేక వంకలు పెట్టారని, వారికి కనీస ధర రాకుండా వైసీపీ చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సిన పరిస్థితి కల్పించారని విమర్శించారు. అయితే, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు అన్ని విధాలా మేలు చేస్తోందని స్పష్టం చేశారు. రైతులు వారికి నచ్చిన మిల్లుకే అమ్ముకునే పరిస్థితి కల్పించిందని, ధాన్యం సేకరించిన రెండో రోజునే సొమ్ము కూడా చెల్లిస్తోందని తెలిపారు. రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధర కూడా ఇస్తున్నామని, ధాన్యం సేకరణ కూడా సక్రమంగా జరుగుతోందని పేర్కొన్నారు. తాము చంద్రబాబు, లోకేష్‌తో పాటు పార్టీ సేవకులమని, పార్టీ ఎప్పుడు పదవి ఇస్తే అప్పుడే స్వీకరిస్తామే తప్ప దాని కోసం వెంపర్లాడబోమని నాగార్జున ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# కురుపాం హై స్కూల్‌కి కుర్చీలు వితరణ



కురుపాం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్తకోట రవీంద్ర కుమార్ పది కుర్చీలను ప్రదానోపాధ్యాయులు తోట శంకరరావుకి అందజేశారు. గురు వారం ఈ పాఠశాల పూర్వ విద్యార్థి రవీంద్ర కుమార్ పది కుర్చీలు ఇవ్వటమే కాకుండా పదో తరగతి విద్యార్థులకు త్వరలో జరిగే పీరక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేస్తానని తెలియజేశారు. అలాగే పాఠశాలకు భవిష్యత్‌లో కూడా తన సహకారం ఇదేవిధంగా అందజేస్తామని హామీ ఇచ్చారని హెచ్‌ఎం శంకరరావు తెలిపారు. మాజీ సర్పంచ్ గొటారి రాజు, పాఠశాల సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



మక్కువ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

శంబర నుంచి సిబిల్లి పెద్దవలస మధ్యలో ఉన్న ఇటుక బట్టి వద్ద పని చేస్తున్న కర్రి అంజిబాబు (25) విద్యుత్ షాకకు గురై గురువారం ఉదయం మృతి చెందాడు. మక్కువ యానాదుల వీధికి చెందిన మూడు కుటుంబాలు గత కొన్ని ఏళ్ళుగా అదే ఇటుక బట్టి వద్ద పని చేస్తూ ఉన్నారు. ఇనుప పైపులో పాము దూరడంతో దానిని బబయటపడేసే క్రమంలో ఐరన్ పైపును పైకి ఎత్తడంతో హై టెన్షన్ వైర్లకు ఇనుప పైపు తాకి వెంటనే షాక్ గురయ్యాడు. దీంతో భార్య శైలు ఇతర పనివాళ్లు శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినప్పటికీ ప్రాణం పోయినట్లు డాక్టర్ కిరణ్‌కుమార్ నిర్ధారించారు. అంజిబాబుకు భార్య ఐదు నెలల చంటి పిల్లవాడు ఉన్నారు.

# బైపాస్ రోడ్డు మర్మత్తులకు 65లక్షలు మంజూరి



బొబ్బిలి:డిసెంబర్12ప్రభాతవార్త:

బైపాస్ రోడ్డు మర్మత్తులకు 65లక్షరూపా యలు బుడా నుంచి మంజూరి చేస్తున్నట్లు బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు వెల్లడించారు. గురువారం స్థానిక బుడా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుడా అభివృద్ధి కోసం తప్పని సరి పరిస్థితిలో బొబ్బిలి దాడితల్లి కాలనీ నుంచి ఆర్‌టీసీ బస్స్ షాప్ వరకు మర్మత్తులు కావులు మర్మత్తులు ,కాలువులు నిర్మాణం కొరకు బుడా నిధులు విడుదల చేస్తామని ఆయన తెలియజేసారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలుతెలిసినవారుగా ఈనిధులు విడుదల చేసి తక్షణ చర్యలుతీసుకొంటారని అన్నారు. బుడా ద్వారా భూములు సేకరించి అభివృద్ధి చేసి సైట్లు వేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సుంకరి సాయి రమేస్ ,రాంబర్కి శరత్,పువ్వల శ్రీనివానివాసరావు పాల్గొన్నారు.

# ప్రత్యేక గిరిజన పంచాయతీ ఏర్పాటు చేయాలి

శృంగవరపుకోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని మూలబొడ్డవర పంచాయతీని రెండుగా విభజించి ఒక ప్రత్యేక గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత గిరిజనుల నుంచి వినతులు నినాదాలు ఊపందుకున్నాయి. అయితే ఈ నినాదాలు ఇప్పటివి కావు చాలా ఏళ్ళ నుంచి గిరిజనులు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మూలబొడ్డవర పంచాయతీ ఒక రకంగా పూర్తిగా గిరిజన పంచాయతీ అనే ఏర్పడినప్పటి నుంచి పంచాయతీలో 98శాతంపైగా గిరిజన కుటుంబాలే నివసించేవారని తెలుస్తుంది. ఆ తరువాత క్రమక్రమంగా గిరిజనేతరలు అయిన మైదాన ప్రాంతాలకు చెందిన ఉద్యోగరీత్యా కొందరు ఉద్యోగులు అలాగే వ్యాపారస్తులు పంచాయతీలో అడుగు పెట్టారు. దీంతో కాలక్రమేణా ఉద్యోగ, వ్యాపారస్తులు తదతరులు పంచాయతీలో భూములు కొనుగోలు చేసి పక్కా గృహాలను ఏర్పాటు చేసుకుని స్థిర పడినట్లు తెలుస్తుంది. తరువాత పంచాయతీలో గిరిజనేతరల ప్రజల సంఖ్య పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ పంచాయతీలో జనాభా అలాగే ఓటర్ల ప్రాతిపదికన చూసిన ఇప్పటికీ గిరిజన కుటుంబాలు ఓటర్ల సంఖ్య కూడా వారే ఎక్కువగా ఉన్నారు. దీంతో ప్రత్యేక గిరిజన పంచాయతీని ఏర్పాటు చేయాలని గిరిజనుల నుంచి వినతులు నినాదాలు ఊపందుకున్నాయి. ముందుగా పంచాయతీకి సంబంఇంచిన వివరాలు పరిశీలిస్తే పంచాయతీలో మొత్తం 16 గ్రామలు ఉన్నాయి. ఇందులో 14 గ్రామాలు గిరిజన గ్రామాలే ఉన్నాయి. సుమారు 5,700 మంది జనాభా ఉననట్లు తెలుస్తుంది. అలాగే అమ్మపాలెం గ్రామంలో నగర నివాసాలు కలిపి గ్రామాలుగా ఉంటాయి. ఈ నాలుగు గ్రామాలు కలిపి సుమారు 900 మంది ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఈ విధంగా తెన్ను బొడ్డవర నామకరణతో మరోక పంచాయతీగా ఏర్పాటు చేయవచ్చు. నిబంధనల ప్రకారం 500 మంది జనాభా కలిగిన గ్రామాన్ని ఒక కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయవచ్చునని సమాచారం సంబందిత అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఏ మేరకు చర్యలు చేపడతారో చూడాలి్సందే.

# ప్లాస్టిక్ సంచులను విక్రయిస్తే జరిమానాలు తప్పవు



నెల్లిమర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త

దుకాణాల్లో ప్లాస్టిక్ సంచులను విక్రయిస్తే జరిమానాలు తప్పవని నగర పంచాయితీ కమీషనర్ కె.అప్పలరాజు హెచ్చరించారు. ఆయన నగర పంచాయితీ పరిధిలోని వార్డు సచివాలయం -5 ప్రాంతంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన భవనాలకు ఇంటి పన్నులు వేశారా లేదా అనే విషయంపై ఆరా తీశారు అలాగే మెయిన్‌రోడ్డులోని దుకాణాలను తనిఖీ చేశారు. పలు దుకాణాల్లో ఉన్న 5 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వారికి 3 వేల రూపాయిల జరిమానా విధించారు. ప్లాస్టిక్ సంచుల, పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ గ్లాసులు,ప్లాస్టిక్ ప్లేట్లు విక్రయాలను నిలుపుదల చేయాలని, కేవలం గుడ్డ సంచులను మాత్రమే విక్రయించాలని, ప్రజలు కూడా వాటినే వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్.ఐ ఉమాభాస్కర్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లా యూనివర్సిటీలో ఆర్బిట్రేషన్ సభ్యునిగా డా.మజ్జి



గరివిడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గరివిడికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ మజ్జి సూరిబాబు విశాఖపట్నం దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీలో ట్రిబ్యునల్ ఫర్ ఆర్బిట్రేషన్ సభ్యుడుగా నియామకమయ్యారు. ఈ మేరకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ విశ్వచంద్రనాద్ మాదాసు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ మజ్జి సూరిబాబు సభ్యునిగా ఉండే కమిటీకి గుటూరుకి చెందిన రిటైర్డ్ జడ్జి వీరపు నాగేశ్వరరావు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. అలాగే ఆంధ్రా విశ్వవిద్యాలయం పర్యావరణ సైన్స్ విభాగపు రిటైర్డ్ ప్రొఫెసర్ ఈడిఏ ఉదయ బాస్కర్‌రెడ్డి, డిఎల్‌ఎస్ ఎల్.విశ్వవిద్యాలయంలో అర్బట్రేషన్ సభ్యులుగా నియామకం అయ్యారు. డాక్టర్ మజ్జి సూరిబాబు న్యాయ విశ్వవిద్యాలయంలో మధ్యవర్తిత్వ న్యాయస్థాన కమిటీ సభ్యులుగా నియామక మవడం పట్ల గరివిడికి చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. అనేక మంది శుభాకాంక్షలు తెలిపారు.

# శిక్షణా తరగుతుల ద్వారా గ్రామాల అభివృద్ధి



దత్తిరాజేరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

శిక్షణా తరగతులలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో అమలు చేస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఎంపిడివో వై.వి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. గురువారం గాంధీ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి శిక్షణా తరగతులను వైస్ ఎంపిపిలతో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం శిక్షణలో 15 అంశాలపై నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాల్లో ప్రతి అంశంపై పూర్తి అవగా హన ఏర్పరుచుకోవాలన్నారు. సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది ఇతర అధికారులు దీనిపై సంపూర్ణ అవగాహన ఏర్పరుచుకుని గ్రామస్థాయిలో వీటిని అలు చేయాలన్నారు. వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, ఎంఈఓ 2 సుధాకర్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు శ్యామలత, ఎంఈఓలు జగన్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

# గుండె జబ్బులకు త్రాంబో లై ద్వారా అందుబాటులో అత్యవసర సేవలు



చీపురుపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గుండె జబ్బులకు అత్యవసరమైన ఆధునిక వైద్య సేవలు చీపురుపల్లి ప్రభుత్వమే ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని చీపురుపల్లి సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధీర్ అన్నారు. గురువారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గుండె జబ్బు రోగులకు సెటమీ ఈసీజీ ద్వారా రోగి పరిస్థితి గమనించి పరిస్థితి విషమించినట్లు వైద్యులు నిర్ధారించిన అనంతరం వైద్యులు సలహ మేరకు త్రంబోలై ఇంజక్షన్ ద్వారా రోగి ప్రాణాలకు ప్రమాదం వాటిల్లకుండా చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. గుండెకు సంబందించిన వ్యాధితో ఆసుపత్రికి చేరిన రోగులకు ఈసీజీ అనంతరం నివేదికను ఉన్నత వైద్య అధికారులకు సమర్పించి వారి సలహ మేరకు ఉచితంగా త్రాంబోలైన ఇంజక్షన్‌ను రోగికి అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం చీపురుపల్లి ఆ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, ఎమ్మారై సిటీ స్కాన్ వంటి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల కొన్ని అత్యవసర కేసులను రిఫర్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 12 మంది స్టాఫ్ నర్సులు ఉన్నప్పటికీ ఇంకా పది మంది నర్సులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రికి అవసరమైన అల్ట్రా సౌండ్ మిషన్ ఉన్నతాధికారులకు అడిగామన్నారు. 12 మంది స్టాఫ్ నర్సులు ఉన్నప్పటికీ ఇంకా పది మంది నర్సులు కావాల్సిన అవసరం ఉందనానరు. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యాధికారులు వారి పని వేళల తరువాత ప్రైవేటు వైద్య సేవలకు వెళుతున్నారు తప్ప విధి నిర్వహణలో ఉండగా ప్రైవేటు వైద్య సేవలకు వెళ్లడం లేదని సుదీర్ వివరించారు.



# చందులూరులో పారిశుధ్యం లోపం.. పట్టించుకోని అధికారులు

లక్కవరపుకోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని చందులూరు గ్రామంలో పారిశుద్ధ్యం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఎక్కడ చూసినా మురుగు కాల్వలో చెత్తపేరుకు పోయి డ్రైనేజి కల్వాల పక్కన ఉండే గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి వీధిలో ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో దోమలు, ఈగలు పెరిగిపోయి గ్రామస్తులు విషజ్వరాలు ఇతర అనారోగ్యాల బారిన పడుతున్నారు. మండలంలో ఉన్న పెద్ద గ్రామాలలో చందులూరు కూడా ఒకటిఇ పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన రొంగలి అచ్చమ్మ తదతరులు విలేకర్లకు తెలిపారు. ఒకపక్కప్రభుత్వం పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తుంటే ఇక్కడ ఇటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే జిల్లాలో డయేరియా కేసులు పెరిగిపోతున్నాయి. గ్రామంలో పారిశుద్ధ్యం సక్రమంగా లేక కొందరు విరోచనాలు జ్వరాలు బారిన పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పారిశుద్యంపై దృష్టి సారించకపోతే గ్రామం మొత్తం రోగాల బారిన పడటం ఖాయం.

# సుమారు 800 కేజీల గంజాయి పట్టివేత



రామభద్రపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధలోని కొట్టక్కి పోలీసు చెక్‌పోస్టు వద్ద స్థానిక పోలీసులు సుమారు 800 కేజీల గంజాయి పట్టుకున్నారు. చత్తీస్‌గడ్ నుంచి రామ భద్రపురం వైపు వస్తున్న లారీలో గంజాయి అక్రమంగా రవాణా జరగడాన్ని కనుగొని గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. లారీ డ్రైవర్, క్లీనర్లను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి ఎక్కడ నుంచి వస్తుంది ఎక్కడకు తరలిస్తున్నారో దీని వెనుక ఎవరు ఉన్నారో తదతర విషయాలను పోలీసులు విచారణ జరుపుతున్నారు. విషయం తెలిసిన వెంటనే బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు, సి.ఐఔ నారాయణరావు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.



# ఆర్థిక సాయం

మెరకముడిదాం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలో గల చెల్లాపురం గ్రామీణ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు ఆరిపాక అప్పన్న అలకాల మరణం చెందడంతో అతని కుటుంబానికి సహోద్యోగులు ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ రెడ్డి వరం చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం 43 వేల రూపాయలు మెరకముడదాం, రాజాం, రేగిడి, ఆముదాలవలస మండలంలో పని చేస్తున్న ఉపాధి హామీ సిబ్బందది తమవంతుగా సహాయంగా ఈ మొత్తాన్ని అందజేశారు. వీరు మాట్లాడుతూ తమతో పాటు పని చేసిన అప్పన్న మృతి సిబ్బందికి తీరని లోటుని వీరు తెలిలిపారు.

# గోల్స్‌పై శిక్షణా



బాడంగి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని లోకలైజేషన్ సస్టైనబుల్ డెవలప్‌మెంటు గోల్స్‌పైన శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షుడు బోగి గౌరి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ స్థాయిలో వినియోగించి ప్రతి గ్రామ పంచాయతీ యుఎస్ఒ తీర్మానించి 17 లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు వెళ్ళాలని ఆమె కోరారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఎ7ంపిడివో కొనసాగిస్తూ క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామ పంచాయతీ తమ తమ సమస్యల పరిష్కారం కోసం సరైనటువంటి జిపిడిపి ప్రణాళికు అమలు చేస్తూ ప్రతి లక్ష్యానికి సరైన ప్రాధాన్యతను కల్పించి ఈ నెల 17 లక్ష్యాలతో కూడిన తొమ్మిఇ రకాల థిమ్స్ సాధన ధ్యేయంగా పని చేయాలని సిబ్బందిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఈవోపిఆర్‌డి అండ్ ఆర్‌డిఎఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఐఇసిడిఎస్ సూపర్‌వైజర్స్ సిడిపివో ఏపివో అగ్రికల్చర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

లక్కవరపుకోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త :




మండలంలో ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ప్రసాదరావు అన్నారు. గురువారం బీమాలి గ్రామంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో రెవెనూ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భూ సమస్యలపై వచ్చిన వినతుల్ని స్వీకరించి పరిష్కారంపై ఆర్జీదారులతో చర్చించారు. షెడ్యూల్ ప్రకారం వివిధ గ్రామాలలో జనవరి మొదటి వారం వరకు భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ యంత్రాంగం నిర్వహించే ఈ సదస్సులో పాల్గొని సమస్యను మా దృష్టికి తీసుకొస్తే పరిష్కార మార్గాలు తెలుపుతామని గ్రామాలలో రైతులకు ఎటువంటి భూ సమస్యలు తగాదాలు లేకుండా చూడాలని ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, ఇతర గ్రామ పెద్దలు ఉద్యోగులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# జరజాపుపేటలో పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహణ



నెల్లిమర్ల, డిసెంబరు 12 ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో గురువారం పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, ఆడ లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వైవి రమణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైవి రమణతో పాటు ఉపసంచాలకుడు డాక్టర్ దామోదరరావు, కార్యనిర్వహణాధికారి డాక్టర్ రాధాకృష్ణ తదితరులు రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. రైతులకు మెరుగైన యాజమాన్య పద్ధతులు,శాస్త్రీయ పద్ధతులు, మెళకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గరివిడి పశు వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ శ్రీలత పాల్గొని పశువైద్య సేవలు అందించారు. శిబిరంలో 69 ఆవులు, గేదెలకు గర్భ పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యం అందించారు. వీటితో పాటు 25 పశువులకు ఇతర చికిత్సలు నిర్వహించారు. లేగ దూడల ప్రదర్శనలో 21 లేగ దూడలను రైతులు ప్రదర్శించారు. వీటికి నట్టల నివారణ, ఖనిజ లవణాల మిశ్రమాలను అందించారు. కార్యక్రమంలో నెల్లిమర్ల మండల పశువైద్య సిబ్బంది, గరివిడి పశు వైద్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. విశాఖ డెయిరీ జరజాపుపేట ప్రతినిధులు సుంకర శ్రీనివాసరావు, విజయ్‌కుమార్,బోని వెంకటరమణ తదితరులు,రైతులు పాల్గొన్నారు.

# రెండో విడత శిక్షణా తరగతులు ప్రారంభం




గజపతినగరం, డిసెంబరు 12 ప్రభాతవార్త

లోకలైజేషన్ ఆఫ్ సస్టెయిన్‌బుల్ డెవెలప్‌మెంటు గోల్స్ పేరిట సర్పంచుల, కార్యదర్శులు, సచివాలయాల సబ్బందికి నిర్వహిస్తున్న రెండో విడత శిక్షణా తరగతులను గురువారం ఎంపీడీఓ బి.కళ్యాణి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత శిక్షణా తరగతుల వలే రెండో విడత శిక్షణా తరగతులు కూడా విజయవంతం చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరు విధిగా శిక్షణా తరగతులకు హాజరై కొత్త అంశాలపై అవగాహన ఏర్పరుచుకోవాలని అన్నారు. ఈ శిక్షణా తరగతులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎంతో ప్రయోజనకరం కాగలవని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ : ఎంపిడిఒ



సాలూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో భాగంగా సాలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం ఎంపిడిఒ రమాదేవి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీ పరిధలోని గ్రామాలకు వెళ్ళి సర్పంచ్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా తాగునీటి, శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని అలాగే పరిష్కారానికై మాకు తెలియజేయాలని పలు సూచనలు చేశారు. ఏవో గొల్లపల్లి పార్వతి, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, ఇంకా సర్వేయర్లు, వ్యవసాయ సహాయకులు, పశువైద్య సహాయకులు మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

# వివాదాల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు




భోగాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు కార్యక్రమం లో భాగంగా మండలంలోని పోలిపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు పాల్గొని ప్రసంగించారు. దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలు వివాదాల పరిష్కారమే అజెండాగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. నేటి నుంచి వచ్చే నెల 8వరకు 33 రోజులపాటు గ్రామాల్లో సదస్సులు జరగనున్నాయి. 2019కి ముందు భూముల రికార్డులు ఎలా ఉన్నాయి? ప్రస్తుతం ఎలా ఉన్నాయో పరిశీలిస్తారు. సదస్సుల్లో వచ్చ విజ్ఞాపనల్ని 45 రోజుల్లో పరిష్కరించాలని లక్ష్యంగా ప్రభుత్వం టార్గెట్ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, పోలిపల్లి సర్పంచ్ కర్రోతు వెంకటరమణ, లింగాలవలస సర్పంచ్ బుగత లలిత, అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం



గరుగుబిల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి షణ్ముఖరాజు తోటపల్లి జట్టు ట్రస్టు ఆరోగ్య పోషణ క్యాకర్తలకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమం కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో గ్రామ సంఘ సభ్యులు 50 మందికి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత సంపద ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా ఆరోగ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో పేదశల్ల నుంచి ధనవంతులు వరకు ఆరోగ్యం కాపాడుకునే విషయంలో చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆపరాలు తదితర వినియోగించుకుని వారి ఆరోగ్యాలను అఇన్న రకాల పోషకాలు కలిగిన పదార్థాలను ప్రకృతి వ్యవసయం పద్దతులు పండించే ఉత్పత్తును వినియోగించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం బాగుండాలంటే మంచి ఆహారం తీసుకోవాలన్నారు. రెండవ రోజు సిబ్బందికి రెడ్డి శ్యామల పొలంలో ఏటిఎం మోడల్ చూపించి ఆదాయాలు ఖర్చులు సిబ్బందిపై వివరించడం జరిగింది. కార్యక్రమంలో స్టేట్ రీసోర్స్ పర్షన్ ఎన్.వెంకటసత్య, ఎఎఫ్‌ఎలు జి.అన్నపూర్ణ, శోభ శారద, యశోద, అంబోజి, తదితరులు పాల్గొన్నారు.

# వరి నూర్పుడు యంత్రంతో గాయపడ్డ వ్యక్తి

మక్కువ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

దబ్బగడ్డ పంచాయతీ బోరింగ్ వలన గ్రామానకిఇ చెందిన తాడంగి కృష్ణ ప్రమాదవశాత్తూ వరి చేరు నూర్పుతుండగా నూర్పు యంత్రంలో పడి చేతిని కోల్పోయాడు. తోటి రైతులు అప్రమత్తమై యంత్రాన్ని ఆపేశారు. ప్రమాదం జరిగిన వెంటనే పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి గాయపడ్డ వ్యక్తిని తరలించారు. గాయపడ్డ వ్యక్తి ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

# క్రీడల్లో మంచి ప్రతిభను చాటాలి : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

క్రీడల్లో మంచి ప్రతిభను చాటాలని జిల్లా సూపర్‌వైజర్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఇందుకూరి యువరాజు తెలిపారు. ఈ నెల 14,15 తేదీల్లో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్న జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ జట్టు క్రీడాకారులకు మండలంలోని బొడ్డవర ఎమ్మెల్సీ రఘురాజు నివాసంలో రఘురాజు అయిన సతీమణి రాష్ట్ర టూరిజం డైరెక్టర్ సుధారాజు చేతుల మీదుగా గురువారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. యాభై వేలు విలువ చేసి యాభై మంది క్రీడాకారులకు దుస్తులు పంపిణీ అలాగే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాట్లు చేశారు. పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాజు అభినందనలు తెలుపుతూ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కార్యదర్శులు, అల్లూరి వెంకటరావు, మండా సుబ్బారావు, దర్మవరం ప్రభుత్వం హైస్కూల్ పీడి పి.శ్రీరాములు, జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యుడు, క్రీడాకారులు, బాడ్మంటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, GUNUPURAM DANALAKSHMI (New Name) W/o GUNUPURAM SRINIVASA RAO, Previously called GUNUPURAM DHANALAKSHMI resident of D.No.18-02-56, Vivek Colony, Church Street, Belagam, Parvathipuram, Parvathipuram Manyam District, Andhra Pradesh- 535501, Now changed my name from GUNUPURAM DHANALAKSHMI (Old Name) to GUNUPURAM DANALAKSHMI (New Name). Hence forth I will be called as GUNUPURAM DANALAKSHMI for all purpose.

శ్రీకాకుళం వార్త



## పారిశుద్ధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, డిసెంబర్ 12 ప్రభాతవార్త



పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్యం కోసం ఫాగింగ్ యంత్రాలను గురువారం ప్రారంభించారు. స్వచ్ఛ ఆమదాలవలసగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పట్టణంలో దోమల నివారణ కోసం రెండు ఫాగింగ్ మిషన్లు, ఏడు స్ప్రేయర్లు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచుతూ పరిసరాల పరిశుభ్రత పాటించేందుకు సహకరించాలని తెలియజేశారు. మున్సిపాలిటీలో ఇటీవల మురుగు కాలువల్లో నిల్వ ఉన్న పూడికలను యుద్ధప్రాతిపదికన తొలగించినట్లు తెలిపారు. ఈ పూడిక తొలగింపుల కోసం ప్రత్యేక నిధులను ప్రభుత్వం నుంచి తీసుకు వచ్చి పనులను వేగవంతంగా పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. పారిశుధ్యం మెరుగుపర్చాలంటే అందరి సహకారం ఉండాలని సూచించారు. తడి,పొడి చెత్తలను వేర్వేరుగా డంపింగ్ యార్డులకు తరలించి చెత్త నుంచి ఎరువులను తయారు చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం పని చేయాలన్నారు. మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, అనేపు రామకృష్ణ, పివికే రాజు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి



వీరఘట్టం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పిహెచ్‌సిలో పని చేసే వైద్యసిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వీరఘట్టం పిహెచ్‌సిని పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో ఫార్మాసిస్ట్‌గా పని చేస్తోన్న సవర సింహాచలం రెండు నెలలుగా మందుల మొక్క సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. దీనిని గమనించిన పీఓ ఆయనకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉమామహేశ్వరి, ప్రదీప్‌కుమార్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను సందర్శించిన ఎంపీడీఓ, ఎంఈఓ

కంచిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మండల పరిధిలో గల జిటీడబ్ల్యుఎ స్కూల్, నువ్వాగడ జిపిఎస్, నువ్వాగడ జిపిఎస్ నువ్వాగడ కాలనీ, జిపిఎస్ తుట్టాసాయి పాఠశాలలను ఎంపీడీఓ తిరుమలరావు, ఎంఈఓ 1 సప్పటి శివరాంప్రసాద్‌లు సందర్శించి మధ్యాహ్న భోజనంను విద్యార్థులతో కలిసి చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల సాదక బాధకాలు అడిగి తెలుసుకున్నారు.

## చొట్రాయిపురం ఎంపీపీ పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహం ప్రతిష్ట



కంచిలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

కంచిలి మండలం చొట్రాయిపురం ఎంపీపీ స్కూల్ ఆవరణలో గురువారం పూర్వవిద్యార్థులైన సైనిక ఉద్యోగులు సరస్వతిదేవి విగ్రహం ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా హెచ్ఎం తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారులు సప్పటి శివరాంప్రసాద్, కుంభి చిట్టిబాబు సరస్వతి విగ్రహంను ఆవిష్కరణ చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సోంపేట సీఐ పి.మంగరాజు పూజా కార్యక్రమంలో పాల్గొని, పచ్చని చెట్లు ప్రగతి మెట్లుగా ఉండాలని స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన సర్పంచ్ డొక్కరి బ్రహ్మానందం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, గణిత బోధినిలు పంపిణీ చేశారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుత సైనిక ఉద్యోగస్తులు బడ్డీ కామరాజు, కర్రి దుర్యోధన, బడ్డి రామారావు, బడ్డి పవన్, బడ్డి జీవన్‌రావు, బడ్డి రమేష్, బదకల ప్రశాంత్, బడ్డి సంజీవ్, బడ్డి ఉమాపతి, బడ్డి ఢిల్లీరావు, బదకల వసంత్, బదకల ప్రదీప్, బదకల ఆశిష్ కలిసి భారీ ఆర్ధిక సహాయంతో సరస్వతి విగ్రహం నిర్మించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్ల లింగమూర్తి, బదకల సన్యాసి, కోట వాసు, బడ్డి గంగాధర్, కర్రి నరసింహ, కర్రి సుందరరావు, బడ్డి రాజేష్, బడ్డి బాలరాజు, గుమ్మిడి రామదాసు, బూరగాం, మధుపురం, ఉప్పరిపేట, చిలకలమెట్ట, జలంత్రకోట పాఠశాలల యొక్క ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏఐ పాఠ్యాంశాలు

టెక్కలి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

డిజిటల్ భవిష్యత్తు కోసం విద్యార్థులను సిద్ధం చేయడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలల్లో ఏడో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు పాఠ్యాంశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రవేశ పెట్టనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది సాధారంగా మానవ మేధస్సు అవసరమయ్యే చోట పనులను చేయగల కంప్యూటర్ సిస్టమ్‌ల సృష్టి. ఈ పనులలో అనుభవం నుంచి నేర్చుకోవడం, నమూనాలను గుర్తించడం, సహజ భాషను అర్థం చేసుకోవడం వంటివి ఉంటాయి. ఏఐ రోజువారీ జీవితంలో అధునాతన సాంకేతికతను సజావుగా అనుసంధానించే వాయిస్ అసిస్టెంట్‌లు సిఫార్సు అల్గారిథమ్‌లు, సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల వంటి అనేక సాధనాలకు తగిన శక్తిని అందిస్తుంది.

## ఎమ్మెల్యే జోక్యం చేసుకుని నివగాం ఆర్టీసీ సముదాయం లీజును రద్దు చేయాలి

కొత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త




కొత్తూరు మండలం నివగాం ఏపీఎస్ ఆర్టీసీ కాంప్లెక్స్ లీజును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంశధార నదీ తీర గ్రామం నివగాం గ్రామ పంచాయతీ కేంద్రంలో ప్రజలు, ప్రయాణీకులు సౌకర్యార్థం 1995 సంవత్సరంలో నిర్మించిన ఆర్టీసీ సముదాయాన్ని 2024 మే 4 నుంచి 2034 మే 3 వరకు అనగా పదేళ్ల ప్రైవేటు వ్యక్తులకు ఆర్టీసీ అధికారులు లీజు మంజూరు చేయడం అన్యాయమని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రా-ఒడిషా రాష్ట్రాలకు సరిహద్దు గ్రామంలో ప్రజలకు, ప్రయాణీకులకు విలువ లేకుండా చేయడం దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తూరు నుంచి పలాస, పలాస నుంచి మాతల మీదుగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారని, ప్రైవేటు బస్సులు, ఓఆర్ఎస్ ఆర్టీసీ బస్సులు వస్తుంటాయని, ప్రతి రోజూ వందలాది మంది ప్రయాణీకులు బస్సులు రాక కోసం వేచి ఉండడమే కాకుండా సేద తీర్చుకునేందుకు నిర్మించే ప్రభుత్వ ఆర్టీసీ కాంప్లెక్స్‌ను శ్రీకాకుళం జిల్లా ఆర్టీసీ అధికారులు 10 సంవత్సరాలు లీజుకు ఇవ్వడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నివగాం జెడ్పీహెచ్ పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే కాంప్లెక్స్ లీజు పట్ల జోక్యం చేసుకుని ప్రజలు, ప్రయాణీకులు సౌకర్యార్థం అధికారులు ఇచ్చిన లీజును రద్దు చేసి నివగాం సముదాయాన్ని అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, ఆలవెల్లి రాంబాబు, పూర్ణచంద్ర పట్నాయక్, లోపింటి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే గ్రామాలు అభివృద్ధి

కోటబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



తెలుగుదేశం ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఆయన గురువారం మండలంలో గల నిమ్మాడ పంచాయతీ తులసిపేట గ్రామంలో పలురోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఎక్కడ రోడ్లు, డ్రైనేజీలు వేసిన పాపాన పోలేదని, దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు వేయడంతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



### టెక్కలి ఆర్‌డిఓ కృష్ణమూర్తి

కోటబొమ్మాళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలో రైతులు విక్రయించే ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని టెక్కలి ఆర్‌డిఓ ఎన్.కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండలం వాంగ్రాడ గ్రామంలో రైతులు విక్రయించే ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు సక్రమంగా మంచి నాణ్యమైన పంట పండిందని, దీనికి వాతావరణం కూడా సహకరించిందన్నారు. అందుకే రైతులు ధాన్యంలో ఎటువంటి తేమ లేకుండా ఎండబెట్టి విక్రయించాలని ఆయన సూచించారు. అలాగే పంట దిగుబడి, తదితర అంశాలను రైతులకు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు అదే పంచాయతీ నర్సింగపల్లిలో ల్యాండ్ కన్వర్సన్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ ఆర్.అప్పలరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదమరిస్తే ప్రమాదమే!

### ప్రమాదకరంగా మారిన గుంత



రాజాం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాజాం నుంచి బొబ్బిలి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గుంతను తీసి తూతూ మంత్రంగా కప్పి వదిలి వేయడంతో రాత్రి సమయాల్లో అటుగా ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడవల్సిన పరిస్థితి నెలకొంది. గత మూడు రోజులు క్రితం మంచినీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతుల గురించి తవ్వేసిన గుంతను ఈ విధంగా కప్పి ఉంచడంతో ఈ గుంత ప్రమాదకరంగా మారింది. ఈ గుంత విషయంలో అధికారులు స్పందించకపోతే పెను ప్రమాదంగా మారే అవకాశం లేకపోలేదు.

## నాణ్యత లోపంతో రహదారులకు గుంతలు

రాజాం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



గత ప్రభుత్వంలో అధికారులు నిర్లక్ష్యం, నాణ్యత పరమైన లోపాలు వలన రాజాం నుంచి బొబ్బిలి వెళ్లే ప్రధాన రహదారులు దెబ్బతినే పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక ఆర్‌సిఎం చర్చి ఎదురుగా కొద్దిరోజులుగా పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో వాహన దారులు చాలా ఇబ్బందులు పడవల్సి వస్తోంది. రహదారులు దెబ్బతిని రాళ్లు తేలిపోవడంతో గుంతలుగా ఏర్పడి ఎక్కడ ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనన్న భయంతో వాహనదారులు నానా అవస్థలు పడే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కాలంలో ఈ రహదారిలో గుంతలు ఏర్పడడం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. ఇది ముమ్మాటికి ఆర్‌అండ్‌బి అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది.

## ఎన్‌పిసిఐ బ్యాంక్ ఖాతాలు పురోగతి సాధించాలి : ఎంపీడీఓ



సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఎన్‌పిసిఐ బ్యాంక్ ఖాతాలు తెరవడంలో సచివాలయం సిబ్బంది పురోగతి సాధించాలని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. బుధవారం మండనాయుడుగూడ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ హౌస్‌హోల్డ్ సర్వే వేగవంతం చేయాలని, మిస్సింగ్ సిటిజెన్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది విధులకు ప్రతిరోజు ఆన్‌లైన్‌లో ఉదయం 10.30 గంటలకు హాజరు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, ఎస్.రాజ్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ సంధ్య, మహిళా పోలీస్ రాజేశ్వరి, డిజిటల్ అసిస్టెంట్ దిలీప్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## లిక్విఫైడ్ గ్యాస్ వాడకంపై జాగ్రత్తలు పాటించాలి

సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త



లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్‌వాడకంపై జాగ్రత్తలు పాటించాలని పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక గిరిజ సంక్షేమ గురుకుల బాలుర రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. లీకేజీ గుర్తించిన తర్వాత లీకైన గ్యాస్ వాతావరణంలో 1.8 శాతం కంటే తక్కువ వచ్చే వరకు లీకేజీ జరిగిన దగ్గర ఎటువంటి విద్యుత్ ఉపకరణాలు ఆన్ ఆఫ్ చేయరాదన్నారు. ఆన్‌లో ఉంటే ఆన్‌లో, ఆఫ్‌లో ఉంటే ఆఫ్‌లో ఉంచాలన్నారు. వెంటిలేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

## సచివాలయంలో మిస్సింగ్ సిటిజెన్ వివరాలు



సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

సచివాలయంలో మిస్సింగ్ సిటిజెన్ వివరాలు డిజిటల్ అసిస్టెంట్ ద్వారా తెలుసుకోవచ్చని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. గురువారం సోమగండి సచివాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా మిస్సింగ్ సిటిజెన్ యొక్క వివరాలను వారి యొక్క బయోమెట్రిక్ ద్వారా నమోదుచేయడం జరుగుతుందన్నారు. మిస్సింగ్ సిటిజన్ హౌస్‌హోల్డ్ సర్వేలో నమోదైన గ్రామస్తులు మిస్సింగ్ సిటిజన్ సర్వేలో తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా వివరాలను పొందుపర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోమగండి కిరప పంచాయతీ కార్యదర్శి ఎస్.సింహాచలం, వీఆర్వో తులసిబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ అక్కరాజు, మహిళా సంరక్షణ అధికారి యమున, డిజిటల్ అసిస్టెంట్ రంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వినోద, విజ్ఞాన విహారయాత్ర

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



జ్ఞానభారతి పాఠశాలలో ప్రి ఫౌండేషన్, ఫౌండేషన్ (ప్రికేజీ నుంచి 2వ తరగతి) విద్యార్థులకు జ్ఞానభారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సీఈఓ కార్యదర్శి జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో వినోద, విజ్ఞాన, విహారయాత్ర నిర్వహించారు. బెల్లుపడ వద్ద మినీ కైలాసగిరిగా పిలవబడుతున్న శుద్ధికొండ (శివానంద గిరి) కనుమ కొండపై విద్యార్థులతో కలిసి ఈవినోద విజ్ఞాన విహారయాత్రను నిర్వహించారు. విద్యార్థులను జట్లుగా విడదీసి వినోదంతో కూడిన విజ్ఞానాన్ని అందించే పలు ఆటలను నిర్వహించడం జరిగిది. కొండ ప్రాశస్త్యాన్ని చరిత్రను వివరించారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు ఎంతో ఆనందంగా గడిపారు. పాటలకు డ్యాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇందుభూషణ్ పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఆదరపు పారిపాలన అధికారిణి సయ్యద్ సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్‌కుమార్, మదీనా తదితరులు పాల్గొన్నారు.

## తనయుడు చితికి నిప్పు పెట్టిన తల్లి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



పున్నమ నరకాలు నుంచి తప్పించేవాడు తనయుడు అని అంటారు. తల్లిదండ్రులు మరణిస్తే వారికి తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించి అంతిమ యాత్ర చేయాల్సిన కొడుకు. అలాంటిది ఆ కొడుకు మృతదేహానికి తలకొరివి పెట్టాల్సి వస్తుందని ఆ తల్లి కలలో కూడా అనుకోలేదు. విధి ఆడిన వింత నాటకంలో ఆ కుటుంబం మగ దిక్కు కోల్పోయింది. రైల్వేస్టేషన్ రోడ్డు చక్రపాణివీధికి చెందిన లక్ష్మిరెడ్డి రాజు (33) అనారోగ్యం కారణంగా బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. పేద కుటుంబానికి చెందిన రాజు గత నాలుగేళ్లుగా స్థానిక మెయిన్‌రోడ్డులో సురింగిరాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా చిన్నపాటి చికెన్ సెంటర్ నిర్వహించుకుంటున్నారు. ఇతనికి భార్య రోజా, కుమార్తె సిరి (11), ఐదేళ్ల కుమారుడు ఓంకార్, తల్లి రమా ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే అతను చనిపోవడంతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. మగ దిక్కు లేకపోవడంతో కుమారుని చితికి తల్లి రమా నిప్పంటించి దహన సంస్కారాలు నిర్వహించారు. దీంతో సంఘటన చూసిన వారు కన్నీళ్లు పెట్టుకున్నారు.

## నీటి సంఘాల ఎన్నికలకు దృష్టి సారించండి : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని ఓటర్ జాబితాలు సరి చూసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరం వద్ద పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి, ఆముదాలవలస మండలాలకు సంబంధించి పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీసీలు వారీగా జాబితాల వివరాలు బరిలో నిల్చోబోయిన అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నాయకులందరూ సమన్వయంతో పని చేసి గెలుపు లక్ష్యంగా పని చేయాలన్నారు. 14న నామినేషన్ల ప్రక్రియలో పాల్గొని టీడీపీ తరపున అభ్యర్థులకు మద్ధతు పలకాలన్నారు. ఈ సందర్భంగా పలువురు తమకు ఛైర్మన్ పదవులు కావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మొదలవలస రమేష్, సనపల ఢిల్లేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పైడి సత్యప్రసాద్, శివ్వాల సూర్య, తమ్మినేని అమర్నాథ్, తమ్మినేని నాని,ఆనేపు రామకృష్ణ, చిగురుపల్లి రామ్మోహన్‌రావు, అన్నెపు రాము, బి.వి.రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నోజూ ధృవపత్రంతో భూసర్వేలో సమస్య పరిష్కారం

### ఎమ్మెల్యే కొండ్రు, ఆర్డీఓ సత్యవాణి

రేగిడి, డిసెంబర్ 12 ప్రభాతవార్త




భూ సమస్యను నోజూ ధృవపత్రంతో భూసర్వేలో పరిష్కారం చేస్తామని ఎమె ్మల్యే కోండ్రు మురళీమోహన్, ఆర్డీఓ సత్యవాణిలు అన్నారు. ఈ మేరకు గురువారం తునివాడలో రెవెన్యూ సదస్సులకు ఎమ్మెల్యే మురళీమోహన్, ఆర్డీఓ సత్యవాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూ సమస్య ఉన్న కుటుంబాలకు నోజూ ధృవపత్రంతో భూ రీసర్వే ద్వారా సమస్య పరిష్కారం కాగలదని తెలిపారు. భూ రికార్డులో చేర్పులు, మార్పులు, ఆధార్ లింకు వంటి చిన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తునివాడ గ్రామంలో రిజిస్టర్ డాక్యుమెంట్స్ ఉన్న ముగ్గురు తమ భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేయాలని అర్జీలు చేసుకున్నారు. భూసమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు సరైన వేదిక అని అన్నారు. ఇన్‌చార్జ్ తహశీల్దార్ చిన్నారావు, సీనియర్ అసిస్టెంట్ మురళి, వీఆర్వో మధు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్‌లో సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

సీతంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలో 9 సెక్టార్లు పరిధిలో 231 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిని పర్యవేక్షించడానికి తొమ్మిది మంది సూపర్‌వైజర్లు విధులు నిర్వహించవల్సి ఉంది. అయినప్పటికి నలుగురు సూపర్‌వైజర్లతోనే నెట్టుకొస్తున్నారు. కార్యాలయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది ఎల్‌డిసి, యుడిసి కంప్యూటర్ ఆపరేటర్ బిపిఏ కేటగిరిలకు చెందిన సిబ్బంది లేకపోవడం వలన అత్యవసర పరిస్థితుల్లో సమాచారం ఇవ్వడానికి ఇబ్బందులు పడవల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలులో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర కీలకం. వీరికి అనేక యాప్‌ల ద్వారా సమాచారం ఇవ్వవలసి ఉంది. అయితే సరిపడ సిబ్బంది లేకపోవడం వీరి నిర్వహణ కష్టతరంగా మారింది. ఏజెన్సీ ప్రాంతం కావడం మారుమూల ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తుండడం వలన సరిపడా సూపర్‌వైజర్లు లేకపోవడంతో ఒక్కొక్క సూపర్‌వైజర్ 50 అంగన్వాడీ కేంద్రాలు పర్యవేక్షించవల్సిన పరిస్థితి ఉంది. ఈ విషయమే సీడీపీఓ రంగలక్ష్మి వద్ద ప్రస్తావించగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్లు కార్యాలయ సిబ్బంది నియామకం చేపట్టినట్లయితే ఇబ్బందులు ఉండవని ఆమె స్పష్టం చేశారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



సీతంపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లో త్రాగునీరు, వైద్యం మెరుగుపర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. గురువారం సీతంపేట పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని అదే విధంగా వైద్యం అందని గ్రామాలపై తనకు తెలియజేయాలని వాటిని పరిష్కరించడానికి మొదట ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి ఇన్‌చార్జ్ హిమరక పవన్, సవరతోట ముఖలింగం, కూర్మారావు, హిమరక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలు పరిష్కరించుకోండి

జలుమూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని శ్రీముఖలింగం, శ్రీమన్నారాయణపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని స్థానిక ఎమ్మార్వో జే.రామారావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యలకు ఈ సదస్సులో పరిష్కారం లభిస్తుందన్నారు. గతంలో నిర్వహించిన రీసర్వేలో మార్పులు, చేర్పులు ఉంటే కూడా అర్జీలను సమర్పించాలన్నారు. శ్రీముఖలింగం నుంచి 24, శ్రీమన్నారాయణపురం నుంచి 1 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్, ఎంపీటీసీ, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, ఈఓ ప్రభాకరరావు, శ్రీమన్నారాయణపురం సర్పంచ్ బగ్గ గోవిందరావు, రైతులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటీ విద్యార్థి విద్యార్థి ఆత్మహత్య

శ్రీకాకుళం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విద్యలయం విద్యార్థి ఆత్మహ త్య వసతి గృహంలో మూడో ఫ్లోర్ నుంచి బుధవారం అర్ధరాత్రి దూకిన విద్యార్థి శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో క్యాంపస్ అంబులెన్స్ లో చేర్పించిన అధికారులు చికిత్స పొందుతూ విద్యార్థి మృతి ఎస్ఎం పురం క్యాంపస్లో సివిల్ ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతున్న ఆర్. ప్రవీణ్ నాయక్ కిమ్స్ ఆస్పత్రి చేరుకున్న డైరెక్టర్ కె వి జి డి బాలాజీ, పరిపాలన అధికారి ముని రామ కృష్ణ,ఎస్సై సందీప్ కుమార్ మృతి చెందిన విద్యార్థి ది ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం విద్యార్థి మృతి కారణం పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సి.హెచ్ వివేకానంద గురువారం సాయంత్రం శ్రీకాకుళం పట్టణ పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో నిన్న అనగా 11 వ తేదీ రాత్రి ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థి రమావత్ ప్రవీణ్ ఆత్మహత్య కు గల కారణాలు, కేసు నమోదు, దర్యాప్తు తదితర అంశాలపై డీఎస్పీ వివేకానంద్ జె.ఆర్ పురం సిఐ అవతారం తో కలసి వివరాలు వెల్లడించారు.

# ఫ్రిజ్‌లో ఎన్ని రోజులు పెట్టవచ్చు ?



ఫ్రిజ్‌లో పెడితే పదార్థాలు పాడైపోవు అనుకుంటారు చాలామంది. కానీ వాటికీ ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. అంతేకాదు. అవి చూడ్డానికి, రుచికి బాగానే ఉంటాయి. కానీ మన ఆరోగ్యాన్ని పాడు చేసే బ్యాక్టీరియా వాటిలో అభివృద్ధి చెందుతుంది అంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ పదార్థం ఎప్పుడు ఫ్రిజ్‌లో పెట్టాలి? ఎన్ని రోజులు ఉంచాలి? తెలుసుకుందాం..

- ఏ కాలంలోనైనా ఫ్రిజ్‌లో ఉష్ణోగ్రత 40 డిగ్రీల ఫారన్‌హీట్ (4.4 డిగ్రీల సెల్సియస్)కు మించకుండా చూసుకోవాలి.
- పాలు, పాల పదార్థాలు, మాంసం, కోడిగుడ్లు, చేపలు.. వంటి త్వరగా పాడైపోయే పదార్థాలు బయటి నుంచితెచ్చిన రెండు గంట ల్లోపే ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ఒకవేళ బయట ఉష్ణోగ్రత 90 డిగ్రీల ఫారన్‌హీట్ (32.2 డిగ్రీల సెల్సియస్) కంటే ఎక్కువగా ఉన్నట్లయితే తెచ్చిన గంటలోపే ఈ పదార్థాల్ని ఫ్రిజ్‌లో పెట్టాలి.
- గడ్డకటిని పదార్థాలను కిచెన్ ప్లాట్ ఫామ్, టేబుల్‌పై పెట్టి వాటంతటవే కరిగిపోతాయి అని వదిలేయడం మంచిది కాదు. ఎందుకంటే గది ఉష్ణోగ్రత వద్దకు చేరేసరికి ఆయా పదార్థాల్లోని బ్యాక్టీరియా రెండింతలవుతుంది. కాబట్టి కౌంటర్ టాప్స్‌పై పెట్టి ఘనీభవించిన పదార్థాల్ని అస్సలు కరిగించకూడదు. నీటిలో/ మైక్రోవేవ్ ఒవెన్‌లో పెట్టి కరిగించడం సురక్షితం.
- సూప్స్, ఇతర కూరల్ని 'కాయగూరలు లేదా ఇతర మాంసాహారం కలిపి తయారుచేసినా) మూడు నాలుగు రోజుల వరకు ఫ్రిజ్‌లో నిల్వ చేయచ్చు.
- మిగిలిపోయిన ఆహార పదార్థాలు (మాంసం, పౌల్ట్రీ, చికెన్ నగెట్స్/ ప్యాటీస్, పిజ్జా.. వంటివి ఫ్రిజ్‌లో మూడునాలుగు రోజులు ఉంచచ్చు.

అలాగని అన్ని పదార్థాలను రోజుల తరబడి ఫ్రీజర్లో పెట్టి ఎప్పుడో వినియోగించడం కరక్ట్ కాదు. అయితే సాధ్యమైనంతవరకు మనం తీసుకునే ఆహార పదార్థాల్ని తాజాగా, పరిశుభ్రంగా, అప్పటికప్పుడు వండుకొని, వేడివేడిగా తీసుకోవడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి వీలైనంత వరకు మిగిలిపోయిన అన్ని పదార్థాలనీ ఫ్రిజ్‌లో తోసేయకుండా జాగ్రత్త పడడం మంచిది. ▫

# యూట్యూబ్‌లో నీట్ పాఠాలు చెబుతూ..



చిన్నతనంలోనే డాక్టర్ కావాలని కలలు కంది ఆ అమ్మాయి. అయితే ఆమె కుటుంబంలో, వాళ్ల ఊర్లో అంతకుముందు మెడిసిన్ చేసిన వారెవరూ లేరు. దానికి తోడు ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతమాత్రమే! 'అంత పంతం ఎందుకు? నువ్వు డాక్టర్వి కాలేవు... అన్నారు. ఇరుగుపొరుగు వాళ్లు! అయినా డాక్టర్ కావాలన్నఆమె కలలకు ఇవేవీ అడ్డుపడలేదు. ప్రభుత్వ అయినా కాలేజీ కష్టపడి చదివింది. తల్లిదండ్రుల సహకారం కూడా తోడవడంతో నీటిలో ఉత్తీర్ణురాలై ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. మరి, డాక్టర్ కావడమంటే మాటలు కాదు.. లక్షల కొద్దీ ఫీజు కట్టాల్సి ఉంటుంది. అయినా వెనకడుగు వేయలేదామె. యూట్యూబర్ రాణిస్తూనే.. అలా సంపాదించిన డబ్బుతో ఎంబీబీఎస్ పూర్తిచేసింది. ప్రస్తుతం తన యూట్యూబ్ ఛానల్ వేదికగా వచ్చే ఏడాది నీట్ పరీక్షకు సిద్ధమవుతోన్న విద్యార్థులకు ఉచితంగా పాఠాలు చెబుతోన్న రక్షిత స్ఫూర్తిదాయక జర్నీ ఇది! 'నీ వల్ల కాదు' అన్నారు! హరియాణాకు చెందిన రక్షిత సింగ్ మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. డాక్టర్ కావాలన్నది ఆమె చిన్ననాటి కల. అయితే వారి కుటుంబంలో కానీ, ఆమె గ్రామంలో కానీ గతంలో ఎంబీబీఎస్ చదివిన వారెవరూ లేరు. దాంతో చుట్టుపక్కల వారు నువ్వు అమ్మాయిని అంత పట్టుదల ఉండకూడదు.. డాక్టర్ కావడం అంత సులభం కాదు.. ఈ చదువు నీ వల్ల కాదు.. అన్నారు. అయినా రక్షిత వాటిని లెక్క చేయలేదు. ప్రభుత్వ కాలేజీలో చదువుకుం టూనే నీట్లో ఉత్తీర్ణత సాదించింది. అయితే వైద్య విద్య పూర్తి చేయాలంటే లక్షల కొద్దీ డబ్బు కావాలి. తన తండ్రి సహాయం చేసినా.. ఆ మొత్తం సరిపోలేదు. అందుకే తాను ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో చేరినప్పట్నుంచే సొంతంగా సంపాదించాలనుకుంది రక్షిత. ఈ కోరికనే ఓ ఇన్‌స్టిట్యూట్‌లో పాఠాలు భోదించేందుకు దరఖాస్తు చేసుకుంది. కానీ, వారి నుంచి తిరస్కరణ ఎదురవడంతో 2030లో తనే సొంతంగా ఓ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించింది. ఈ ఉంటే నీట్ సిలబస్ను ఉచితంగా బోదిస్తోందామె.



**ఉచితంగా పాఠాలు:** యూట్యూబ్ ఛానల్ ప్రారంభించిన మొదట్లో కేవలం నీట్ సన్నద్ధతకు సంబంధించిన ప్రణాళిక మెలకువలను మాత్రమే వీడియో రూపంలో పోస్ట్ చేస్తుంది. అయితే ఆ వీడియోలకు మంచి స్పందన రావడంతో పూర్తి సిలబస్‌కు సంబంధించిన వీడియోలు పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా క్రమంగా ఆదరణ పెంచుకుంటూ పోయిన రక్షిత యూట్యూబ్ ఛానల్‌కు ప్రస్తుతం దాదాపు 13 లక్షల మంది సబ్స్క్రైబర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ వేదికగా వచ్చే ఏడాది నీట్ పరీక్షకు సన్నద్ధమవుతోన్న విద్యార్థులకు ఉచితంగా పాఠాలు బోధిస్తోందామె. లక్షల కొద్దీ డబ్బు సంపాదిస్తోంది.

అలాగే ప్రముఖ పుస్తక ప్రచురణ సంస్థ 'ఎద్యుకార్డ్' బృందంతో కలిసి 2025లో ప్రీవియస్ ఇయర్ క్వశ్చన్స్' పేరుతో పుస్తకం రాసింది. ఈ పుస్తకం విడుదలైన వారం రోజుల్లోనే అమెజాన్‌లో 'బెస్ట్ సెల్లర్ పుస్తకం' గా నిలిచింది. నాలుగేళ్ల పాటు కష్టపడి చదివి.. ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో డాక్టర్‌గా సేవలందిస్తున్న రక్షిత.. ఇటు యూట్యూబర్‌గా రాణిస్తూ, అటు తన పాఠాలు, ఎగ్జామ్ టిప్స్‌తో నీట్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతోంది. నా అమ్మ నాన్నే నా బలం, బలం ఆయనిచ్చిన ప్రోత్సాహమే ప్రస్తుతం నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. నేను సాధిస్తానో లేదోనని సందేహిస్తే నాపై పూర్తి నమ్మకముంచారాయన. ఈ రోజూ ఓ డాక్టర్గా అందరితో ప్రశంసలందుకుంటున్నానంటే ఇదంతా నా 'పేరెంట్స్ చలవే' అంటోంది డాక్టరమ్మ. ఓవైపు యూట్యూబర్ గా రాణిస్తూనే.. మరోవైపు ఇన్‌స్టాగ్రామ్లో కూడా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలనూ పంచుకుంటోంది. ఈ ఓసారి 'నా జీవితంలో ఒక రోజు' అంటూ తన లైఫ్ స్టైల్ గురించి చెబుతూ తీసిన వీడియోను పోస్ట్ చేయగా.. దానికి దాదాపు 35 లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి. ఉదయాన్నే 5:30కు నా రోజు చేసాడు. ఫ్రెషప్ అయ్యాక ఎడ్యుకేటర్గా కంటెంట్‌కు సంబంధించిన కొన్ని నోట్స్ ని ప్రిపేర్ చేసుకుంటాను. నాకు సొంతంగా ఒక యాప్ ఉంది. అందులో నీట్‌యూజీకి సంబంధించి బయాలజీ తరగతులు బోధిస్తాను. మరో గంట నుంచి గంటన్నర వరకు సమయం తీసుకుంటాను. ఇప్పటికే సమయం 8.00 గంటలు అవుతుంది. ఆ తర్వాత అల్పాహారం తిని ఆసుపత్రికి వెళ్తాను. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ ఉంటుంది. లంచ్ తర్వాత యూట్యూబ్, ఇన్‌స్టా వీడియోలకు సంబంధించి షూటింగ్ చేస్తాను. ఆపై కాసేపు విశ్రాంతి తీసుకొని సాయంత్రం 6:30 నుంచి 7:00 గంటల వరకు మళ్లీ రౌండ్స్‌కు వెళతాను. ఈ బిజీ షెడ్యూల్‌లో ఓ అరగంట పాటు జిమ్కు సమయం కేటాయిస్తా.. వ్యాయామాలే నాలో ఎదురయ్యే ఒత్తిడి ఆందోళనను దూరం చేస్తాయి.." అని చెబుతోంది యువ డాక్టరమ్మ. ▫

# పెరుగుతో ఇవి వద్దు !



మన నిత్య జీవితంలో పెరుగును చాలా వంటకాల్లో భాగం చేసుకుంటాం. అయితే కొన్ని పదార్థాలతో పెరుగును కలపకపోవడమే మేలంటున్నారు నిపుణులు.

పెరుగుతో తయారుచేసే రైతాలో ఉల్లిపాయలు చాలామందికి అలవాటే అయితే ఈ కాంబినేషన్ అందరికీ పరిషత్తుని నిపుణులు చెబుతున్నారు. పెరుగులో ఉండే చలువ, ఉల్లిపాయల్లో ఉండే వేడి. ఈ రెండూ కలవడం వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు, చర్మ అలర్జీలు వచ్చే అవకాశాలు ఉన్నాయి చేపలు, పెరుగు.. ఈ రెండూ కలిపి తీసుకోకూడదన్న విషయం చాలామందికి తెలుసు! ఎందుకంటే ఈ ఉత్పత్తులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. తద్వారా అజీర్తి సమస్య తలెత్తుతుంది. అంతేకాదు.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటే మాంసాహారంతోనూ దీన్ని కలపకపోవడమే మేలంటున్నారు నిపుణులు. ఇక మినప్పప్పుతో చేసిన పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకుంటే గ్యాస్‌లో విరేచనాలు, కనుపుబ్బరం వంటి సమస్యలొస్తాయట. నూనె పదార్థాలు, పెరుగు కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ ప్రక్రియ నెమ్మదిస్తుందని చెబుతున్నారు. నిపుణులు, అలాగే ఈ కాంబినేషన్‌లో నీరసం, మగత వంటి వాటికి కారణమవుతుందట. ▫

# మొటిమలు ఉన్నప్పుడెలా?

**మామూలుగా అయితే ముఖం కడిగి, మాయిశ్చరైజర్ రాసేస్తాం. పగలైతే సన్‌స్క్రీన్ ఇది తప్పనిసరి. మరి మొటిమలుంటే అప్పుడెలా కేర్ తీసుకోవాలి అంటే...**



పగలు...: సబ్బు కాకుండా క్లెన్సర్ ఉపయోగించాలి. యాక్నే ఉంది కాబట్టి, దాన్ని పోగొట్టేదే వాడాలన్న నియమం లేదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇవి చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్ మరింత పెరుగుతుంది. కాబట్టి, సంతోషం... సల్ఫేట్లు లేని క్లెన్సర్ ఎంచుకుంటే సరి. క్రీముల్లోని నూనెలు యాక్నేని పెంచడానికి మాయిశ్చరైజర్ రాయకుండా ఉండొద్దు. చర్మానికి నష్టం. బదులుగా ఆయిల్ ఫ్రీ రకాలను ఏంచుకుంటే సరి. విటమిన్ బి, సి, ఐ, హైలురోనిక్ యాసిడ్, గ్లిజరిన్, సెరమైడ్స్ ఉన్న క్రీములు సాయపడతాయి. మామూలుగానే మొటిమలు ఇబ్బంది పెడతాయి. ఎండ వేడి సమస్యను మరింత జరిలం చేస్తుంది. కాబట్టి, కనీసం ఎస్పీఎఫ్ 30 ఉన్న సన్‌స్క్రీన్ రాయడం తప్పనిసరి.

**రాత్రుళ్లు..** సాయంత్రం డబుల్ క్లెన్సింగ్ తప్పనిసరి. అప్పుడే లోతైన శుభ్రత సాధ్యమవుతుంది. ఆపై యాక్నే ట్రీట్మెంట్... అంటే సాల్సిలిక్ యాసిడ్, బెంజాల్ పెరాక్సైడ్ వంటి సీరం లేదా జెల్ రాయాలి. ఆపై మాయిశ్చరైజర్ రాయాలి. ఇంకా... బయటికి వెళ్లొచ్చి, మేకప్తో అలాగే పడుకోవద్దు. ఈ చర్య మొటిమలను పెంచుతుంది. మొటిమలను తాకడం, గిల్లడం లాంటివి చేయొద్దు. అతిగా రుద్దడం, స్క్రాబ్ చేయడమూ సమస్యను పెంచుతుంది. ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరి.. ▫

# ఆలూ మంచూరియా



ఆలు గడ్డలు: రెండు, కార్న్‌ఫ్లోర్: ఒక టేబుల్ స్పూన్, మైదా పిండి: రెండు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, డార్క్ సోయా సాస్: ఒక టీస్పూన్, టమాట కెచప్: ఒక టేబుల్ స్పూన్, అజినమోటో: అర టీస్పూన్, చైనీస్ చిల్లీ పేస్ట్: ఒక టేబుల్ స్పూన్, ఉల్లిగడ్డ: ఒకటి (చిన్నది), పచ్చిమిర్చి: రెండు, తరిగిన ఉల్లికాడలు: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా, అల్లం: అంగుళం ముక్క, వెల్లుల్లి: నాలుగు రెబ్బలు, చక్కెర: అర టీస్పూన్, తెల్లమిరియాల పొడి: అర టీస్పూన్, వెనిగర్/ నిమ్మ రసం: ఒక టీ స్పూన్.

**తయారీ విధానం :** ఆలు గడ్డల తొక్కతీసి, ముక్కల్లా కోసి మరిగే నీళ్లలో కొద్దిగా ఉప్పు వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. ఒక గిన్నెలో చల్లారిన ఆలుగడ్డ ముక్కలు, చిటికెడు ఉప్పు, మైదా, కార్న్‌ఫ్లోర్ వేసి కొద్దిగా నీళ్లు చల్లి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడానూనెపోసి.. ఆలుగడ్డ ముక్కలను విడివిడిగా దోరగా కాల్చుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ నూనెవేసి, బాగా వేడయ్యాక సన్నగా తరిగిన అల్లం, వెల్లుల్లి, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి వేసి బాగా వేగాక.. మిరియాల పొడి, ఉప్పు, చక్కెర, సోయాసాస్, టమాట కెచప్, చిల్లీ పేస్ట్, అజినమోటో, తెల్లమిరియాల పొడి, వెనిగర్ వేసి అరకప్పు నీళ్లపోసి బాగా ఉడికించాలి. ఆ మిశ్రమంలో ముందుగా వేయించిన ఆలుగడ్డ ముక్కలను కలిపి పైనుంచి ఉల్లి కాడల తురుము వేసుకుంటే వేడివేడి ఆలూ మంచూరియా సిద్ధం. ▫

# సన్‌ఫ్లవర్ గింజలతో మెరుపు !



చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే. ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.

**చర్మం శుభ్రపడటానికి..** సన్‌ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి. దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో భద్రపరచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని మెదను రుద్దుకొంటూ ఉంటే. చర్మం శుభ్రపడటంతోపాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

**పొడిబారిన చర్మానికి...** పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్ని మురికిని తొలగిస్తుంది.



చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్‌ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**మిశ్రమ చర్మతత్వం ఉంటే..** మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్‌ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి. దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్‌వాటర్ కలిపి మిశ్రంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు చర్మం సైతం అందంగా కనిస్తుంది. ▫

# ముగ్గులకు ఆహ్వానం

**ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.**



**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లీయర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

**ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.**

**Gmail: cheli@vaartha.com**

# శపించిన ధర్మరాజు

ఆధ్యాత్మికం



**కురుక్షేత్ర సంగ్రామం ముగిసింది. యుద్ధంలో మరణించిన** వీరులకు దహన సంస్కారాలు చేయిస్తున్నాడు ధర్మరాజు. అంతులో కుంతీదేవి వచ్చి అలవికాని పరాక్రమవంతుడైన కర్ణుడు, రాధేయుడు కాదు. నా కుమారుడే. సూర్య వరప్రసాదం వలన జన్మించిన ఆ మహానుభావుడికి కూడా తిలోదకాలివ్వు అంది. ఆ మాటలకు తల్లడిల్లిపోయాడు ధర్మరాజు. కర్ణుడు మా సోదరుడేనన్న విషయం ముందే

తెలుసుంటే, కౌరవ సైన్యం వ్యాకులం చెందకుండా నడుచుకునేవాళ్లం. ఇంత జననష్టం వాటిల్లేది కాదు అని దుఃఖిస్తూ వణుకుతున్నన స్వరంతో గోత్ర నామాదులు చెబుతూ కర్ణుడికి తిలోదకాలు అర్పించాడు. తన అన్నని చేజేతులా చంపుకున్నామని కుమిలిపోయాడు ధర్మరాజు. కర్ణుడు మా సోదరుడేనన్న విషయం ముందే

తెలిసుంటే, కౌరవ సైన్యం వ్యాకులం చెందకుండా నడుచుకునేవాళ్లం. ఇంత జననష్టం వాటిల్లేది కాదు అని దుఃఖిస్తూ వణుకు తున్న స్వరంతో గోత్ర నామాదులు చెబుతూ కర్ణుడికి తిలోదకాలు అర్పించాడు. తన అన్నని చేజేతులా చంపుకున్నామని కుమిలిపోయాడు ధర్మరాజు. అది చూసిన కుంతి నాయనా! ఈ జన్మ రహస్యాన్ని కర్ణుడికి చెప్పి నీ వైపు చేరమన్నాను. ఆ సమయంలో సూర్యభగవానుడు కూడా పుత్రుడి క్షేమాన్ని ఆలోచించి నేనే చెప్పింది నిజమేనన్నాడు. అయినా కూడా తాను దుర్యోధనుణ్ణి ఆశ్రయించానని, అతణ్ణి వదిలి రానని నిక్కచ్చిగా చెప్పిన కర్ణుడి గురించి నువ్వు బాధపడకు అని ఓదార్చింది. తల్లి మాటలను ధర్మరాజు ఏవగించుకున్నాడు. ఇకపై స్త్రీలందరూ రహస్యాన్ని దాచుకునే శక్తిని కోల్పోవుదురుగాక ! అని శపించాడు. ఆ శాపం వల్లే స్త్రీలు రహస్యాలను దాచుకోలేరు. వారి నోళ్లలో నువ్వు గింజైనా నానదు అన్న నానుడి వచ్చింది. ▫

# స్మార్ట్‌ఫోన్‌పై స్మార్ట్‌గా..



**అమ్మయిలు కొత్తగా స్మార్ట్ఫోన్ తీసుకోవడంతో యాప్స్ వినియోగం పెరిగింది. దీంతో కళ్లపై ఒత్తిడి పడి నిద్రలేమి, కంటి సమస్యలు మొదలయ్యాయి.**

ఇలా స్మార్ట్ఫోన్ వాడకంతో ఎదురయ్యే సమస్యలకు దూరంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈరోజుల్లో స్మార్ట్ఫోన్లోనే మెయిల్స్ సోషల్మీడియా చెక్ చేయడం, బిల్స్ చెల్లించడం వంటివన్నీ వేస్తాం. ఇలా రోజులో అత్యధిక సమయం ఫోన్ స్క్రీన్పైనే గడిపేస్తున్నాం. ఇలా ఎక్కువ సేపు ఫోన్నే చూస్తే దీన్నుంచి వచ్చే అత్యంత శక్తిమంతమైన నీలికాంతి కంటి లోతుల్లోకి చొచ్చుకువెళుతుంది. ఇది కంటిపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుంది. దీనివల్ల రెటీనాకు దీర్ఘకాలిక నష్టంవాటిల్లే ప్రమాదం ఉంది. కాలక్రమేణా ఈ కాంతి కుటి శుక్లం సహా పలురకాల నేత్ర సంబంధిత సమస్యలను తెచ్చి పెడుతుంది. ఇలాకాకుండా స్క్రీన్ నుంచి విడుదలయ్యే నీలి కాంతి తక్కువగా ఉండేలా జాగ్రత్తపడితే కొంతవరకు సమస్యలు రాకుండా ముందుగానే నివారించొచ్చు. అదెలాగంటే, ఫోన్ వినియోగించేటప్పుడు బ్లూఐ ఎక్స్పోజరూ, ఫోన్ బ్రైటెనెస్సూ తగ్గించాలి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో కళ్లకు కనిపించేంత మేరకే స్క్రీన్పై తక్కువ కాంతి ఉండేలా జాగ్రత్తపడాలి లేదా పూర్తిగా ఫోన్ ఆఫ్ చేయడం మంచిది. లేదంటే ఫోన్లోని నీలికాంతి నిద్రకు కారణమయ్యే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రభావితం చేసి నిద్రలేమికి దారితీస్తుంది.

**నైట్ మోడ్....** ప్రస్తుతం మార్కెట్లో స్మార్ట్ఫోన్లు హ్యాండీ నైట్ మోడ్ లేదా బ్లూ లైట్ ఫిల్టర్ సౌకర్యంతో వస్తున్నాయి. ఈ ఫీచర్ను ఎనేబుల్ వేయడం ద్వారా ఫోన్ నుంచి వచ్చే నీలికాంతిని కొంతమేర తగ్గించొచ్చు. కొన్ని సమయాల్లో ఫోన్లో నిమగ్నమై రెప్పలు వేయడం కూడా మరిచి పోతుంటాం. దీంతో కళ్లు పొడిబారతాయి. ఆ తర్వాత నీళ్లు రావడం, దురద వంటి పలు అలర్జీలు మొదలవుతాయి. అలాకాకుండా ఉండాలంటే కనీసం నిమిషానికొకసారి రెప్ప వేయడంవల్ల కళ్లు డీహైడ్రేట్ కాకుండా ఉంటాయి. అలాగే వీడియో కాల్ మాట్లాడుతున్నప్పుడు కంటికి కనీసం 16-18 దూరంలో ఫోన్ ఉంటే మంచిది. లేదంటే ఫోన్ నుంచి వచ్చే నీలికాంతి కంటిపై చెడు ప్రభావం కలిగిస్తుంది.

**విరామం...** ఫోన్ స్క్రోల్ చేయడంలో సమయం తెలీదు. కంటికి విరామం ఉండదు. అలాకాకుండా. మధ్యమధ్యలో కంటికి విశ్రాంతినివ్వాలి. ప్రతి గంటకు ఓసారి ఫోన్ ఆఫ్ చేయడం లేదా ఫోన్ పక్కన పెట్టడంవల్ల కళ్లు రిఫ్రెష్ అవుతాయి. ఇదిపాటు '20-20-20' నియమం ఉంది. దీన్ని పాటించడం మంచిది. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్లపాటు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడాలి. కళ్లకు ఇదొక వ్యాయామంగా పనిచేసి కావాల్సిన విరామాన్ని అందిస్తుంది. తిరిగి దృష్టి కేంద్రీకరించడానికి. ఈ నియమాలను పాటిస్తూ, మనసుపడి కొనుక్కున్న స్మార్ట్‌ఫోను స్మార్ట్ వాడేద్దాం! ▫

తెర

# కీర్తి సురేష్ వివాహం

తన లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోని తట్టిల్‌ను వివాహం చేసుకుంది కీర్తి. గురువారం గోవా వేదికగా హిందూ సంప్రదాయంలో ఈ వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజర య్యారు. ప్రస్తుతం పెళ్లి ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మనోళ్ళదే అసలు డామినేషన్ కీర్తి సురేష్ పసుపు, గ్రీన్ కలర్ కాంబినేషన్ చీర..రవిక ధరించింది. నుదిటిన బాసికం..పాపిడి బొట్టు..మెడలో పూల



మాలలు..తలలో మల్లెపువ్వులు ధరించి ఎంతో అందంగా ముస్తాబైంది. కొత్త పెళ్లి కూతురు కళ్లద్దాలతో ఫోజులివ్వడం ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. ఆ రకమైన బ్లాక్ గ్లాసెస్‌ని కీర్తి కళ్లకు ధరించింది. ఇక పెళ్లి కొడుకు కీర్తి మెడలో మూడు ముళ్లు వేస్తోన్న దృశ్యం చూడొచ్చు. ఆ సమయంలో కీర్తి భర్త వైపు చూస్తూ ఎంతో సంతోషపడుతుంది. మూడు ముళ్లు వేసిన అనంతరం భర్త ఆంటోనీ తట్టల్ కీర్తి నుదిటిన ప్రేమతో ముద్దాడారు. పెళ్లికూతురు.. పెళ్లి కొడుకులను పక్క పక్కనే కూర్చోబెట్టి పంతులు పెళ్లి క్రతవుకు సంబంధించిన పూజలు చేయించడంచూడొచ్చు. ఇక వివాహం అనంతరం కొత్త జంట మధ్యలోకి కీర్తి అమితంగా ఇష్టపడే మూగజీవి కుక్క పిల్లను చూడొచ్చు. దంపతులిద్దరు ఆ కుక్క పిల్లను ముద్దాడుతు ఫోటోలు దిగారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# 'అఖండ 2: తాండవం' రెగ్యులర్ షూట్ ప్రారంభం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఇది వారి మునుపటి స్మాష్ హిట్ ఖిఅఖండఖి కు ఇది సీక్వెల్, మరింత హై ఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామాను ప్రామిస్ చేస్తోంది. ఎం తేజస్విని నందమూరి సమర్పణలో ప్రతిష్టాత్మక 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఘనంగా లాంచ్ అయిన మూవీ, బాలకృష్ణ డే వన్ జాయిన్ కావడంతో అఖండ 2 రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. బోయపాటి తనదైన స్టయిల్‌లో బ్రెత్ టేకింగ్ ఫైట్ సీక్వెన్స్‌తో షూటింగ్‌ను ప్రారంభించారు. ప్రముఖ స్టంట్ మాస్టర్లు రామ్ లక్ష్మణ్ ఈ ఫైట్ సీక్వెన్స్‌ని సూపర్ వైజ్ చేస్తున్నారు. హైదరా బాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో షూటింగ్ జరుగుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ లాంఛింగ్ ఈవెంట్ నుంచి గ్రిప్పింగ్ మూమెంట్‌ను ప్రజెంట్ చేస్తూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఈ నేల అసురుడిది కాదు రా.. ఈశ్వరుడిది.. పరమేశ్వరుడిది..కాదని తాకితే జరిగేది తాండవం.. అఖండ తాండవం.. అంటూ పవర్ ఫుల్ డైలాగ్‌ని చెప్పారు బాలకృష్ణ. థమన్ కంపోజ్ చేసిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ద్వారా సీన్ ఇంటన్సిటీ మరింత పెంచింది, మ్యూజిక్ ఎడిషినల్ ఎనర్జీ, ఎక్సయిట్మెంట్‌ని యాడ్ చేసింది. దసరాకి సెప్టెంబర్ 25, 2025న సినిమా విడుదలవుతుందని వీడియో ద్వారా రివిల్ చేశారు. ఈ చిత్రంలో స్టార్ తారాగణం ఉంది, మిగతా నటీనటులను త్వరలో రివిల్ చేయనున్నారు. ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు వున్నాయి. అంచనాలకు తగ్గట్టుగానే డైరెక్టర్ బోయపాటి శ్రీను అఖండ 2ను అద్భుతంగా తీర్చి దిద్దుతున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ థమన్, సినిమా టోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్‌తో సహా అత్యున్నత సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. బాలకృష్ణ, బోయపాటి శ్రీను ఇద్దరికీ మేడిన్ పాన్ ఇండియా మూవీ



అఖండ 2 ఇండియా అంతటా విడుదల కానుంది. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: సి.రాంప్రసాద్, సంతోష్ డి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్ పీఆర్వో: వంశీ శేఖర్. మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'వారధి' మూవీకి సెన్సార్ పూర్తి

తెలుగు తెరపైకి మరో యూత్ ఫుల్ లవ్ స్టోరీ రాబోతుంది. రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై, పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలుగా, అనిల్ అర్కా విహారికా చౌదరి హీరో హీరోయిన్లుగా, శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ వారధి. తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీ కృష్ణ మాట్లాడుతూ, ఈ కథ యూత్‌ను ఎట్రాక్ట్ లవ్, రొమాన్స్, థ్రిల్లర్ ఉండటంతో అందరిని ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులందరికీ నచ్చే కథను అందించామనే నమ్మకం ఉందని తెలిపారు. ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సినిమా సాంకేతిక నిపుణుల కృషి, కథా కథనాల ప్రత్యేకత, నటీనటుల అభినయం చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని చిత్ర యూనిట్ పేర్కొంది. ఖివారధిఖిలో ప్రేమ, భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను కలిపి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేశారు. వారధి సినిమా ఈ తరానికి స్పెషల్ ట్రీట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. సమర్పణ: వెబ్జీయార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, బ్యానర్: రాధాకృష్ణ ఆర్ట్స్ జానర్:ప్రేమ, రొమాన్స్, థ్రిల్లర్, డ్రామా.

# 'స్వయంభూ' న్యూ పోస్టర్ రిలీజ్

నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ స్వయంభూ. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లెజండరీ వారియర్‌గా కనిపించనున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై బడ్జెట్, ఫస్ట్‌క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ కాన్వాస్‌పై పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త, నభా నటేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. తాజాగా నభా నటేష్‌కు బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె క్యారెక్టర్‌ని సుందర వల్లిగా పరిచయం చేస్తూ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. నభా నటేష్ న్యూ పోస్టర్‌లో రాయల్ ట్రెడిషనల్ లుక్‌లో బ్యూటీఫుల్‌గా కనిపించారు. సుందర వల్లి పాత్రలో సాఫ్ట్ అండ్ ఛార్మింగ్ స్మైల్‌తో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ



చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాకరన్ ప్రొడక్షన్‌డిజైనర్. తారాగణం: నిఖిల్, సంయుక్త, నభా నటేష్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్, శ్రీకర్, బ్యానర్: పిక్సెల్ స్టూడియోస్, సమర్పణ: ఠాగూర్ మధు సంగీతం: రవి బస్రూర్, డీవోపీ: కెకెసెంథిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: ఎం ప్రభాకరన్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జిటి ఆనంద్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

## రష్మిక నయా లుక్



# కొత్త సినిమా కోసం మేకోవర్‌లోకి 'కిరణ్ అబ్బవరం'

ఈ దీపావళికి క సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం. పీరియాడిక్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతోపాటు మలయాళంలోనూ మంచి వసూళ్లు సాధించింది. క సినిమా ఘనవిజయం ఇచ్చిన ఉత్సాహంలో ఆయన తన కొత్త సినిమాకు సిద్ధమవుతున్నారు. కేఎ 10 వర్కింగ్ టైటిల్ పెట్టుకున్న ఈ సినిమా వివరాలు త్వరలో



మేకర్స్ వెల్లడించనున్నారు. కిరణ్ అబ్బవరం తన కొత్తసినిమా కోసం స్టైలిష్ మేకో వర్‌లోకి మారిపోయారు. ఆయన కొత్త లుక్స్‌తో ఉన్న ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ట్రిమ్ కట్ హెయిర్‌తో కళ్లద్దాలు పెట్టుకున్న కిరణ్ అబ్బవరం కొత్తగా కనిపిస్తున్నారు.

# 'ఫియర్' ప్రీ రిలీజ్ ఈవెంట్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయమీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డ్సలను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఫియర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ ఐ ఆండ్రూ మాట్లాడుతూ హరిత ఫియర్ కథ చెప్పినప్పుడే ఈ సినిమాకు చాలా అవార్డ్స్ వస్తాయని ఆమెతో అన్నాను. ఈ చిత్రాన్ని ఎక్కడా కొత్త డైరెక్టర్ చేసినట్లు రూపొందించలేదు. ఫియర్ సినిమాకు పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. కోరుకుంటున్నా అన్నారు. నటుడు అమీన్ మాట్లాడుతూ హరిత నాకు ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ ఇచ్చి ఎంకరేజ్ చేశారు. ఆమె ఒక ట్రూ లీడర్. మా టీమ్‌ను కంఫర్ట్‌గా లీడ్ చేశారు. ఈ నెల 14న థియేటర్స్‌లో ఫియర్ మూవీ చూసేందుకు కలుద్దాం అన్నారు. నటుడు అనురాగ్ చింటు మాట్లాడుతూ నేను గతంలో అభి, హరిత చేసిన లక్కీ లక్ష్మణ్ మూవీలో నటించాను. ఇప్పుడు మళ్లీ ఫియర్ సినిమాలో అవకాశం ఇచ్చారు అన్నారు. నటుడు అప్పాజీ అంబరీష్ మాట్లాడుతూ, ఫియర్ సినిమాలో నటించేప్పుడు హరిత మమ్మల్ని ఫ్యామిలీ మెంబర్స్ లా చూసుకున్నారు. మనలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక భయం ఉంటుంది. ఆ భయాన్ని ఎలా అధిగమించాం అనేది గొప్ప విషయం. అలాంటి ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ ఈ చిత్రంలో చూస్తారు అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ, హరిత, అభి గతంలో లక్కీలక్ష్మణ్ అనే సినిమా చేశారు. అప్పటినుంచి



వాళ్లనుచూస్తున్నా అన్నారు. నటుడు షానీ మాట్లాడుతూ లక్కీలక్ష్మణ్ సినిమా కంప్లీట్ అవగానే హరిత, అభి ఫియర్ సినిమా స్టార్ట్ చేశారు. లక్కీ లక్ష్మణ్ తర్వాత వెంటనే ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఏంటి అనేది స్క్రీన్ మీదే చూడాలి. ఒక మంచి చిత్రంగా ఫియర్ పేరు తెచ్చుకుంటుంది అన్నారు. హీరో సొహైల్ మాట్లాడుతూ హరిత, అభితో లక్కీ లక్ష్మణ్ మూవీచేశాను. వీళ్లిద్దరూ చాలా జెన్యూన్ పర్సన్స్, సినిమా కోసం ధైర్యంగా అడుగు వేస్తారు. మనం లవ్ స్టోరీస్, థ్రిల్లర్స్, హారర్ మూవీస్ చూసి ఉంటాం. కానీ ఫియర్ సినిమాలో లవ్ స్టోరీతోపాటు థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్ కలిసిన ఒక కొత్త తరహా స్క్రీన్‌ప్లే ఉంటుంది. ఇలాంటి స్క్రిప్ట్ స్క్రీన్‌ప్లేతో తెలుగులో మూవీ రాలేదని చెప్ప గలను. ఫియర్ కంటెంట్ చాలా బాగుం ది. వేదిక పర్ ఫార్మెన్స్, అనూప్ మ్యూజిక్, ఆండ్రూ విజువల్స్ ఇవన్నీ హైలైట్ అవుతాయి. ఈ సినిమా తప్పకుండా థియే టర్స్‌లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు.

# ఈ నెల 20న 'యుఐ ది మూవీ'

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్ 'యుఐ ది' మూవీ చిత్రంతో రాబోతున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. రీసెంట్‌గా రిలీజ్ చేసిన వార్నర్ వీడియో ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. తాజాగా యుఎ ది మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. ఉపేంద్ర మిషన్ గన్‌తో డైనమిక్‌గా నిలుచున్న సెన్సార్ సర్టిఫికేట్ పోస్టర్ అదిరిపోయింది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గారిలీజ్ చేయనున్నారు. చాలా గ్యాప్ తర్వాత ఉపేంద్ర దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు వున్నాయి. లహరి ఫిల్మ్స్, వీనస్ ఎంటర్ టైనర్స్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మించారు. విజువల్‌గా, టెక్నికల్‌గా సినిమా అత్యున్నతంగా వుండబోతోంది. ఇప్పటివరకూ రిలీజ్ చేసిన ప్రతి ప్రమోషనల్ మెటిరియల్ సినిమాపై అంచనాలని పెంచింది. ట్రోల్, చీప్ సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ అయ్యాయి. రీసెంట్‌గా రిలీజైన వార్నర్ వీడియో నేషనల్ వైడ్ వైరల్ అయ్యింది. ఈ చిత్రంలో రీష్మా నానయ్య, మురళీ శర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య, సాధు కోకిల, మురళీ కృష్ణ, ఇంద్రజిత్ లంకేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. హెచ్‌సి వేణుగోపాల్ డీవోపీ కాగా, ఆర్ట్ డైరెక్షన్ శివ కుమార్ జె (కెజిఎఫ్1 అండ్ 2 ఫేమ్), విఎఫ్ఎక్స్‌ని నిర్మల్ కుమార్ (విక్రాంత్ రోనా ఫేమ్) పర్యవేక్షిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 20, 2024న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



# 'విడుదల 2' విడుదలకు రెడీ

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన విడుదల 1 చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం విడుదల2. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాత , శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు ఈ చిత్రం తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజయ్ సేతుపతి ఇటీవల చెన్నయ్‌లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రం విశేషాలను తెలియజేయడానికి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు నిర్మాత. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రయిలర్‌తో పాటు పాటల్లో కూడా మంచి టెంపో ఉంది. ఈ చిత్ర కథాంశాన్ని చెప్పాలంటే.. పరిపాలకుల అహంకారానికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే విడుదల2. ఈ చిత్రం తమిళ చిత్రం కాదు. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఈ చిత్రంలో పెరుమాళ్ పాత్రకు సేతుపతి నూటికి నూరు శాతం సరిపోయాడు. నక్సలైట్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్ ఆయన పండించిన విధానం అద్భుతం. నటుడిగా విజయ్ సేతుపతి ప్రేక్షకుల్లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. ఈ చిత్రం ఆయన పేరు మరింత పెరుగు తుంది.

ఏడుసార్లు నేషనల్ అవార్డు అందుకున్న వెట్రీమారన్ దర్శకత్వ ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అగ్ర హీరోలందరూ ఆయన దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. ఇక ఈ చిత్రానికి మ్యాస్ట్రో ఇళయరాజా ప్రళయం లాంటి సంగీతాన్ని అందించారు. ఇక విజయ్, వెట్రిమారన్, ఇళయరాజా ఇలాంటి కాంబినేషన్‌లో సినిమా అంటే ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈ చిత్రంలో పీటర్ హెయిన్స్ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాటాలు సమకూర్చాడు, మంజు వారియర్ సహజ నటన ఈ చిత్రానికి ప్లస్ అవుతుంది. విజయ్, మంజు వారియర్ మధ్య ఎమోషన్స్ సీన్స్ అద్భుతంగా ఉంటాయి. ఆ సన్నివేశాలు అందర్ని కంటతడిపెట్టిస్తాయి. డిసెంబర్ 20న తెలుగు, తమిళ భాషల్లో ఏక కాలంలో విడుదల కానున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దర్శకుడు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షకులను మరో ప్రపంచానికి తీసుకవెళుతుంది. తప్పుకుండా ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా మంచి విజయాన్ని సాధిస్తుంది అన్నారు. విడుదల2 లాంటి గొప్ప సినిమాని చింతపల్లి రామారావు తెలుగు ప్రేక్షకులను అందించడం ఆనందంగా ఉందని, ఈ చిత్రం ఆయనకు ఘనవిజయం అందిస్తుందని నిర్మాతలు సుబ్బారెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, డీఎస్‌రావులు ఆకాంక్షించారు. విజయ్ సేతుపతి, మంజు వారియర్, సూరి, భవాని శ్రీ, గౌతమ్ వాసు దేవ్ మీనన్, సూర్య సేతుపతి, అనురాగ్ కశ్యప్,రాజీవ్ మీనన్, ఇలవరసు, బాలాజీ శక్తివేల్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: ఇళయరాజా, డి ఓ పి: వేల్ రాజ్, ఎడిటింగ్: ఆర్ రామర్, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు.





## బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్‌లో గాయత్రి, ట్రెసా ఓటమి

**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో తొలిసారి, పోటీ పడుతున్న భారత జోడీ పుల్లెల గాయత్రి–ట్రెసా జాలీ తొలి మ్యాచ్‌లోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ నంబర్ వన్, చైనాకు చెందిన జంట లియు షెంగ్ షు–టాన్ నింగ్‌తో జరిగిన గ్రూప్ ఎ తొలి లీగ్ మ్యాచ్‌లో గాయత్రి–ట్రెసా ద్వయం 22–20, 20–22, 14–21తో పోరాడినా ఫలితం దక్కక ఓటమిపాలైంది. 82 నిమిషాల సుదీర్ఘ పోరులో గాయత్రి–ట్రెసా వరల్డ్ నంబర్ వన్ జోడీకి గట్టి పోటీనే ఇచ్చారు. తొలి గేమ్‌ను సొంతం చేసుకున్న భారత జంట, రెండో గేమ్‌లో 14–18తో వెనుకబడింది. ఈ దశలో వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి స్కోరును 18–18తో సమం చేసింది. ఆ తర్వాత చైనా జోడీ రెండు పాయింట్లు గెలవగా, ఆ వెంటనే భారత్ జంట కూడా రెండు పాయింట్లు సాధించింది. దాంతో స్కోరు మళ్లీ 20–20తో సమమైంది. ఈ దశలో చైనా జోడీ రెండు పాయింట్లు గెలిచి గేమును దక్కించుకుని మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో గేమ్‌లో చైనా జోడీ తమ అనుభవాన్నంతా రంగరించి పోరాడి గట్టెక్కింది.



## స్మృతి ఖాతాలో మరో రికార్డు

**ఢిల్లీ:** భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధన ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో సూపర్ సెంచరీతో మెరిసిన మంధన, ఓ క్యాలెండర్ ఇయర్లో నాలుగు వన్డే సెంచరీలు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డుల్లో కెక్కింది. ఈ ఘనత సాధించే క్రమంలో మంధన మరో రికార్డు కూడా తన ఖాతాలో వేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్లో 8000 పరుగులు పూర్తి చేసుకున్న అతి పిన్న వయస్కురాలుగా (28 ఏళ్ల 146 రోజులు) రికార్డు నెలకొల్పింది. మంధన వన్డేల్లో 3812 పరుగులు, టీ20ల్లో 3568 పరుగులు, టీ20ల్లో 629 పరుగులు చేసింది. ఆస్ట్రేలియాతో మూడో వన్డే విషయానికొస్తే ఈ మ్యాచ్‌లో మంధన సెంచరీతో (109 బంతుల్లో 14 ఫోర్లు, సిక్సర్ సాయంతో 105 పరుగులు) కదం తొక్కినప్పటికీ టీమిండియా 83 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

# భారత్ పాయింట్ల టెన్షన్

### రెండు స్థానాలకై టీమ్‌ల హోరాహోరీ పోరు

### ఆశలన్నీ వరల్డ్ టెస్టు ఛాంపియన్ ఫైనల్‌పైనే



**ఢిల్లీ:** మ్యాచ్‌లు జరుగుతున్న కొద్దీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టిక ఉత్కంఠ భరితంగా మారుతోంది. మొదటి రెండు స్థానాల కోసం వివిధ జట్ల మధ్య హోరాహోరీ పోరు గట్టిగా కొనసాగుతోంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీని ఘనంగా ప్రారంభించిన టీమిండియా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టాప్ 1లోకి వెళ్లింది. అయితే ఆస్ట్రేలియాతో జరుగుతున్న పింక్ బాల్ టెస్టులో మాత్రం ఘోర పరాజయాన్ని అందుకోవడంతో మూడో స్థానానికి టీమిండియా పడిపోవాల్సి వచ్చింది. ఇంకా మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో టీమ్ ఇండియా అగ్రస్థానంలోకి చేరడానికి ఇంకా అవకాశాలు సజీవంగానే ఉన్నాయి. ఆస్ట్రేలియాతో జరగబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ టీమ్ ఇండియా గెలుపొందాలి. అప్పుడు 64.04 శాతంతో టీమ్ ఇండియా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ముందుకెళ్తుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియా 55.26 శాతం కన్నా ఎక్కువ సాధించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో అగ్రస్థానం కోసం భారత జట్టుకు పోటీ దక్షిణాఫ్రికా మాత్రమే బరిలో ఉండే వీలుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు 63.33 శాతంతో నెం.1 స్థానంలో కొనసాగుతోంది. ఇక దక్షిణాఫ్రికా తన తదుపరి రెండు మ్యాచ్‌లను పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌ను 11తో ముగిస్తే, ఆ జట్టు ఖాతాలో 61.11 శాతం పాయింట్లు ఉంటాయి. ఒక వేళ దక్షిణాఫ్రికా 20 తేడాతో పాకిస్థాన్‌ను ఓడిస్తే, భారత జట్టుకు మాత్రం అగ్రస్థానం దక్కే అవకాశాలు సన్నగిల్లుతాయి. దీంతో 69.44 శాతంతో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలోకి వెళ్తుంది. దక్షిణాఫ్రికా 10 తేడాతో సిరీస్‌ను ముగించినా కూడా, వారి ఖాతాలో 63.89 పర్సంటేజీ మాత్రమే వస్తుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియాపై మూడు టెస్టుల్లో గెలిస్తే టీమ్ ఇండియాకు 64.04 శాతం దక్కుతుంది. దీంతో భారత జట్టే అగ్రస్థానంలోకి వస్తుంది. ఒకవేళ దక్షిణాఫ్రికా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతే మాత్రం 52.78 శాతానికి పడిపోయి, ఆస్ట్రేలియా జట్టు టాప్ 2లోకి వెళ్తుంది. అప్పుడు మళ్లీ టీమ్ ఇండియా, ఆస్ట్రేలియా మధ్యే తుది పోరు చూసే అవకాశం ఉంటుంది. మొత్తంగా ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే టీమ్ ఇండియాకు అవకాశాలు ఉంటాయి. లేకపోతే తుది పోరు చేరడానికి ఇతర జట్ల రిజల్ట్స్‌పై టీమిండియా ఆధారపడాల్సి ఉంటుంది.

ఆట



### ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా

# గుకేశ్ రికార్డు

**ఢిల్లీ:** 18 ఏళ్ళ యువతేజం, చెస్ ఛాంపియన్ గుకేశ్ రికార్డ్ సృష్టించారు. అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ విజేతగా నిలిచారు. చివరి 14వ గేమ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా డింగ్ లిరెన్‌పై గెలిచి టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌తో గురువారం జరిగిన పోరులో విజేతగా నిలిచాడు. ఈ చివరి ఆట ఆద్యాంతం నువ్వా, నేనా అన్నట్లుగా సాగింది. చివరికి విజయం గుకేశ్‌నే వరించింది. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్న రెండో భారత ఆటగాడిగా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. కాగా చివరి 14వ గేమ్‌లో ఎవరు విజేత అనేది ఇరువురి మధ్య పోరు తీవ్ర ఉత్కంఠంగా సాగింది. సుమారు 5 గంటలపాటు సాగిన 13వ రౌండ్‌లో ప్రత్యర్థులిద్దరూ పాయింట్‌ను పంచుకున్నారు. విజయం కోసం గుకేశ్ గట్టిగానే ప్రయత్నించినా, ప్రశాంతంగా ఆడిన 32 ఏళ్ల లిరెన్ ఆ అవకాశం ఇవ్వలేదు. దీంతో 68 ఎత్తుల తర్వాత ఇద్దరు ఆటగాళ్లు ఫలితం తేలకుండానే గేమ్ ముగించేందుకు అంగీకరించారు. ఇవాళ జరిగిన 14వ రౌండ్‌లో విజయంతో ఒక పాయింట్ సాధించిన గుకేశ్ విజేతగా నిలిచాడు. ఈటోర్నీలో గుకేశ్ మొదటి నుంచి పెద్ద పెద్ద ఆటగాళ్ళను తోసిరాజనుకుంటూ వచ్చాడు. నెపోమ్నియాషి, కరువానా, నకముర వంటి మేటి గ్రాండ్‌మాస్టర్స్‌పై విజయం సాధించాడు. చెస్ ఒలింపియాడ్‌లో భారత్ గ్రాండ్ విక్టరీ కొట్టడంలో కూడా గుకేశ్ కీలక పాత్ర పోషించాడు.

### ప్రొ కబడ్డీలో.. ప్లే ఆఫ్స్‌కు

# హార్యానా

### 37-26 పాయింట్ల తేడాతో బెంగళూరు చిత్తు



**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)–2024, సీజను 11లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా హరియాణా స్టీలర్స్ నిలిచింది. పూణేలో జరిగిన పోరులో హరియాణా స్టీలర్స్ 37–26 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌ను చిత్తు చేసి ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకుంది. తాజా సీజన్లో ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడిన హరియాణా 15 విజయాలు, 4 పరాజయాలతో 77 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. ఇదే సమయంలో ఈ టోర్నమెంట్ ప్లే ఆఫ్స్‌లో చోటు ఖాయం చేసుకుంది. ఏకపక్షంగా సాగిన పోరులో హరియాణా స్టీలర్స్ ఆధిపత్యం కనపరచింది. హరియాణా తరపున వినయ్ 9 పాయింట్లు, శివమ్ 8 పాయింట్లతో సత్తా చాటగా, మొహమ్మద్ రెజా 6 పాయింట్లు సాధించాడు. బెంగుళూరు బుల్స్ తరపున జతిన్ 5 పాయింట్లుతో కొద్దిసేపు పోరాడాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా, బెంగళూరు 14 రెయిడ్ పాయింట్లకే పరిమితమైంది. మరోవైపు ఈ సీజన్లో 18 మ్యాచ్‌లు ఆడి కేవలం 2 విజయాలు, 15 పరాజయాలు, ఒక టైతో 19 పాయింట్లతో ఉన్న బెంగళూరు బుల్స్ పట్టిక అట్టడుగున 12వ స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో యు ముంబా 47–31 పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్‌పై గెలుపొందింది.

## టి20లో అఫ్ఘాన్‌పై జింబాబ్వే విజయం





**ఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో జింబాబ్వే గెలుపొందింది. ఈ మ్యాచ్ చివరి బంతి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగింది. చివరి బంతికి ఒక్క పరుగు చేయల్సి ఉండగా తషింగ సింగిల్ తీసి జింబాబ్వేను గెలిపించాడు. ఆఖరి ఓవర్లో జింబాబ్వే 11 పరుగులు రాబట్టి గెలుపు తీరాలకు చేరింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 144 పరుగులు మాత్రమే చేయగలిగింది. 58 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆఫ్ఘనిస్తాన్ కరీమ్ జనత్ 54 పరుగులతో నాటౌట్‌గాను, మహ్మాద్ నబీ 44 పరుగులు చేసి ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 79 పరుగులు జోడించి తమ జట్టుకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించారు. జింబాబ్వే బౌలర్లలో నగరవ 3 వికెట్లు పడగొట్టగా, ముజరబానీ, ట్రెవర్ గ్వాండు, మసకడ్జ తలో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష య ఛేదనకు దిగిన జింబాబ్వే ఆదిలో సునాయాసంగా గెలిచేలా కనిపించింది. అయితే మధ్యలో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు తీసి జింబాబ్వేపై ఒత్తిడి పెంచారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ 49 పరుగులతె జింబాబ్వేను గెలుపు వాకిటి వరకు తీసుకొచ్చి ఔటయ్యాడు. ఇక్కడే ఆఫ్ఘన్లు జింబాబ్వేపై ఒత్తిడి పెంచారు. 11 పరుగుల వ్యవధిలో జింబాబ్వే రెండు వికెట్లు కోల్పోయి గెలుపు కోసం చివరి బంతి వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. ఎట్టకేలకు తషింగ 16 పరుగులతో నాటౌట్‌గాను, మసకడ్జ 6 పరుగులతో నాటౌట్‌గా సాయం అందించి జింబాబ్వేను విజయతీరాలకు చేర్చాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో నవీన్ ఉల్ హక్ 4–1–33–3, రషీద్ ఖాన్ 4–0–26–2తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. మహ్మాద్ నబీకి ఓ వికెట్ దక్కింది. కాగా ఈ ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 13న జరుగనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.